ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

27-2-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 27, పేజీలు : 10+4 వెల : 6.50


ఇ-సంజీవని యాప్‌తో 10 కోట్ల మందికి లబ్ధి

సముద్రంలో ఓడ మునక: 43 మంది మృతి

5లో

# సిసోడియా అరెస్టు

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక మలుపు

### 8 గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించి ఢిల్లీ డిప్యూటీ సిఎంను అరెస్టు చేసిన సిబిఐ

### ఈ కేసులో ఇప్పటిదాకా అరెస్టయినవారు 12 మంది

### ఢిల్లీ అంతటా భారీ భద్రత



ఆదివారం సిసోడియాను అరెస్టుచేసి తీసుకెళుతున్న పోలీసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం ఆదివారం నాడు కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో మొదటి నుంచి మొదటి ముద్దాయిగా సిబిఐ చెబుతూ వచ్చిన ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాను ఎనిమిదిన్నర గంటల సుదీర్ఘ విచారణ తరువాత సిబిఐ అధికారులు ఆదివారం రాత్రి ఏడున్నర గంటల సమయంలో అరెస్టు చేశారు. ఉదయం నుంచి ఢిల్లీలో జరిగిన నాటకీయ పరిణామాల మధ్య 11 గంటల సమయంలో సిసోడియా భారీ కాన్వాయ్‌తో సిబిఐ హెడ్ క్వార్టర్స్‌కు వెళ్లారు. అంతకు ముందే ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈరోజు తనను అరెస్టు చేసే అవకాశాలున్నాయని, తాను జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా వున్నానని తెలిపారు. సిసోడియా అరెస్టుతో ఈ కేసులో సిబిఐ అరెస్టు చేసిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. ఇంతకు ముందు విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి, గోరంట్ల బుచ్చిబాబులను అరెస్టు చేసిన సిబిఐ తాజాగా ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాను కటకటాల్లో నెట్టింది. కాగా సిసోడియా అరెస్టుపై ఢిల్లీ సిఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్రంగా స్పందించారు. కేంద్రంలోని బిజెపి సర్కారు కావాలనే తమను టార్గెట్ చేసిందని, దీనివల్ల వారికి ఒరిగేది ఏమీ వుండదని ఆయన అన్నారు. కాగా సిసోడియాను సోమవారం నాడు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచనున్నారు.

మరోవైపు సిసోడియాను మరింతగా విచారించేందుకు కస్టడీకి ఇవ్వాలని సిబిఐ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో సోమవారం పిటిషన్ దాఖలు చేయనుంది. సిసోడియా అరెస్టు క్రమంలో సిబిఐ ప్రధాన కార్యాలయ సమీపంలో 144 సెక్షన్ అమలు చేశారు. సంచలనంరేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో సిబిఐ విచారణకు సంబంధించి దాదాపు ఏడాది తరువాత కీలక పరిణామాలు ≫2





# మార్చి 14 నుంచి అసెంబ్లీ సమావేశాలు

## 17న బడ్జెట్ సమర్పించే అవకాశం

## తొలిరోజునే కొత్త గవర్నర్ ప్రసంగం

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు మార్చి14న జరుగనున్నాయి, ఈ సమావేశాల్లో తొలి రోజునే శాసనసభ, శాసన మండలిలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. గవర్నర్ ప్రసంగానికి 15వ తేదిన గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ప్రవేశపెడతారు. అదే రోజున ముఖ్య మంత్రి వైఎస్ జగన్ సమాధానం ఇస్తారు. సభలను 10 నుంచి 12 రోజుల్లో ముగించే దిశలో కార్యాచరణ రూపొందించారు. సమావేశాల్లో కీలకమైన బడ్జెట్‌ను 17వ తేదిన ప్రవేశపెడతారు. సమావేశాలకు ఉగాది సందర్భంగా మార్చి22న, ఆ మరుసటి దినాన శెలవులను ఇచ్చే అవకాశాలున్నాయి. విశాఖలో మార్చి 28,29 తేదిల్లో జీ-20 సదస్సులు జరుగుతాయి. ఆ దృష్ట్యా అసెంబ్లీ సమావేశాలను వాటికన్నా ముందుగా 25వతేది, తప్పితే 27వ తేదిన ముగిస్తారు. ఈ సమావేశాల్లో పరిపాలనా వికేంద్రీకరణ, రాజధానుల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించే అవకాశంగాని, తీర్మానం చేసే అవకాశంగాని లేదంటున్నారు.

ఈ వ్యవహారం సుప్రీం కోర్టు పరిధిలో ఉన్నందున, న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ఆ దిశలో చర్చ అనవసరం అని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. అయితే విశాఖపట్టణానికి తాను కార్యనిర్వాహణ అంశాల పరంగా వెళ్లడం, తన మజిలీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం వంటి అంశాలపై సిఎం జగన్ ఈ సమావేశాల్లో ప్రస్తావించే అవకాశాలున్నాయని ≫2



# జోడో-2కు రాహుల్ సిద్ధం

## ఈసారి తూర్పు నుంచి పశ్చిమకు యాత్ర

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 26:** భారత్‌జోడో యాత్రను విజయవంతంగా ముగించిన ఎఐసిసి మాజీఅధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఈసారి తూర్పు నుంచి పశ్చిమప్రాంతానికిపాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. భారత్‌జోడో యాత్రను అన్ని వాతావరణాల్లోను విజయవంతంగా ముగించిన కారణంగా ప్రజలసమస్యలను మరింతగా అవగాహన చేసుకునేందుకు వీలయిందని, విద్వేష ప్రచారాలు, నిరుద్యోగం ఏ స్థాయిలో ఉందోకూడా ప్రజలు తెలియ జెప్పారని ఎఐసిసికార్యదర్శి జైరామ్‌రమేష్ చెప్పారు. ఒక తపస్య మాదిరిగా రాహుల్ భారత్ జోడోయాత్రను ముందుకు తీసుకెళ్లార న్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్‌వరకూ నిర్వహించిన ఈ జోడోయాత్రలో వేలాదిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు వివిధ రంగాలప్రముఖులు కూడా పాల్గొన్నా రన్నారు. ఇపుడు తూర్పునుంచి పశ్చిమ ప్రాంతానికి యాత్ర నిర్వహించేందుకు పార్టీ ప్రణాళికలు వేస్తోందన్నారు. అరుణా చల్‌ప్రదేశ్‌లోని పాశిఘాట్ నుంచి గుజరాత్ లోని పోర్బందర్‌వరకూ ఈ యాత్ర జరుగుతుందని తెలిపారు. ఈయాత్ర జోడోయాత్ర కంటే ≫2

# లారీని ఢీకొన్న కారు

## కుప్పంలో దుర్ఘటన

## ముగ్గురు విద్యార్థులు మృతి

**కుప్పం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** కుప్పం - పలమనేరు జాతీయ రహదారిలో గుడుపల్లె మండలం శెట్టిపల్లి వద్ద ఆదివారం వేకువ జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వైద్య విద్యార్థులు, ఓ ఇంజనీరింగ్ విద్యార్థి దుర్మరణం చెందాడు. ఈసంఘటనకు సంబంధించి రూరల్ సిఐ రియాజ్ అహ్మద్, గుడుపల్లె ఎస్సై రామాంజనేయులు తెలిపిన మేరకు వివరాలిలా.. నెల్లూరు జిల్లా పెనుంబర్తి గ్రామానికి చెందిన సచీంద్రరెడ్డి కుమారుడు శ్రీవికాస్‌రెడ్డి (21), అన్నమయ్య జిల్లా రెడ్డివారిపల్లికి చెందిన సుబ్బారాయుడు కుమారుడు తలారి ప్రవీణ్‌కుమార్ (24)లు కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో చదువుతున్నారు. వీరిలో శ్రీవికాస్‌రెడ్డి ఎంబిబిఎస్ నాలుగో సంవత్సరం, ప్రవీణ్‌కుమార్ మూడో సంవత్సరం ఎంబిబిఎస్ చదువుతున్నాడు. వీరిలో ఒకరి జన్మదినం నేపథ్యంలో మదనపల్లి మిట్స్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో చదువుతున్న ≫2

# ఎస్సీ, ఎస్టీల పరిరక్షణకు చర్యలు

## ● అత్యాచార నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు ● అత్యాచారం, హత్యకు గురైనవారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ● బాధితులకు రూ. 10 లక్షల దాకా పరిహారం: సిఎం జగన్



**విజయవాడ, ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సామాజిక పరిరక్షణ కోసం పూర్తి స్థాయి కార్యచరణను ప్రభుత్వం చేపట్టింది. ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు ఆయా కేసుల విచారణ వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకుంది. ఈ కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షించేందుకు చర్యలు తీసుకుంది. ఈ కేసులో దోషులు తప్పించుకోకుండా అన్ని సాక్ష్యాధారాలను సేకరించాలని సిఎం జగన్ పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. అంతేకాకుండా ఎస్టీ,ఎస్సీ అత్యాచార నిరోధక చట్ట పరిధిలో కేసుల విచారణ వేగవంతంగా జరగాలని ఎపి సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ కేసుల్లో బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం జరగాలన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుకు సంబంధించి కమిటీలో ఉన్న సభ్యులు తమ సలహాలు,సూచనలపై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు పూర్తి స్థాయిలో దృష్టిపెట్టి ఆలోచన చేయాలన్నారు. ఈ అంశంపై స్పష్టమైన విధి,విధానాలతో కార్యచరణకు దిగాలన్నారు. అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమై.వీటిపై మరోసారి చర్చించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులకు వ్యతిరేకంగా రూపొందించిన చట్టంపై ప్రజలందరికి, కీలకంగా దళిత, గిరిజన, ఆదివాసీ వర్గాలకు విస్తృత ప్రచారంద్వారా అవగాహన కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను అడ్డుకునేందుకు యత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా అణచివేసేందుకు పూర్తి స్థాయి నిఘాను ఏర్పాటు చేసింది. ఎస్టీ.,ఎస్సీ అత్యాచార చట్టాల పరిధిలో ఏ కేసు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఎస్టీ,ఎస్సీ వర్గాలకు చెందిన బాలికలపై లైంగిక వేధింపులు, దాడులు, అత్యాచార ఘటనల్లో దోషులను నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించాలని నిర్ణయం తీసుకుంది.

అంతేకాకుండా ఈ కుటుంబాలకు తక్షణం నష్టపరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంది. ఎస్సీ,ఎస్టీ వర్గాలకు అన్ని సందర్భాల్లో అండగా నిలిచేందుకు వీలుగా అత్యాచార నిరోధక చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు. ఎస్సీ,ఎస్టీఅత్యాచార నిరోధక చట్టం అమలు, ఆయా ఫిర్యాదుల పరిష్కారంలో సాధిస్తున్న ఫలితా ≫2

# సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి..

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ: మంత్రులు

**తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** 2024లో జరగనున్న ఎన్నికల్లో కూడా వార్‌వన్‌సైడ్‌గానే ఉంటుందని వైఎస్సార్సీ మంత్రులు ధీమా వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల్లో తామే గెలుస్తామని, 18 మంది ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటిస్తే అందులో 11మంది బిసిలేనని తెలిపారు. జగన్ సంక్షేమపథకాలే గెలిపిస్తాయని అభిప్రాయం వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సినవ్యూహం, అభ్యర్థులతో కలసి ప్రచారం తదితర అంశాలపై ఆదివారం తిరుపతిలోని ఓ హోటల్‌లో ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, రాష్ట్రమంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, ప్రభుత్వ విప్,చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీమంత్రి,ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్‌రెడ్డి,ఎమ్మెల్యేలు బియ్యపు మధుసూదన రెడ్డి, ఆదిమూలం, పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి,జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పర్వత ≫2

# చర్చలు కాదు.. జీతాలు కావాలి

## కిరాణా కొట్టువారు ప్రభుత్వ ఉద్యోగులను చులకన భావంతో చూస్తున్నారు : ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు

## సమస్యల పరిష్కారం కోసం మార్చి9 నుంచి దశల వారీ ఆందోళన




**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వంతో జరిపిన చర్చల వలన ఎటువంటి ప్రయోజనం లేదని ఎపి ఉద్యోగులు సంయుక్త కార్యచరణ సమితి(ఎపిజెఎసి) అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. మంత్రుల బృందంతో మాటలు ఛాయ్ బిస్కెట్ సంప్రదింపులే తప్ప ఫలితం లేనివన్నారు. విజయవాడ రెవెన్యూ భవన్‌లో ఎపిజెఎసి అమరావతి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలప చర్చించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జరిగిందిచాలు ఇక ఉద్యమ కార్యచరణ చేపడదామన్నారు. మార్చి 9,10 తేదిల్లో నల్లబ్యాడ్జీ ధరించి నిరసన నిర్వహించాలన్నారు. మార్చి 13,14న కలెక్టరేట్లు, ఆర్డీవో కార్యాలయాల వద్ద భోజన విరామ సమయంలో ఆందోళన చేపడతామన్నారు. మార్చి 15,17,20 తేదిల్లో అన్ని జిల్లా కలెక్టరేట్లవద్ద ధర్నాలు నిర్వహించాలన్నారు. మార్చి 21 నుంచి ఉద్యోగ సమయ వేళల్లోన పనిచేసేలా వర్క్ రూల్ అమలుచేయాల్నారు. మార్చి 21 నుంచి సెల్‌డౌన్, అన్ని ప్రభుత్వ యాప్‌లను బంద్ చేస్తామన్నారు. మార్చి24న హెచ్‌వోడీ కార్యాలయాల వద్ద ధర్నాలు,మార్చి 27న కరోనాతో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలను పరామర్శిస్తామన్నారు. ఏప్రిల్1న చనిపోయి ఉద్యోగుల కుటుంబాలు సహా సమస్యల్లో ఉన్న ఉద్యోగులు కుటుంబాలు సహా సమస్యల్లో ఉన్న ఉద్యోగుల కుటుంబాలన పరామర్శిస్తామన్నారు.

ఏప్రిల్ 3న ఛలో స్పందన కార్యక్రమం ద్వారా మెమోరాండం ఇస్తామన్నారు. ఏప్రిల్ 5న రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో మలిదశ ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామన్నారు. తమ సమస్యల పరిష్కారంపై ఇక రాజీలేని పోరు సాగుతుందన్నారు. ఇప్పటికే ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిబ్రవరి13న ఎపీజెఎసీ 50 పేజీల వినతి పత్రం ఇచ్చామన్నారు. ఐనా ఎలాంటి స్పందన లేదన్నారు. ఉద్యోగులు చట్టబద్ధంగా దాచుకున్న డబ్బును రాష్ట్ర ప్రభుత్వం వాడుకుందన్నారు. న్యాయబద్ధంగా రావాల్సిన జీత భత్యాలు సకాలంలో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ప్రభుత్వం ఉద్యోగులను చులకనగా భావిస్తోందన్నారు. ఉద్యోగులు ఎంతో ఓర్పుతో ఎదురు చూస్తుంటే దాన్ని చేతగానితనంగా చూస్తోందన్నారు. చలో విజయవాడ కార్యక్రమం జరిపి ఏడాది గడిచినా ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించలదన్నారు. మంత్రుల బృందంతో జరిపిన చర్చలన్ని టీ.బిస్కెట్లు తంతుగా మారిందని బొప్పరాజు పదే,పదే వ్యాఖ్యానించారు. నెల్లో 20వ తేది వరకు ఉద్యోగులకు జీతాలు ఇస్తునే ఉన్నారన్నారు. జీతాలు రాకపోవడంతో ఆర్థిక సమస్యలతో ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. కిరాణా కొట్టువారు కుడా ప్రభుత్వ ఉద్యోగులను చులకన భావంతో చూస్తున్నారన్నారు. మా ఉద్యమానికి అన్ని ప్రజా సంఘాలు సహకరించాలని, ఉద్యోగ సంఘాలు కలిసి రావాలని కోరుతున్నామన్నారు.

# టిడిపికి అధికారంవస్తే స్వర్ణముఖిపై శాశ్వత కాజ్‌వే: లోకేష్

**తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నాలుగుసంవత్సరాల వైఎస్సార్సీ అసమర్థ ప్రభుత్వం పోవాలని, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం రావాలని తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారిని వేడుకున్నట్లు టిడిపి యువనేత నారాలోకేష్ తెలిపారు. యువగళం పాదయాత్రలో భాగంగా 28వరోజు ఆదివారం ఉదయం మాజీమంత్రి అమరనాథరెడ్డి, చిత్తూరుజిల్లా పార్లమెంట్ ఇన్‌ఛార్జి, చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పులివర్తినాని, రాయలసీమ మీడియా ఇన్‌ఛార్జి శ్రీధర్‌వర్మతో కలసి తిరుచానూరు పద్మావతి అమ్మవారినిదర్శించుకున్నారు. అనంతరం తిరుచానూరు సమీపంలోని తనపల్లి వద్ద 2021లో వరదలకు కొట్టుకుపోయిన స్వర్ణముఖి కాజ్‌వేను పరిశీలించారు. గతవరదలకు కొట్టుకుపోయిన స్వర్ణముఖి 7లో కాజ్‌వేలు ≫2



ఆదివారం ప్రధాని మోడీతో భేటీ అయిన గవర్నర్ అబ్దుల్ నజీర్

# ప్రధాని మోడీతో గవర్నర్ నజీర్ భేటీ

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. శనివారం నుంచి ఆయన ఢిల్లీలో పర్యటిస్తున్నారు. తన పర్యటనలో రెండవ రోజైన నేడు ఆయన ప్రధాని నరేంద్రమోడీని కలుసుకున్నారు. ఏపీ గవర్నర్‌గా బాధ్యతలను స్వీకరించిన జస్టిస్ అబ్దుల్ నశీర్‌ను ప్రధాని నరేంద్ర మోడీ అభినందించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఏపీ గవర్నర్ బాధ్యతలు తనకు అప్పగించినందుకు జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. మోడీకి పుష్ప గుచ్ఛానీ,జ్ఞాపికను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అందజేసారు. ఈ సందర్భంలో ప్రధాని నరేంద్రమోడీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కొద్ది సేపు మర్యాద పూర్వకంగా సంభాషణ కొనసాగించారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌ను కలుసుకున్నారు. గవర్నర్ జస్టిస్ నజీర్‌కు ఆయన అభినందనలు తెలిపారు.



# కళాతపస్వి విశ్వనాథ్ సతీమణి జయలక్ష్మి కన్నుమూత

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** కళాతపస్వీ, ప్రముఖ దర్శకుడు, దర్శకదిగ్గజం కాశీనాధుని విశ్వనాథ్ కుటుంబంలో మరో విషాదం చోటుచేసుకుంది. ఈ నెల 2న కె.విశ్వనాథ్ తీవ్ర అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన చనిపోయిన 24 రోజులకే ఆదివారం ఆయన అర్ధాంగి జయలక్ష్మి(86) తీవ్ర గుండె పోటుతో తుదిశ్వాస విడిచారు. కొన్ని రోజుల వ్యవధిలోనే కె.విశ్వనాథ్ దంపతులు ఈ లోకాన్ని వీడడం వారి కుటుంబ సభ్యులను మరింత విచారానికి గురిచేస్తోంది. కె.విశ్వనాథ్ మరణించినప్పటి నుంచి ఆమె తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. జయలక్ష్మి ≫2

# హైదరాబాద్‌లో మెడికో ప్రీతి మృతి

## ఐదు రోజులు మృత్యువుతో పోరాడి తుదిశ్వాస



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి26:** వైద్య విద్యార్థిని ప్రీతి ఐదురోజులుగా మృత్యువుతోపోరాడి ఆదివారంరాత్రి మృతి చెందింది. సీనియర్ వేధింపులు తట్టుకోలేక వరంగల్ ఎంజీఎంలో ఆత్మహత్యకు యత్నించిన పీజీ వైద్య విద్యార్థినికి నిమ్స్‌లో చికిత్స అందించారు. ఆరోగ్యం మరింత క్షీణించడంతో రాత్రి 9.10 గంటలకు ఆమె తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ప్రకటించారు. కాకతీయ మెడికల్ కాలేజీల్లో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న ప్రీతిని సీనియర్ పీజీ విద్యార్థి సైఫ్ కొన్నాళ్లుగా వేధిస్తుండటంతో తాళలేక ఆమె హానికరమైన ఇంజెక్షన్ చేసుకుని బలవన్మరణానికియత్నించారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిన ప్రీతికి... తొలుత వరంగల్ ఎంజీఎంలో చికిత్స ≫2



కేంద్రమంత్రి అమిత్‌షాను కలిసిన గవర్నర్ అబ్దుల్ నజీర్

# అమిత్‌షాతో గవర్నర్ నజీర్ భేటీ

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నూతన గవర్నర్ అబ్దుల్ నజీర్ తన ఢిల్లీ రెండవ రోజు పర్యటనల్లో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత నజీర్ తొలిసారిగా ఢిల్లీవచ్చారు. ఇప్పటికే ఆయన రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రి నరేంద్రమోడీని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఆయన అమిత్‌షాను కలిసి పుష్పగుచ్ఛాన్ని, జ్ఞాపికనుఅందజేసారు. కొద్ది సేపు అమిత్‌షాతో మర్యాద పూర్వకంగా ముచ్చటించారు.

# హైదరాబాద్‌లో మెడికో ప్రీతి మృతి

>> అందించి అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తీసుకొచ్చారు. ఆమె ప్రాణాలు కాపాడేందుకు నిమ్స్ వైద్యుల బృందం ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. కాగా, ప్రీతి మృత దేహాన్ని అధికారులు అంబులెన్స్‌లో గాంధీ ఆసుపత్రికి తరలించాల్సి ఉండగా, భారీ పోలీసుల బందోబస్తుతో మృతదేహాన్ని తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా, ప్రోటోకాల్ ప్రకారం కుటుంబ సభ్యులు సంతకం చేయకుండా ప్రీతి మృతదేహాన్ని తరలించేందుకు వీలు లేదు. దీంతో నిమ్స్‌లో ఐసియులోనే ప్రీతి మృత దేహం ఉంది. ప్రీతి ఎలా చనిపోయిందో చెప్పకపోతే ప్రీతి మృతదేహాన్ని తీసుకెళ్లబోమని తల్లిదండ్రులు చెప్పగా, మృత దేహాన్ని తీసుకెళ్లకపోతే ప్యాక్ చేస్తామని ఐసియులోని కొందరు డాక్టర్లు నోరు జారడంతో తల్లిదండ్రులు కోపోద్రిక్తులయ్యారు.

ప్రీతి ఏ విధంగా చనిపోయిందో, ఐదు రోజుల పాటు జరిగిన ట్రీట్‌మెంట్ ఏంటో డాక్టర్లు మీడియాకు స్వయంగా తెలియజేయాలని ప్రీతి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. గిరిజన సంఘాల నేతలు, వివిధ పార్టీల నేతలు నిమ్స్‌కు చేరుకుని ఆందోళనకు దిగారు. ప్రీతి ఆత్మహత్య ఘటనపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని, విచారణ వేగవంతంగా జరిగేలా కమిటీని నియమించాలని నేతలు డిమాండ్ చేశారు. రాత్రి పొద్దుపోయే వరకు నిమ్స్ వద్ద ఉద్రిక్తత కొనసాగింది. ప్రీతి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రీతి కుటుంబానికి రూ.5కోట్ల ఆర్థిక సహాయం చేయాలని, వారి కుటుంబంలో ఒకరి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

దీంతో నిమ్స్ ఉద్రిక్తతకు కారణమైన గిరిజన సంఘాల నేతలను, వివిధ పార్టీల నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వం స్పష్టమైన హామి ఇవ్వకుండా ప్రీతి మృతదేహాన్ని తరలింపును ఒప్పుకునేది లేదని తల్లిదండ్రులు ఆందోళన చేయగా, వారికి నచ్చ చెప్పేందుకు అధికారులు యత్నాలు చేస్తున్నారు. రాత్రి పొద్దుపోయాక ప్రీతి మృత దేహాన్ని బయటకు తరలించేందుకు వైద్య సిబ్బంది, పోలీసులు యత్నించగా, తల్లిదండ్రులు అడ్డుకున్నారు. దీంతో లోపలికి తీసుకెళ్లారు. మరోవైపు వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రి, కాకతీయ మెడికల్ కాలేజీ వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సిసోడియా అరెస్టు

>> చోటుచేసుకున్నాయి. ఈ కేసులో సిబిఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా పేరును మొదటి ముద్దాయిగా చూపడం తెలిసిందే. అయితే సిసోడియాను అరెస్టు చేసేందుకు సిబిఐకి ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో ఆ విభాగం ఏమీ చేయలేక పోయిందనే వార్తలు వచ్చాయి. సిసోడియా ఇంటితో పాటు కార్యాలయంలో పలుదఫాలు తనిఖీలు చేయడం తెలిసిందే. ఇదే సమయంలో సిసోడియాను పలుమార్లు సిబిఐ విచారించడం విదితమే. సోదాల్లో ఏమీ దొరకలేదని సిసోడియా మీడియాకు చెప్పగా సిబిఐ అధికారులు దీనిపై మౌనం వహించారు.

ఇదే సమయంలో ఈ కేసులో సిబిఐ ఇప్పటి వరకు ముగ్గురిని అరెస్టు చేయగా ఈడీ ఎనిమిది మందిని అరెస్టు చేసింది. ఇదే సమయంలో సిబిఐతో పాటు ఈడీ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పలు ఛార్జిషీట్లు దాఖలు చేసినా ఇందులో ఎక్కడా సిసోడియా పేరును ప్రస్తావించక పోవడంతో ఆయన అరెస్టు వుండక పోవచ్చని ఆప్ కార్యకర్తలు భావించారు. ఇదే సమయంలో ఈ కేసులో సిబిఐతో పాటు ఈడీ అరెస్టు చేసిన వారిలో అరబిందో ఫార్మ డైరెక్టర్ శరత్‌చంద్రా రెడ్డి, విజయ్ నాయర్, సమీర్ మహేంద్రు, అభిషేక్ బోయినపల్లి, గోరంట్ల బుచ్చిబాబు, ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి తదితరులు వున్నారు. ఇదిలావుండగా ఢిల్లీ రాష్ట్ర డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాను సిబిఐ అధికారులు ఇప్పటి వరకు అనేకసార్లు విచారించడంతో పాటు ఆయన ఇంటితో పాటు కార్యాలయంలో పలు దఫాలు సోదాలు కూడా నిర్వహించారు. అయితే తాజాగా ఈ కేసులో మాగుంట రాఘవను ఈడీ అరెస్టు చేసిన తరువాత వెలుగు చూసిన దక్షిణాది గ్రూపు లింకుల ఆధారంగా సిసోడియాను ఈ నెల 19వ తేదీన విచారణకు రావాలని సిబిఐ ఆదేశించింది.

అయితే ఢిల్లీ రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనలో తాను బిజీగా వున్నానని, ఆ రోజు విచారణకు రాలేనని సిసోడియా చెప్పడంతో పాటు నెలాఖరులోగా మరో రోజున విచారణకు వస్తానని చెప్పారు. సిసోడియా విజ్ఞప్తి మేరకు సిబిఐ అధికారులు ఆదివారం నాడు విచారణకు రావాలని తాఖీదులు జారీ చేశారు. సిబిఐ నోటీసులకు అనుగుణంగా సిసోడియా ఉదయం 11గంటల సమయంలోభారీ కాన్వాయ్‌తో బయలుదేరి సిబిఐ కార్యాలయానికి వచ్చారు. అయితే అంతకు ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ తనను ఈరోజు సిబిఐ అరెస్టు చేసే వీలుందని, తాను జైలుకు వెళ్లేందుకు రెడీగా వున్నానని తెలిపారు. తనను కావాలనే సిబిఐ చేత కేంద్రంలోని బిజెపి సర్కారు అరెస్టు చేయిస్తోందని ఆయన ఆరోపించారు. తాను జైలుకు వెళితే అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్యను జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన ఆప్ కార్యకర్తలను కోరారు. ఢిల్లీ ప్రజలతో ఆప్ కార్యకర్తలు సంయమనంతో వుండాలని ఆయన కోరారు. ఇలా సిసోడియా మీడియాతో మాట్లాడిన తరువాత 11 గంటల సమయంలో సిబిఐ కార్యాలయానికి వెళ్లగా అక్కడ ఆయన్ను రాత్రి ఏడున్నర గంటల ప్రాంతంలో అరెస్టు చేశారు. మరోవైపు సిసోడియా సిబిఐ కార్యాలయా నికి బయలుదేరే సమయంలో ఢిల్లీ సిఎం ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా మీడియాతో మాట్లాడుతూ బిజెపి సర్కారుపై దుమ్మెత్తి పోశారు. అధర్మ యుద్ధంలో బిజెపి తమను అకారణంగా వేధించడంతో పాటు అక్రమ అరెస్టులకు పాల్పడు తోందని ఆయన అన్నారు. దేశం కోసం, సమాజం బాగుకోసం సిసోడియా జైలుకు వెళ్లడం ఎంత మాత్రం శాపం కాదని ఆయన తెలిపారు.

# గెలిపిస్తాయి..

>> నేని చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక సంస్థల నుండి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంతో కలసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు, వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని మాట్లాడుతూ తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సమీక్ష నిర్వహించామన్నారు. వారివారి నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పూర్తిగా సహకరిస్తారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంఖాయమని అన్నారు. రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూన్నా ప్రతిపక్షాల కళ్ళకు కనిపించట్లేదని ఎద్దేవాచేశారు. ప్రతిపక్షాల తీరును రాష్ట్రప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఎన్నికల హామీలు నెరవేర్చారని తెలిపారు. మ్యానిఫెస్టోలో ఇచ్చినహామీల్లో 98.4శాతంజగన్ అమలు చేశారని తెలిపారు.

ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే వందశాతం గెలవబోతున్నామని స్పష్టం చేశారు. తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాలుగుస్థానాలను గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## అసెంబ్లీ సమావేశాలు

>> అధికార పార్టీ నేతలు అంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 29న పదవి కాలం ముగియు నున్న శాసనసభనుంచి ఎన్నికైన ఏడుగురు ఎంఎల్‌సిల పదవికాలం ముగుస్తుంది. ఈ సమావేశాలు జరుగుతుండగానే ఏడుగురి ఎంపిక కోసం ఎన్నికలు జరుగుతాయంటున్నారు. వాస్తవానికి ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 27నుంచి ప్రారంభమవుతాయని తొలుత ప్రకటించారు.



రాయ్‌పూర్‌లో మూడోరోజు జరిగిన కాంగ్రెస్ ప్లీనరీలో సోనియాగాంధీకి మంచినీరు అందిస్తున్న రాహుల్

# ఎస్సీ, ఎస్టీల పరిరక్షణకు చర్యలు

>> లపై సిఎం జగన్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నత పోలీసు అధికారులకు కీలకమార్గ దర్శకాలు జారీ చేసారు. ఎస్టీ, ఎస్టీ వర్గాలకు సంబంధించి వచ్చిన అత్యాచారఘటనలు, ఇతరంశాలపై ఫిర్యాదులపై అధికారులు స్పందించాలని ఈ సందర్భంగా సిఎం జగన్ స్పష్టం చేసారు. ఈ కేసుల్లో ఫిర్యాదులు వచ్చినప్పుడు సంబంధిత ఫిర్యాదుదారుల పట్ల పోలీసు స్టేషన్‌లో మానవతాదృక్పథంతో వ్యవహరించాలన్నారు. తమ హక్కుల రక్షణకు పోలీసులు, ఇతర యంత్రాంగం అండగా నిలుస్తాయనే నమ్మకం ఎస్సీ, ఎస్టీ వర్గాల ఫిర్యాదుదారులకు కలగాలన్నారు. ప్రత్యేక కోర్టులపైనా, ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకంపైనా, బాధితులకు అందాల్సిన సహాయంపైన దృష్టి పెట్టాలన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల ఆత్మగౌరవానికి భంగంకలిగించే రీతిలో వ్యవహరించాయన్నారు, వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా, నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించాయన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్నారు. ఎస్సీ, ఎస్టీల పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు. అయితే తమ ప్రభుత్వం ఇకపై ఈ శోచనీయ పరిస్థితులుండవన్నారు. జరిగిందేదో జరిగిపోయిందన్నారు. ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని సీఐడీలోని ఎస్సీ, ఎస్టీ యాక్ట్ పరిధిలోని కేసుల దర్యాప్తు వింగ్ స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దర్యాప్తునకు సంబంధించి ఎస్‌ఓపి పంపాలన్నారు. దర్యాప్తులో ఈ ప్రక్రియను అనుసరిస్తున్నారా, లేదా అన్నదానిపై సమీక్ష చేయాల్సి వుందన్నారు. లోటు పాట్లును మూడు నెలల్లో సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. అణగారిన వర్గాలకు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు. ఇప్పటికే గ్రామ సచివాలయాలను వారంలో ఒక సారి కలెక్టర్లు సందర్శించడాన్ని తప్పని సరి చేసామన్నారు. ఇకపై వారానికి ఒక సారి జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీలు కలిసి ఎస్టీ, ఎస్సీ కాలనీల్లోకి వెళ్లాలన్నారు. తద్వారా పోలీసులు అణగారిన వర్గాల సమస్యలను అర్ధం చేసుకోవడంతో పాటు వారికి దగ్గరవుతారన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న నేరాల్లో బాధితులకు రూ.10లక్షల నష్ట పరిహారం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం దేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్ అని ప్రశంసించారు. ఆరేళ్ల డేటాను చూస్తే 2021లో ఎస్సీ, ఎస్టీల హత్య కేసుల్లో కేసుల్లో భారీ తగ్గుదల కన్పించిందన్నారు. ఆస్తులకు నిప్పుపెట్టిన కేసుల్లో 46శాతానికిపైగాఇతర ఐపీసీ కేసుల్లో 11శాతంపైగా ఎస్సీ, ఎస్టీ 18శాతం పైగా తగ్గుదల కన్పించిందన్నారు. గతంలో ఈ కేసుల దర్యాప్తుకు 178 నుంచి 264 రోజులు పట్టేదన్నారు. అయితే గత ఏడాది ఈ కేసులను 50 రోజుల్లో పరిష్కరించడం జరిగిందన్నారు.

గతంలో ఆయా కేసుల్లో చార్జ్ షీటు నమోదులో 55శాతం కుడాలేని పరిస్థితులున్నాయన్నారు. ఎస్టీ, ఎస్సీ చట్టానికి సంబంధించి రాష్ట్రచరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిననిర్ణయాలు తీసుకుందన్నారు. తప్పుచేసిన వారు తమవారైనాసరే, సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారం, హత్యకు గురైనవారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగు తుంటే చూస్తూ ఊరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహరించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటుందన్నారు. చట్టానికి ఎవ్వరు అతీతులు కారనే దృక్పథానికి అనుగుణంగా నియమ, నిబంధనలను ప్రకారం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎస్టీ, ఎస్సీ వర్గాల హక్కులకు భంగం వాటిల్లితే సహించేది లేదన్నారు. దళిత, ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైప్పటికి ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు. ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్పై.సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామ న్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు, హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు, రూ.10లక్షల వరకు నష్ట పరిహారం అందిస్తామన్నారు. జిల్లా స్థాయిలో హైపవర్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశంకావాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధకచట్టంపరిధిలో కేసులపైజరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు. ఈ సమావేశాల నివేదికలు ఎప్పటికప్పుడు సీఎంవోకి చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# స్వర్ణముఖిపై శాశ్వత కాజ్‌వే: లోకేష్

>> కొట్టుకుపోయాయని, తాత్కాలికంగా పైపులు, మట్టి పోసి వదిలేశారని స్థానికులు తెలిపారు. పూర్తి స్థాయిలో పటిష్టమైన కాజ్‌వేలు నిర్మించలేకపోవడంతో ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందని తనపల్లి ప్రజలు లోకేష్‌కు వివరించారు. ఈ విషయంగా యువనేత మాట్లాడుతూ అసమర్థ వైసిపి పాలన, అవగాహన లేని సిఎం జగన్ వల్ల ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. కాజ్‌వేలు కొట్టుకుపోయి ఏడాది అవుతున్నా కనీసం ప్రభుత్వం శాశ్వత పరిష్కారానికి నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యని శాశ్వతంగా పరిష్కరిస్తామని, కాజ్‌వేలు పటిష్టంగా నిర్మిస్తామని లోకేష్ భరోసానిచ్చారు.

# రాహుల్ సిద్ధం

>> కొంతమేర భిన్నంగా ఉంటుందన్నారు. ఈ యాత్రలో అడవులు నదులు కూడా ఉంటాయని, ఇదొక భిన్నమైన యాత్ర అని అన్నారు.

**ఆదాని,మోడీ బంధంపై నిరంతరం ప్రశ్నిస్తాం**

ఆదాని కుంభకోణంపై నిజాలు వెల్లడించేంతవరకూ తాము ప్రశ్నిస్తూనే ఉంటామని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ వెల్లడించారు. కాంగ్రెస్ ప్లీనరీ సందర్భంగా ఆయన రాయ్‌పూర్‌లోమాట్లాడుతూ ఆదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంలో వాస్తవాలు బయటికి రావాలని, బిజెపి నాయకులు పార్లమెంటులో ఆదానికి మద్దతుగా నిలుస్తున్నారని ఆయన విమర్శించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తపస్య పాద యాత్రను కొనసాగించేందుకు పార్టీ ఒక ప్రణాళికను రూపొందించాలని సూచించారు. భారత్ జోడో యాత్రతరహాలో ఏవిధంగా దేశంమొత్తం పాలు పంచుకుందో అదేవిధంగా తపస్య యాత్రకూడా ఉండాలనిసూచించారు. ఆదానితో ప్రధానికి ఉన్న సంబంధాలపై పార్ల మెంటులో ప్రశ్నిస్తే తమ ప్రసంగం మొత్తం రికార్డులనుంచి తొలగించారని, ఆదానిపై నిజాలు వెల్లడించేంతవరకూ పార్లమెంటులో వేలాదిసార్లు అయినా ప్రశ్నిస్తునే ఉంటామన్నారు.

# జయలక్ష్మి కన్నుమూత

>> తీవ్ర అస్వస్థతకు గురికావడంతో వెంటనే కుటుంబ సభ్యులు అపోలో ఆసుపత్రికి తరలించగా కొద్దిసేపటికే ఆమె చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. విశ్వనాథ్ 20ఏళ్ల వయసులో జయలక్ష్మిని వివాహం చేసుకున్నారు. అప్పటికి తాను స్థిరపడకపోయినా అమ్మానాన్నలు చెప్పడంతో వివాహానికి అంగీకరించారు. సినిమా విషయాలను విశ్వనాథ్ ఎప్పుడూ ఇంట్లో చర్చించేవారు కాదు. 'నా భార్య నా సినిమాలు చూసి అలా ఉన్నాయి'..ఇలా ఉన్నాయి అని విశ్లేషించదు, బాగుంది అని మాత్రం చెబుతుంది' అంటూ ఓ సందర్భంలో విశ్వనాథ్ తన సతీమణి గురించి చెప్పడం గమనార్హం. జయలక్ష్మి స్వస్థలం కర్నూలు జిల్లా కాగా ఆమె తండ్రి ఒక రైల్వేస్టేషన్ మాస్టర్. ఆమెకు ఇద్దరు కుమారులు రవీంద్రనాథ్ విశ్వనాథ్, నాగేంద్రనాథ్ విశ్వనాథ్, ఒకు కుమార్తె పద్మావతి విశ్వనాథ్‌తో పాటు ఆరుగురు మనవరాళ్లు ఉన్నారు. ఒక కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు. వీరంతా చిత్ర పరిశ్రమపై ఆసక్తి లేకపోవడంతో వారికి వారివారి ఇష్టమైన రంగాల్లో స్థిరపడ్డారు. కాగా కె.విశ్వనాథ్ పెద్దకుమారుడు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. ఆయన వచ్చిన తర్వాత అంత్యక్రియలు నిర్వహిస్తారని తెలిసింది. జయలక్ష్మి మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# లారీని ఢీకొన్న కారు

>> వారి బంధువు అయిన రాజ ఒపేటకు చెందిన రమణయ్య కుమారుడు కళ్యాణ్ (19) వీరిని కలిశాడు. ఆదివారం వేకువజామున వీరు ముగ్గురు కలసి కారులో కుప్పం వైపు బయలుదేరారు. కారును శ్రీవికాస్‌రెడ్డి నడుపుతుండగా ముందర వెళ్తున్న ఓ లారీని వీరు ముగ్గురు ప్రయాణిస్తున్న కారు ఢీకొందని తెలిపారు. లారీని ఢీకొన్న కారు మరలా కుడివైపు రోడ్డుపై బోల్తాలు పడుతూ రాగా ఎదురుగా వచ్చిన మరో లారీ ఢీకొందన్నారు. దీంతో సంఘటనా స్థలంలోనే ముగ్గురు విద్యార్థులు మృతి చెందినట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు సమాచారం అందించి మృతదేహాలను పంచనామా నిమిత్తం కుప్పం ఏరియా ఆస్పత్రికి పోలీసులు తరలించారు. గుడుపల్లె పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ సంఘటనపై తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం తనను కలచి వేసిందని చిన్నవయసులోనే ప్రాణాలు కోల్పోవడం విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన సంతాపం తెలియజేశారు.

## వారం - వర్జ్యం

**27-2-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
అష్టమి తె.05-18; కృత్తిక ఉ.08-55
వర్జ్యం రా.01-43 ల 03-23
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది. ప్రశంసలు లభిస్తాయి.

**వృషభం:** ధన లాభాలుంటాయి. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మిథునం:** అధికారం లభిస్తుంది. శత్రువులపై విజయం సాధిస్తారు.

**కర్కాటకం:** దుర్మార్గులతో కలహాలకు అవకాశాలున్నాయి.

**సింహం:** గౌరవ మర్యాదలు లభిస్తాయి. పదోన్నతి లభిస్తుంది.

**కన్య:** రుణాలు బాధిస్తాయి. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**తుల:** శుభ వార్తలు వింటారు. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** ధన లాభాలుంటాయి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** ఆర్థికంగా బాగుంటుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మకరం:** వృత్తి ఉద్యోగాల్లో ఉన్నవారికి బాగుంటుంది. ఆర్థిక లాభం.

**కుంభం:** సామాన్య ధన లాభం. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**మీనం:** ఉద్యోగులకు పదోన్నతి సూచనలున్నాయి. ఒత్తిడి ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:26/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 743941
2nd Prize Rs.7000/- 22671
3rd Prize Rs.3500/-
00707 04985 13512 20527 20839
25890 33422 52774 81595 82083
4th Prize Rs.200/-
1580 2308 3033 3623 3663 4928 6558
6962 8205 8700
5th Prize Rs.100/-
0759 3051 3151 3367 3749 3771 4275
6378 8754 9084
6th Prize Rs.50/-
0007 0690 2396 3549 5023 6623 8871
0012 0735 2482 3555 5117 6680 8886
0099 0972 2653 3851 5227 6865 8952
0156 1067 2658 3906 5565 6921 9069
0190 1698 2899 3923 5728 7335 9098
0193 1785 3028 4005 5747 7444 9151
0229 1806 3118 4157 5858 7617 9331
0401 1865 3123 4232 5899 7934 9507
0415 1905 3226 4320 5975 7964 9859
0426 1939 3267 4472 6013 8106 9934
0428 2050 3396 4519 6118 8221
0432 2063 3414 4531 6200 8246
0582 2073 3474 4569 6429 8342
0659 2107 3516 4699 6465 8388
0670 2162 3522 4869 6483 8627

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 964175
2nd Prize Rs.7000/- 88647
3rd Prize Rs.3500/-
07121 23203 25940 38133 80392
85102 87733 91871 94123 98653
4th Prize Rs.200/-
1962 3826 4415 4746 4946 5487 6619
7270 8068 9193
5th Prize Rs.100/-
0956 1196 1228 3104 3495 3940 5461
6021 6296 9416
6th Prize Rs.50/-
0053 1468 2602 4496 5914 7361 8656
0081 1554 2731 4560 6069 7397 8749
0096 1790 2741 4579 6148 7467 8773
0184 1791 2855 4957 6237 7507 8992
0233 1830 3172 5059 6404 7521 9046
0338 1975 3378 5092 6496 7612 9296
0439 1976 3435 5191 6497 7726 9400
0447 2089 3439 5313 6785 7888 9489
0551 2135 3468 5404 6809 7898 9736
0557 2248 3490 5446 6849 8050 9770
0829 2265 3577 5515 7029 8104
0921 2322 3603 5535 7053 8154
0950 2431 3802 5669 7157 8263
1314 2476 4045 5823 7160 8298
1342 2550 4066 5890 7189 8431

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:26/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 168738
2nd Prize Rs.7000/- 31803
3rd Prize Rs.3500/-
13659 21919 25712 28359 36828
39884 41680 57912 66364 91414
4th Prize Rs.200/-
0338 0344 0889 1784 2111 2665 3333
4892 9642 9746
5th Prize Rs.100/-
1049 2094 2377 4513 4923 5182 5747
6087 7604 9489
6th Prize Rs.50/-
0075 0858 3069 4292 6172 7746 9145
0091 1170 3244 4570 6194 7938 9192
0101 1261 3248 4663 6221 8029 9331
0205 1286 3276 4842 6280 8067 9397
0266 1293 3454 4880 6386 8148 9458
0393 1401 3562 5056 6471 8155 9490
0398 1413 3610 5149 6646 8170 9662
0475 1672 3652 5166 6686 8495 9666
0499 1856 3683 5250 6860 8652 9687
0531 1897 3728 5346 6976 8748 9948
0602 2255 3753 5406 7217 8789
0664 2303 3756 5605 7378 8887
0792 2470 3984 5978 7407 8944
0794 2867 4159 5990 7453 9020
0837 2868 4250 6043 7613 9075

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 639627
2nd Prize Rs.7000/- 91849
3rd Prize Rs.3500/-
04693 05064 32546 50715 50773
62353 79183 89400 91160 94540
4th Prize Rs.200/-
1238 1320 2256 6467 6932 7289 7448
8193 8793 9422
5th Prize Rs.100/-
0019 1239 1732 2549 4951 7387 7825
7927 9275 9509
6th Prize Rs.50/-
0122 1468 3254 4722 5737 7530 9229
0144 1840 3257 4741 5782 7639 9312
0230 1919 3315 5004 6127 7723 9370
0292 2054 3398 5109 6445 7756 9395
0362 2174 3732 5247 6451 7800 9502
0693 2345 3810 5341 6464 7977 9506
0751 2473 3846 5372 6503 8276 9606
0778 2708 3865 5454 6732 8768 9684
0881 2779 3924 5480 6781 8859 9686
0884 2890 4256 5557 6941 8902 9717
0980 2924 4390 5566 7054 8979
1093 2935 4432 5661 7063 9043
1159 3055 4441 5673 7234 9156
1369 3105 4488 5685 7245 9198
1410 3241 4611 5691 7433 9204

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:26/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 298264
2nd Prize Rs.7000/- 59165
3rd Prize Rs.3500/-
08966 21172 26778 39370 39626
56719 72064 73915 85663 98991
4th Prize Rs.200/-
0091 1624 2077 2079 2133 3151 3788
4443 4521 5902
5th Prize Rs.100/-
0054 0749 0823 2216 2228 2244 2696
3701 4146 5376
6th Prize Rs.50/-
0060 1559 3367 4290 5487 7180 8859
0170 1584 3558 4412 5577 7235 8955
0211 1585 3645 4452 5670 7624 9162
0226 1890 3672 4483 5686 7650 9170
0570 1903 3673 4517 5809 7713 9176
0624 2007 3687 4564 5856 7716 9278
0679 2178 3841 4575 5874 7725 9419
0706 2208 3871 4787 5982 7864 9779
0718 2388 3878 4813 6153 7971 9928
0806 2502 3944 4961 6284 8014 9984
0816 2531 4053 5194 6386 8170
1235 2558 4138 5287 6405 8334
1316 2684 4248 5393 6920 8527
1372 3223 4253 5406 7000 8537
1451 3325 4287 5465 7172 8613

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 413792
2nd Prize Rs.7000/- 18792
3rd Prize Rs.3500/-
01960 08688 27827 34646 45864
71003 74818 75334 81021 92768
4th Prize Rs.200/-
0169 0697 0773 1375 2671 3473 4673
7301 9836 9884
5th Prize Rs.100/-
0686 1064 1300 1369 2386 6640 6925
7185 7584 8945
6th Prize Rs.50/-
0134 1654 2882 3697 5893 7806 9153
0166 1781 2929 3886 6022 7866 9346
0193 1941 2952 3897 6099 7910 9366
0202 1992 2979 4105 6232 7931 9447
0217 2031 3013 4388 6444 8333 9472
0312 2068 3049 4835 6603 8384 9697
0468 2103 3150 4881 6684 8701 9804
0668 2106 3173 4906 6839 8805 9922
0830 2110 3321 4997 6891 8849 9973
1020 2131 3396 5176 7006 8918 9979
1045 2135 3407 5496 7393 8956
1136 2225 3412 5607 7417 8987
1276 2368 3547 5645 7500 8999
1559 2404 3585 5672 7528 9012
1590 2520 3667 5729 7615 9079

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:26/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 924910
2nd Prize Rs.7000/- 48988
3rd Prize Rs.3500/-
02047 04585 40454 50178 51207
52595 68288 69295 78634 94907
4th Prize Rs.200/-
0410 3449 3485 3773 5061 7063 8070
8546 9646 9728
5th Prize Rs.100/-
3345 3831 5726 6165 6380 6971 7395
8376 9742 9994
6th Prize Rs.50/-
0117 1483 3292 4516 5902 7285 8895
0242 1523 3309 4556 6056 7385 8953
0278 1541 3408 4608 6164 7614 9031
0603 1670 3498 4625 6188 7676 9252
0650 1840 3579 4650 6215 7893 9383
0752 1884 3655 4743 6309 7900 9390
0763 1945 3688 4785 6321 8052 9443
0795 1969 3819 4937 6354 8286 9640
0989 2099 3861 5030 6474 8309 9803
0997 2200 3942 5039 6475 8336 9811
1132 2438 4221 5131 6669 8421
1157 2549 4279 5208 6757 8456
1172 2708 4336 5241 6828 8579
1309 2714 4493 5269 6902 8766
1360 3017 4498 5495 6962 8821

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 548523
2nd Prize Rs.7000/- 88206
3rd Prize Rs.3500/-
01257 03677 13542 16885 17756
59484 67773 68633 83688 89617
4th Prize Rs.200/-
1122 1140 2914 4263 4944 5358 6872
6881 7621 8511
5th Prize Rs.100/-
1215 2709 4184 4454 5333 6183 6294
7017 8987 9700
6th Prize Rs.50/-
0073 1698 3097 4397 5732 7523 8756
0094 1918 3110 4407 5968 7570 8865
0338 1958 3310 4671 6032 7672 8930
0460 2008 3361 4890 6189 7774 9158
0826 2031 3399 4891 6363 7803 9567
0871 2059 3459 4894 6648 7889 9619
0887 2167 3519 4897 6660 7910 9843
0920 2173 3818 4904 6755 7934 9878
0963 2226 3877 5106 6836 8004 9901
1059 2474 3952 5154 6955 8173 9903
1141 2597 3986 5222 6979 8185
1380 2841 4142 5276 6996 8374
1514 2848 4188 5515 7028 8432
1621 2936 4217 5528 7220 8505
1668 3016 4369 5625 7365 8544

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:26/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 279387
2nd Prize Rs.7000/- 83811
3rd Prize Rs.3500/-
12816 32929 58451 58977 64452
70658 76168 79279 84661 96239
4th Prize Rs.200/-
0875 0988 1006 1310 2640 2641 2983
3024 3571 4541
5th Prize Rs.100/-
0685 0785 1059 1925 2718 3256 3532
4128 6177 6408
6th Prize Rs.50/-
0027 0649 2421 4740 5831 7363 9237
0044 0830 2444 4885 6037 7435 9276
0047 1164 2511 4890 6192 7546 9389
0050 1270 2579 4905 6383 7604 9477
0206 1470 2725 5035 6406 7875 9586
0241 1605 2779 5092 6540 7945 9598
0293 1622 2796 5118 6564 7990 9603
0356 1668 3103 5257 6648 8255 9635
0365 2044 3578 5260 6723 8292 9683
0410 2104 3799 5266 6727 8294 9904
0458 2129 3896 5353 6813 8695
0489 2261 3905 5559 7172 8705
0494 2295 4002 5625 7190 9055
0624 2316 4005 5690 7284 9086
0626 2408 4287 5779 7285 9150

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 948772
2nd Prize Rs.7000/- 85186
3rd Prize Rs.3500/-
04604 10460 14216 22125 25914
28799 34719 42562 77860 93440
4th Prize Rs.200/-
0403 0416 2646 3783 4618 5522 6654
8424 9000 9841
5th Prize Rs.100/-
3093 6619 6693 6837 7722 8245 8631
8821 8829 9614
6th Prize Rs.50/-
0112 1108 2651 4106 5734 7117 8960
0143 1157 2700 4428 5814 7144 9142
0194 1312 2849 4431 5825 7260 9205
0196 1388 2875 4572 6024 7403 9266
0316 1471 2887 4616 6201 7449 9451
0329 1486 2905 4872 6448 7479 9673
0369 1495 2930 4888 6471 7522 9829
0448 1588 2932 5221 6477 7682 9831
0470 1618 3049 5234 6600 7737 9951
0541 2097 3084 5347 6912 7905 9983
0719 2131 3278 5433 6921 8291
0814 2204 3547 5470 6965 8413
0831 2234 3750 5560 7045 8643
0878 2303 3877 5663 7076 8773
1007 2399 4001 5703 7109 8938

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:26/02/23

SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 672401
2nd Prize Rs.7000/- 83970
3rd Prize Rs.3500/-
15945 26429 37202 48749 59273
61329 61829 72646 83189 94481
4th Prize Rs.200/-
0033 0278 1137 2892 4534 5345 5947
8143 8335 9030
5th Prize Rs.100/-
0562 1757 2830 3490 4593 4696 7469
8199 9068 9756
6th Prize Rs.50/-
0001 1162 2657 4529 6104 7960 9041
0123 1306 3097 4586 6308 8038 9117
0183 1500 3122 4745 6418 8073 9328
0298 1517 3215 4942 6503 8102 9347
0309 1722 3243 5027 6594 8153 9482
0325 1927 3392 5097 6732 8169 9500
0342 1938 3574 5192 6972 8276 9572
0481 1979 3616 5252 6991 8340 9666
0532 2036 3869 5259 7104 8363 9703
0566 2067 3945 5456 7182 8603 9917
0601 2098 4084 5569 7283 8612
0669 2137 4107 5652 7305 8839
0923 2196 4118 5733 7482 8855
0946 2341 4143 5901 7683 8962
1149 2509 4409 6062 7863 8981

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 469442
2nd Prize Rs.7000/- 93989
3rd Prize Rs.3500/-
14246 14895 25641 36301 47630
47905 58920 69899 71690 82348
4th Prize Rs.200/-
0382 3352 4008 4158 4698 5957 6303
6792 7913 9614
5th Prize Rs.100/-
0108 1515 2173 3563 4903 6181 8437
8548 9171 9927
6th Prize Rs.50/-
0075 1262 3050 4977 6545 7710 9224
0082 1743 3496 5146 6581 8000 9284
0110 1797 3608 5241 6735 8079 9291
0198 1888 3861 5367 6839 8081 9292
0217 2197 3929 5535 6852 8218 9415
0262 2289 4013 5559 6960 8514 9510
0414 2366 4137 5569 7188 8704 9626
0429 2468 4371 5571 7381 8727 9678
0449 2489 4375 5645 7424 8801 9881
0625 2579 4412 5687 7623 8808 9926
0812 2690 4424 5830 7637 8811
0832 2712 4426 5856 7638 8951
1011 2858 4440 5932 7674 8975
1030 2913 4671 6114 7684 9048
1171 2915 4709 6119 7698 9110

# వేదం జీవన నాదం - శాంతికి చిహ్నం



వేద సభలో పాల్గొన్న మూడు రాష్ట్రాల వేదపండితులను సత్కరిస్తున్న ఆలయాధికారులు

## దక్షిణ కైలాసంలో వేద సభ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో భారీ ఎత్తున వేదసభను ఏర్పాటు చేశారు. ధూర్జటి కళాప్రాంగణంలో ఈ సభను నిర్వహించారు. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి ప్రత్యేంగా వేదపండితుల్ని రపించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ వేద సభలను ఏర్పాటు చేసి నిర్వహించారు. ఆలయానికి చెందిన వేదపండితులు అలయ పౌరోహితులు అర్ధగిరి సారధ్యంలో ఈ వేదసభకు సంబంధించి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వి కె సాగర్ బాబులు అనుమతించారు. మహాశివరాత్రి తరువాత వేద సభను నిర్వహించాలని శివప్రసాద్ శర్మ ఇఓతో చర్చించారు. మహాశివరాత్రి తరువాత ఏర్పాటు చేయటం ఇదే మొదటి సారి. ఇఓగా వికె సాగర్‌బాబు బాధ్యతలు స్వీకరించిన తరువాత ఎన్నో సంస్కరణలు, ఎన్నో ధార్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. ధూర్జటి కళాప్రాంగణంలో వేద పండితులు వేదాల్ని పఠిస్తుండగా సభలో పాల్గొన్న వారు తన్మయత్వంతో ఆలకించారు. అప్పటి వరకు ఇటు ఎండ, అటుచలికి తల్లడిల్లిన వారు ఒక్కసారిగా ఆకాశంలో మేఘాలు, చల్లదనాన్ని పరచుకోవటం గమనించారు. కొత్త ధర్మకర్తల మండలి, కొత్త ఇఓ పర్యవేక్షణలో విజయ వంతంగా జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా 'వేద సభను' ఏర్పాటు చేయటం పట్ల పలువురు అభినందించారు.

**విశ్వశాంతికే వేదసభ:శివప్రసాద్ శర్మ**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శివరాత్రి తరువాత వేద సభను నిర్వహించాలని ఇఓకు సూచించిన ఆలయ వేదపండితులు హెచ్‌వి శివప్రసాద్‌శర్మ వేదసభకు సంబంధించి వివరిస్తూ ఇది లోకకళ్యాణార్థం, విశ్వ శాంతి కోసం ఏర్పాటు చేసినట్లు వివరించారు. దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో రాహుకేతుదోష నివారణ పూజలు విశేషంగా జరుగుతున్నాయి. కాబట్టి ఇలాంటి సభలతో ఉపశమనం ఉంటుందన్నారు. దేశం, రాష్ట్రం, జిల్లా, మనఊరు సుభిక్షంగా ఉండాలనే మహోన్నత లక్ష్యంతో ఆలయం తరపున ఏర్పాటు చేశామన్నారు. 13 రోజుల పాటు ఈ దివ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఆలయంలో ఉత్సవర్లకు శాంతి హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద సభను ఏర్పాటు చేయటం అదృష్టమన్నారు.

ఋగ్వేదం, శుక్ల యజుర్వేదం, కృష్ణ యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదం, వేద స్వస్తి, ఆశీర్వాదం నిర్వహించారు. ఈ వేదసభకు శివప్రసాద్‌శర్మ, హేమంత్‌కుమార్, సంఘమేశ్వరశాస్త్రి, దేవస్థానం వేదపండితులు, శ్రీశైలం, విజయవాడ, అన్నవరం, సింహాచలం, అన్నవరం, కాణిపాకం వచ్చిన నుంచి 60 మంది వేదపండితుల్ని రప్పించినట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ వికె సాగర్ బాబు దంపతులు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఏర్పాట్లును ఆలయ అధికారులు పర్యవేక్షించారు.



## సులువుగా అర్ధమయ్యేలా టిటిడి ప్రచురణలు రావాలి

### ప్రపంచవ్యాప్తంగా హిందూ ధర్మప్రచారం : రాష్ట్రమంత్రి బుగ్గన

**తిరుమల, ఫిబ్రవరి 26ప్రభాతవార్త ప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారానికి, భారతీయ సంస్కృతికి సంబంధించి ఎంతో ఉపయోగపడే పుస్తకాలను, నేటితరంవారికికూడా సులువుగా అర్ధమయ్యేలా టిటిడి ప్రచురించాలని రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాధ్‌రెడ్డి సూచించారు. వివిధ భాషల్లో టిటిడి ప్రచురిస్తున్న పురాణాలు, గ్రంధాలు హిందూధర్మప్రచారానికిఎంతో ఉపయోగపడుతున్నాయని మంత్రి అభినందించారు. తిరుపతిలోని టిటిడి ప్రచురణల విభాగం కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం మంత్రి బుగ్గన రాజేంద్రనాధరెడ్డి టిటిడి జెఇఓ సదాభార్గవి, సాహితీవేత్త, పండితులు లక్ష్మీనారాయణ, డాక్టర్ సుధ, పాతూరి నాగరాజు, సత్యమూర్తి, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు విభీషణశర్మ, సప్తగిరి ప్రధాన సంపాదకుడు రాధారమణ, సంపాదకుడు చొక్కలింగంతో కలసి పలు ప్రచురణలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ హిందూ ధర్మప్రచారానికి ఉపయోగపడే గ్రంధాలను సులభంగా అర్థమయ్యేలా ప్రచురించే మంచిపనిని టిటిడి మాత్రమే చేయగలుగుతుందని అన్నారు. డిజైన్, కంటెంట్, ప్రజెంటేషన్, అర్ధ, తాత్పర్యాలు చెడిపోకుండా విషయాన్ని వాడుక భాషలో చెప్పడం వల్ల ప్రైవేట్ ప్రచురణ కర్తలకు పోటీగా టిటిడి ప్రచురణలు విశేష ఆదరణ పొందుతాయని మంత్రి సూచించారు. ముద్రణలో కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలని ఆయన చెప్పారు. అనేకమంది ప్రముఖ సాహితీవేత్తలు, పండితులు ఈ అంశంలో టిటిడికి స్వచ్ఛందంగా సహకరించడానికి ముందుకు వచ్చారని మంత్రి తెలిపారు.

టిటిడి ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా హిందూ ధర్మాన్ని ప్రచారం చేయడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. టిటిడి జెఇఓ సదాభార్గవి మాట్లాతుడూ టిటిడి ప్రచురణలను మరింతగా జనబాహుళ్యంలోనికి ,ముఖ్యంగా యువతకు చేరువ చేయడానికి అనేక చర్యలు తీసుకుంటున్నామనివివరించారు. శ్రీవారి కల్యాణోత్సవాలు, వైభవోత్సవాలు జరిగే ప్రాంగణాల్లో టిటిడి స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని, సదస్సులు కూడా నిర్వహిస్తామని తెలిపారు. మంత్రి రాజేంద్రనాధరెడ్డి కోరిక మేరకు విమానాశ్రయాల్లోనూ టిటిడి ప్రచురణలు అందుబాటులో ఉంచే ఆలోచన చేస్తామని చెప్పారు.



ఆలయంలో శయనోత్సవానికి పట్టు పాన్పులు అందిస్తున్న లోకేష్ యాదవ్

### స్వామి అమ్మవార్ల శయనోత్సవానికి

## పరుపులు బహూకరణ

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ ఏడాది లోకేష్‌యాదవ్ శయన మందిరాన్ని మరమ్మత్తులు చేయించారు. అలాగే పురాతన కాలం నాటి అద్దాలను మార్చారు. ధార్మిక కార్యక్రమాల్లో లోకేష్ యాదవ్ తనదైన శైలిలో విరాళాల్ని అందిస్తున్నారు. ఈ నేపధ్యంలో దాతల్ని సాదరంగా ఆహ్వానించి భాగస్వాముల్ని చేయటంలో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ వికె సాగర్‌బాబు చొరవ చూపారు. ఈ నేపధ్యంలో శనివారం శయనోత్సవం నిర్వహించారు. ఈ సేవకు పట్టణానికి చెందిన వైఎస్సార్సీ బిసి నాయకుడు, యాదవ సంఘానికి చెందిన లోకేష్‌యాదవ్ స్వామి అమ్మవార్ల శయనోత్సవానికి పరుపులు, దిండ్లు బహూకరించారు. గత 10 సంవత్సరాలుగా లోకేష్ యాదవ్ శయనోత్సవానికి స్వామి అమ్మవార్లకు ఈ సేవలందిస్తున్నారు. ఇఓ వారి సిబ్బంది అందించారు. వారికి ప్రత్యేక దర్శనంతో పాటు వేద పండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

## పాలకులు ప్రశ్నించే తత్వాన్ని సహించలేకపోతున్నారు

### యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్



యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమాశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు నక్కావెంకటేశ్వర్లు, వేదికపైన హాజరైన ప్రముఖులు

**తొట్టంబేడు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** పాలకులు ప్రశ్నించే తత్వాన్ని సహించలేకపోతున్నారని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా.వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం తిరుపతి జిల్లాశాఖ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్ఎస్ కన్వెక్షన్ హాలులో ప్రధమ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిధులుగా ఉపాధ్యాయ ఎంఎల్‌సి విఠపుబాలసుబ్రమణ్యం, జిల్లా అధ్యక్షుడు కెఎస్‌బిసూర్యప్రకాష్‌లు విచ్చేయగా జాతీయ పతాకావిష్కరణ యుటిఎఫ్ సీనియర్ నాయకులు సూళ్ళూరుపేటకు చెందిన సి.చంద్రశేఖర్, ఎస్‌టిఎఫ్‌ఐ పతాకావిష్కరణను తిరుపతి మాజీ జిల్లాకోశాధికారి ఎం.జనార్ధన్‌రెడ్డి, యుటిఎఫ్ పతాకావిష్కరణను సీనియర్ నాయకులు ఎన్.నరసింహారెడ్డిలు పతాకావిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభను అతిధులు జ్యోతివెలిగించి ప్రారంభించారు. రాష్ట్ర అధ్యక్షులు నక్కావెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి పాలకులు సమస్యలపై ప్రశ్నిస్తే సహించలేకపోతున్నారని ధ్వజమెత్తారు. సెకండరీ గ్రేడ్ టీచర్ల వ్యవస్థ డైనోసార్లలా అంతరించిపోయేపరిస్థితి ఉందని కొన్ని రోజులు వెళ్లాక సెకండరీ గ్రేడ్ టీచర్లు కూడా ఉన్నారని మనం మ్యూజియంలో చూసుకునే పరిస్థితి రాబోతుందన్నారు. ఉపాధ్యాయులపై దుర్మార్గపు దాడి నుంచి రక్షణకు తిరుగుబాటు రావాలని యుద్దానికి సన్నదం కావాలని తెలిపారు. ప్రస్తుత వ్యవస్థలను నాశనం చేసే విధంగా పాలనకు చరమగీతం పాడుతూ సమాజంలో సమూల మార్పులకు యుటిఎఫ్ నాయకత్వ వచ్చేలా క్రియాశీలక పాలక పోషించాలని పిలుపునిచ్చారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులుగా పొక్కిరెడ్డిబాబురెడ్డి, గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడవెంకటేశ్వర్లు కూడా విచ్చేసి ప్రసంగించారు. ప్రధమ జిల్లా కౌన్సిల్ సమావేశానికి అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్ అభ్యర్థులు హాజరయ్యారు. సమావేశంలో ఉపాధ్యాయ ఎంఎల్‌సి విఠపుబాలసుబ్రమణ్యం, రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపుమురళీ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్.నాయుడు, యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీసభ్యుడు కె.సదాశివరెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి కె.ముత్యాలరెడ్డి, జిల్లా కార్యదర్శి జె.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.జయంతి, జిల్లా అధ్యక్షులు జిజె.రాజశేఖర్, జిల్లా కోశాధికారి పి.రమేష్‌నాయుడు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సి.సురేష్, జిల్లా మహిళా కమిటీ కన్వీనర్ కెఎంఎస్.సుశీల, జిల్లా సిపిఎస్ కమిటీ కన్వీనర్ కె.భాస్కర్, సోషల్‌మీడియా కన్వీనర్ ఓ.విజయకుమార్, ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ ఇంగిలాల మస్తానయ్య, జిల్లా అకడమిక్ కమిటీ కన్వీనర్ సి.వెంకటకృష్ణ, కుటుంబ సంక్షేమ పథకం నివేదిక డైరెక్టర్ బి.రాజేష్, జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ ఎస్.బాబు, జిల్లా గౌరవాధ్యక్షులు కె.శేఖర్, జిల్లా కార్యదర్శి ఎం.దామోదరశెట్టిలు వ్యవహారించగా సాయంత్రం జిల్లా కమిటీ ఎన్నికలను ఎన్నికల అధికారి బి.లక్ష్మిరాజా, పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్‌నాయుడులు వ్యవహారించి నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## శివపార్వతులకు శాంతి అభిషేకాలు

### పరవశించిన భక్త జనం, ఉత్సవాల ముగింపులో అధికారులు, నాయకులు



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో 13 రోజుల పాటు నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం శాంతి అభిషేకాలు నిర్వహించారు. స్థానిక ఆచారం మేరకు సంప్రదాయం ప్రకారం అభిషేకాలు నిర్వహించారు. ఆదివారం కావటంతో స్థానిక భక్తులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులుకూడా పాల్గొన్నారు. దాంతో కన్నుల పండువగా మారింది. అలంకార మండపం వద్ద స్థానిక సంప్రదాయం మేరకు ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలనుచదువుతుండగా ఆలయ అభిషేక ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ పూజలు జరిపారు. ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, సూరిగురుకుల్, శ్రీనివాసులు గురుకుల్, దక్షిణమూర్తి ఆలయంలోని అలంకార మండపంలో పంచమూర్తులను ఏర్పాటు చేసారు.

అలంకార మండపం సమీపంలో హోమాలు ఏర్పాటు చేసారు. కలశ స్థాపన జరిపారు. ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్ అందరిచే సంకల్పం చేయించారు. మొదట పంచమూర్తులకు అభిషేకించిన తరువాత స్వామి అమ్మవార్లను తీసుకొచ్చి అభిషేకించారు. తరువాత పంచమూర్తులకు అఖండ హారతులిచ్చారు. 13 రోజుల పాటు గ్రామోత్సవంలో ఎలాంటి ఒడుకులు లేకుండా జరిగినందుకు పరిహారంగా శాంతి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు, ఇఓ వి కె సాగర్‌బాబు దంపతులు ధర్మకర్తల మండలికి చెందిన పసల సుమతి, జూలుగంటి సుబ్బారావు, శ్రీదేవి తదిరులు పాల్గొన్నారు. ఏర్పాట్లను టెంపుల్ ఇన్స్పెక్టర్లు నాగభూషణం యాదవ్, సుదర్శనం, సిఐ అంజూయాదవ్ తదితరులు పర్యవేక్షించారు.

### సంక్షేమ కార్యక్రమాల అమలులో

### దేశంలోనే తెలంగాణ

## రోల్‌మోడల్

### తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం



**తిరుమల, ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్‌మోడల్‌గా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. తన నేతృత్వంలోని రాష్ట్ర బిసి కమిషన్ ఈ వర్గాల వికాసం నేపధ్యంగా పలు అంశాలపై అధ్యయనం కొనసాగిస్తుందని తెలిపారు. రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్‌గా నియామకమైన తరువాత మరోసారి ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఇది మూడవసారి అని ఆయన తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నారని, కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. తెలంగాణా ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆత్మసంతృప్తినిచ్చిందని డాక్టర్ వకుళాభరణం అన్నారు. ఆదివారం ఉదయం తన అనుచరులతో కలసి డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు తిరుమలకు చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శేషవస్త్రం బహుకరించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సిఎం జగన్ క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు

### 41వ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బాపట్ల ఎంపి నందిగం సురేష్

**సచివాలయం, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** 41వ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల పోస్టర్‌ను ఆదివారం అమరావతిలో బాపట్ల ఎంపి నందిగం సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షూటింగ్ బాల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కేజీ జోసఫ్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా అమరావతి ప్రాంతంలోని తుళ్లూరు మండల పరిధిలోని మందడం గోల్డెన్ రూల్ పాఠశాల ఆవరణలో మార్చి 3 నుంచి 5 వరకు 41వ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ 2023 సీనియర్ విభాగం పోటీలు డే అండ్ నైట్ జరగనున్నట్టు తెలిపారు. 3వ తేదీ క్రీడాకారుల వివరాలు నమోదు చేస్తారని.. 4,5 తేదీల్లో షూటింగ్ బాల్ పోటీలు జరుగుతాయన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 36 జట్టు పాల్గొంటున్నాయని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈపోటీలకు సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటానని హామీఇచ్చిన ఎంపి నందిగం సురేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎంపి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. దేశం గర్వించదగ్గ క్రీడాకారులను తయారుచేయాలన్నదే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. 41వ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు అవసరమైన భోజన, వసతి ఏ అవసరమున్నా చూసుకుంటానని తెలిపారు.

## ప్రతిపక్ష నేతల అక్రమ అరెస్టులే వైఎస్సార్సీ ప్రభుత్వ అభివృద్ధి

### టిడిపి అరకు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు వంతల రాజేశ్వరి



పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజేశ్వరి

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధానిపై నేటికీ స్పష్టత లేకుండా అరాచక పాలన సాగిస్తూ ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష టిడిపి పార్టీ నేతలను అక్రమ అరెస్టులు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసామని వైఎస్సార్సీ ప్రభుత్వ ఎమ్మెల్యేలు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని టిడిపి పార్టీ అరకు పార్లమెంట్ మహిళాఅధ్యక్షురాలు, రంపచోడవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ఆరోపించారు. ఆదివారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ ఈప్రభుత్వ నాలుగు సంవత్సరాల అభివృద్ధిలో పథకాలనుఅందిస్తామని చెబుతూనే ట్రాక్టరు, భూమి, విద్యుత్ వాడకం ఏదో సాకుతో రేషన్ కార్డులు, పింఛన్లను తొలగించారన్నారు. నిరుపేదలకు పథకాలు అందకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. టిడిపి పార్టీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు దంతులూరి శివరామచంద్రరాజు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న ఇదేముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమరావతిని రాజధానిగా అంగీకరించారన్నారు. నేడు రాష్ట్రాన్ని మూడు ముక్కల రాజధానిగా చేస్తున్నారని వెల్లడించారు. రాజధాని కూడా లేని ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు.

మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ ఈప్రభుత్వంలో నియమించిన వలంటీర్లు ప్రభుత్వతీరుకు నేడు భయభ్రాంతులకు గురి అవుతున్నారన్నారు. ఇప్పుడు సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు అంటూ కొత్తగా ఏర్పాటు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరుగుతోందని పెద్దిరాజు ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని, టిడిపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పెద్దిరాజు వెల్లడించారు. ఈకార్యక్రమంలో టిడిపి పార్టీ అరకు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు వంతల రాజేశ్వరి, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మండల టిడిపి అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, జెట్టి మధు, రంపచోడవరం మాజీ సర్పంచ్ నిరంజనీదేవి, మరిచర్ల గోపి, మరిచర్ల శ్రీను, సుంకర ప్రసాద్, కిలాడి రాంబాబు పాల్గొన్నారు.

## బ్యాంకు ఆఫ్ ఇండియాలో గోల్డ్ స్కామ్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలోని బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో జరిగిన గోల్డ్‌స్కామ్ వెలుగు చూడటంతో బంగారంపై రుణాలు తీసుకున్న వారు ఆందోళన చెందుతున్నారు. సాధారణ తనిఖీలో భాగంగా బంగారంపై రుణం తీసుకున్న 21ప్యాకెట్లను అధికారులు తనిఖీ చేయగా, ఈ ప్యాకెట్లలో బంగారానికి బదులుగా రోల్డ్ గోల్డ్ ఉంచారని గుర్తించారు. ఈ బ్యాంకులో 200 ప్యాకెట్లకు పైగా బంగారంపై రుణాలు తీసుకున్న ఖాతాలు ఉన్నాయి. ఒక వ్యక్తి మూడేళ్లుగా అదే బంగారం ప్యాకెట్‌పై రుణం తీసుకుంటూ ఉంటే బ్యాంకు ఆఫ్ ఇండియా హెడ్ ఆఫీస్, ముంబై నుంచి గైడ్ లైన్స్ ప్రకారం సమీపంలోని బ్రాంచ్ మేనేజర్, అప్రైజర్‌లు కలిసి తనిఖీ చేయాలి. ఈ స్కామ్‌పై జీలుగుమిల్లి మండలం దర్భగూడెం బ్రాంచ్ మేనేజర్ వినోద్‌కుమార్‌ను తనిఖీ కోసం హెడ్ ఆఫీస్ వారు పంపించారు. ఆయన గత రెండు, మూడు రోజులుగా తనిఖీలు చేస్తున్నారు. దీంతో ఆయన ఈస్కామ్‌ను గుర్తించినట్లు సమాచారం. మిగిలిన గోల్డ్ లోన్ సంచులను కూడా తనిఖీచేస్తే, మరికొన్ని నిజాలు వెలుగు చూసే అవకాశాలుఉన్నాయి. 2020వ సంవత్సరం నుంచి ఈ స్కామ్ జరుగుతుందని అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఈ బ్యాంకుకు అప్రైజర్‌గా తీసుకొచ్చిన మరో వ్యక్తి ఈ కుంభకోణంలో ప్రధాన పాత్రధారుడని అనుమానిస్తున్నారు.

## విశాఖ నుంచి లోక్‌సభకు పోటీ

### సిబిఐ మాజీ జెడి వివి లక్ష్మీనారాయణ



**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:**పార్లమెంటు ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేస్తానని సీబీఐ మాజీ జెడీ వివి లక్ష్మీనారాయణ స్పష్టం చేసారు. విశాఖపట్టణం లోక్‌సభ నియోజకవర్గం నుంచే తాను ఎన్నికల బరిలో దిగుతానని తెలి పారు. ఏ రాజకీయ పార్టీ తరపున పోటీ చేయాలనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. విజయవాడలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణా బ్యాంకు ఉద్యోగులు సమాఖ్య సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. బ్యాంకర్లు రైతుల పట్ల సానుకూల దృక్పథంతో ఆలోచించాలన్నారు. కీలకంగా కౌలు రైతుల విషయంలో సున్నితాలోచన చేయాలన్నారు. వారికి వ్యవసాయ అవసరాల కోసం రుణాలను అందజేయాలన్నారు. రైతులకు, కౌలు రైతులకు వేర్వేరు రుణాలు ఇచ్చేలా సహకరించాలని సూచించారు.

దేశ ఆర్ధిక వ్యవస్థను పటిష్ట పరిచే సత్తా బ్యాంకర్లకు ఉందన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లా డుతూ వచ్చే ఎన్నికల్లో పోటీ గురించి ప్రస్తావిస్తూ విశాఖనుంచి కచ్చితంగా తాను పోటీలో ఉంటానన్నారు. కచ్చితంగా తాను రాజకీయ పార్టీ అభ్యర్థిగా రంగంలో ఉంటానన్నారు. తన ఆశయాలకు, ఆలో చనలు అనుగుణంగా ఉన్న పార్టీ నుంచే పోటీ చేస్తాన్నారు. అయితే ఈ విషయంలో తన ఆలోచనా విధానంతో సరితూగే పరిస్థితుల్లో రాజకీయ పార్టీలుఉంటే వాటి దూరంగా జరుగుతానన్నారు. అప్పుడు స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల రంగంలో ఉంటానన్నారు. ఇప్పటి వరకు ఏ పార్టీ నుంచి పోటీ చేయాలనే విషయంపై ఇంకా ఒక నిర్ణయం తీసుకో లేదన్నారు. ఎపికి ప్రత్యేక హోదా సహా విభజన చట్టంలోని హామీలన్నింటిని నేరవేర్యాలన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలన్నారు. విశాఖకు రైల్వే జోన్ ఇవ్వాలన్నారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే మరికొన్ని ప్రత్యేక రైళ్లు జూన్ వరకు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు దక్షిణ మధ్య రైల్వే నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి గురువారం సికింద్రాబాద్ నుంచి డిబ్రుఘర్ టౌన్‌కు బయల్దేరే నెంబర్07046 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు మార్చి 09 నుంచి ఏప్రిల్ 27 వరకు పొడిగించారు. అలాగే తిరుగు ప్రయాణంలో డిబ్రుఘర్ టౌన్ నుంచి సికింద్రాబాద్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 07047 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 12 నుంచి ఏప్రిల్ 30 వరకు పొడిగించారు. ప్రతి శుక్రవారం హైదరాబాద్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 02575 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 03 నుంచి జూన్ 30 వరకు పొడిగించగా, తిరుగు ప్రయాణంలో గోరఖ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు ప్రతి ఆదివారం బయల్దేరి నెంబర్ 02576 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 05 నుంచి జులై 02 వరకు పొడిగించారు.

ప్రతి శుక్రవారం హైదరాబాద్ నుంచి జైపూర్‌కు బయల్దేరే నెంబర్07115 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 03 నుంచి జూన్ 30 వరకు, తిరుగు ప్రయాణంలో జైపూర్ నుంచి హైదరాబాద్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 07116 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 05 నుంచి జులై 02 వరకు పొడిగించారు. ప్రతి మంగళవారం హైదరాబాద్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 07265 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 07 నుంచి 28 వరకు, తిరుగు ప్రయాణంలో ప్రతి బుధవారం యశ్వంతపూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్07266 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 08 నుంచి 29 వరకు పొడిగించామన్నారు.


**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**

(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

NFL

జోనల్ కార్యాలయం: 3-6-666, బర్వాలే ఛాంబర్స్, వీధి నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029. తెలంగాణ రాష్ట్రం, ఫోన్ నెం.040-29701389, మొబైల్: 9177377174

**ఇ-టెండర్ ద్వారా హ్యాండిలింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్ల నియామకం**

ప్రీమియర్ CPSU అయిన M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ వారు 2 సం॥ల కాలానికిగాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల రేక్ పాయింట్ల వద్ద రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్ల నియామకం చేయగోరుచున్నారు. ప్రతీ రేక్ పాయింట్ యొక్క టెండరు డాక్యుమెంట్‌ను వెబ్‌సైట్: www.nationalfertilizers.com మరియు http://etenders.gov.in/eprocure/app నుండి డౌన్‌లోడ్ చేసుకొని చూడవచ్చును.

| రాష్ట్రం | రేక్ పాయింట్ | దరఖాస్తు చివరి తేది |
|---|---|---|
| తెలంగాణ | కామారెడ్డి, జగిత్యాల, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, గద్వాల్, వరంగల్ | 20-03-2023 |
| ఆంధ్రప్రదేశ్ | కర్నూలు, ప్రసన్నాయపల్లి & ఆదోని | 27-03-2023 |

కేవలం ఇ-టెండర్లు మాత్రమే ఆమోదించబడతాయి. టెండరునకు ఏదైనా సవరణ/చేర్పు పై వెబ్‌సైట్లలో మాత్రమే డిస్‌ప్లే చేయబడును.

జోనల్ మేనేజర్

వార్త


ప్రకృతిని కాపీకొట్టే రచయిత ఉత్తమ రచనను ఉత్పత్తి చేయలేడు.

-రేనాల్డ్స్

# ఉక్రెయిన్‌కు ధైర్యం నింపిన బైడెన్ పర్యటన!

యుద్ధమోదుతున్న ఉక్రెయిన్‌లో అగ్రరాజ్యం అధ్యక్షుడు హఠాత్తుగా పర్యటన చేయడం ఇపుడు ప్రపంచ దేశాలను ఎంతో ఉత్కంఠకు గురిచేసింది. సహజంగా తాను వినియోగించే ఎయిర్‌ఫోర్స్‌వన్ విమానంలో కాకుండా రైలులో పదిగంటలుప్రయాణించి ఆ తర్వాత విమానంలో ఉక్రెయిన్ రాజధాని కీవ్‌కు చేరుకుని ఉక్రెయిన్ వాస్తవ పరిస్థితిని కళ్లారాచూసారు. ఆదేశంపై రష్యాదాడిని ప్రారంభించి ఏడాదిపూర్తి అయిన సందర్భంగా యుద్ధం విరమించేందుకు అవసరమైన ప్రక్రియనుచేపట్టాలని ప్రపంచంలోని ఇతర దేశాలను కోరుతూనే అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఉక్రెయిన్‌లోపర్యటించి నెత్తురోడుతున్న ఆవాసాలు, నేలకూలిన భవనాలను కళ్లారాచూసారు. ప్రపంచశాంతికి రష్యా విఘాతం కలిగిస్తోందని వ్యాఖ్యలుచేస్తూనే ఉక్రెయిన్‌కు చివరి నిమిషం వరకూ అండగానిలుస్తామని ప్రకటించారు. గతంలో ఉక్రెయిన్‌లోబ్రిటన్ ప్రధాని రిషిసునక్ కూడా పర్యటించారు. అలాగే ఫ్రాన్స్,జర్మనీ వంటి అగ్రరాజ్యాలు తమవంతుగా ఆయుధాలు,నిధులు అందచేస్తున్నాయి. ఇపుడు జోబైడెన్ తన పర్యటనలో అక్కడికక్కడే 200 కోట్ల డాలర్ల విలువైన డ్రోన్లు, ఇతర ఆయుధ వనరులన్నింటినీ సమకూరుస్తామని ప్రకటించారు. దీనితో ఉక్రెయిన్‌ప్రజలకు కొండంత ధైర్యం లభించినట్లయింది. ఇతర అధినేతల పర్యటన ఒకఎత్తయితే బైడెన్ స్వయంగా ఆదేశంలో పర్యటించడం ఉక్రెయిన్‌వాసుల గుండెల్లో ధైర్యం నింపినట్లయింది. తొలినాళ్లనుంచి పెద్దన్నగా ఉక్రెయిన్‌కు అండనిచ్చిన అమెరికా మరింతగా సాయం చేసేందుకు ముందుకువచ్చినమాట నిజమే.అయితే ఏడాది కాలంగా భారీ విధ్వంసం జరిగినా, ఇరువైపులా చెప్పలేనంతగా నష్టం జరిగినా రష్యా తన యుద్ధం విరమణ ప్రక్రియను ప్రారంభించలేదు సరికదా రాజధానిని కైవసం చేసుకునేందుకు శతవిధాలా కృషిచేస్తోంది. ఇప్పటికే అమెరికా తన ఆంక్షలను కొనసాగిస్తోంది. మరోవైపునుంచి ఐరోపాకూటమి దేశాలుసైతం పదోవిడత ఆంక్షలను ప్రకటించాయి. ఎగుమతులపై ఆంక్షలు విధించాయి. యుద్ధానికి మద్దతిచ్చే సంస్థలపై పరిమితులు, కఠిన ఆంక్షలు విధించాయి. రష్యా వినియోగించే డ్రోన్లను సరఫరాచేసే దేశాలపైనా ఈ ఆంక్షలు వర్తిస్తాయని ఈయూ ప్రకటించింది. ఈ ఆంక్షలు ఈసారి యుధానికి అవసరమైన ఆర్థికవనరులు అందించే వ్యవస్థలపై ప్రభావం చూపేవిధంగా ఉన్నాయి. రష్యాకు మద్దతుగా వ్యవహరించే పారిశ్రామికవేత్తలుకానీ, వ్యవస్థలుకానీ, సంస్థలు అన్నింటినీ బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడం ఈ పదోవిడత ఆంక్షల జాబితాలోచేర్చారు. అయినాసరే రష్యా అధినేత వెనక్కి తగ్గుతున్న దాఖలాలు లేవు. హత్యకేసుల్లో శిక్షలుపడిన వారినిసైతం విడుదలచేసి వారిని ఉక్రెయిన్‌లో యుద్ధానికి రష్యా పంపించింది. ఇంధన ఆహారధరలపై ఈ యుద్ధం ప్రభావం పడింది. ఆహారభద్రతకు ఎంతో ముప్పు వాటిల్లింది. కేవలం ప్రాదేశిక విస్తరణకోసమే వ్లాదిమిర్ పుతిన్ ఈ దండయాత్రచేస్తున్నారా? లేక పాత సమైక్య సోషలిస్టు రష్యా పునరుద్ధరణకే ఈ కసరత్తులా అన్నది ఇపుడు అంతుబట్టడంలేదు. వచ్చేఏడాదే రష్యాలో అధ్యక్ష ఎన్నికలు ఉన్నాయి. తనపట్టు నిరూపించుకునేందుకు రష్యాలో శాశ్వత అధ్యక్షునిగా కొనసాగేందుకు వీలుగా అక్కడి రాజ్యాంగ సవరణలకు సైతం పుతిన్ తీవ్రస్థాయి కసరత్తులుచేస్తున్నారు. అందువల్లనే ఉక్రెయిన్‌పై దండయాత్ర పొరపాటన్న ఏకోశానా కూడా అంగీకరించడం లేదు. పాశ్చాత్యదేశాల వైఖరే ఈ యుద్ధానికి కారణమని, నాటో కూటమి దేశాలు కూడా ఉక్రెయిన్‌కు ఏకపక్షంగా మద్దతిచ్చాయని, రష్యాను ఏకాకిని చేయడం ఎప్పటికీ ఎవ్వరికీ సాధ్యం కాదని ఇటీవలి తన ప్రసంగంలో తేల్చిచెప్పిన పుతిన్‌నోట యుద్ధాన్ని ముగిస్తామన్న మాట మాత్రం రాలేదు. వీటిపై పాశ్చాత్యదేశాలుసైతం పుతిన్‌పై మండిపడుతున్నాయి. చిన్నదేశం ఉక్రెయిన్‌పై దండయాత్రను ఏడాదిగా కొనసాగిస్తూ గతంలోని అన్ని ఒప్పందాలను ఉల్లంఘించారని చెపుతున్నాయి. కామన్వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ ఏర్పాటుపై ఒప్పందం, రష్యా ఉక్రెయిన్‌లమధ్య ద్వైపాక్షిక ఒప్పందం వంటివి ఇప్పటికే ఉల్లంఘించారన్నది పాశ్చాత్యదేశాల వాదన. రెండుదేశాల మధ్య సరిహద్దు ఒప్పందం, యుఎన్‌చార్టర్ 1975 నాటి హెల్సింకీ చట్టం, బుడాపెస్ట్ ఒడంబడిక ఇలా చెపుతూపోతే అనేక ఒప్పందాలను ఉల్లంఘించారని జెలెన్‌స్కీ మిత్రదేశాలు చెప్పుకొస్తున్నాయి. అయితే నాటోకూటమిని తూర్పువైపు విస్తరించకుండా జరిగిన ఒప్పందాన్ని కూడా ఈ దేశాలు ఉల్లంఘించాయని రష్యా ఆరోపణగా ఉంది. రష్యా వైఖరి ఇదేవిధంగా కొనసాగితే నాటో దేశాలు, అగ్రరాజ్యాలు మరింతగా ఆయుధచేయూతనిస్తాయి?ఫలితంగా యుద్ధం మరింత ఉద్రిక్తతలకు దారితీస్తుంది.రష్యా అక్కడితో ఆగుతుందా ఈ యుద్ధకాండకు ముగింపు ఏమిటి అన్న ప్రశ్నలకు సమీపభవిష్యత్తులో సమాధానంలేదు. వాగ్నార్ వంటిప్రైవేటు సైన్యం ప్రాబల్యం ఇపుడు అత్యధికంగా ఉంది. ఒక్క సైనిక ప్రతిఘటనతో తప్ప మరే ఇతర మార్గాల్లోను పుతిన్‌ను ఈ పరిస్థితుల్లో నిలువరించడం సాధ్యం కాదని తెలుస్తోంది.మరో ప్రపంచ యుద్ధానికి దారితీయకుండా ఇప్పటికైనా ప్రపంచదేశాలు యుద్ధ విరమణదిశగా తీవ్రస్థాయి ప్రయత్నాలు జరగాలి. యుద్ధం జరిగిన ఏడాదికాలంలో భారీ ఎత్తున జరిగిన ఆస్తి, ప్రాణనష్టం చెప్పనలవికాకుండా ఉంది. ఈపరిస్థితుల్లో ఉక్రెయిన్ పునర్వవస్థీకరణ జరగాలంటే కనీసం రెండులక్షలకోట్ల డాలర్లు అయినా అవసరమవుతాయని ఇప్పటికే అగ్రరాజ్యాలు అంచనా వేసాయి. యుద్ధం ప్రపంచ శాంతికి భంగం వాటిల్లే దశకు చేరకుండా ఇప్పటినుంచే విరమణ ప్రయత్నాలు ప్రారంభించకపోతే పుతిన్ రానున్న కాలంలో మరింత నియంతగా చెలరేగిపోయే ప్రమాదం లేకపోలేదు.

బలహీనమైన మనస్సు ఎప్పుడూ మాట్లాడాలని ఉబలాటపడితే, దృఢమైన మనస్సు మాత్రం మౌనాన్ని కోరుకుంటుంది.



చెస్టర్ ఫీల్డ్

మనిషి మనసులో ఉత్సాహం అణగారితే, ప్రపంచంలో దాన్ని మించిన పేదరికం లేదు.



హెచ్.డబ్ల్యు. ఆర్నాల్డ్

# మానవ హక్కులను మంటగలుపుతున్న కస్టడీ మరణాలు!

*నేరమెంత తీవ్రమైనా, నేరస్తులను అరెస్ట్‌చేసి విచారణ, తగుశిక్ష నిర్ధారణ కోసం న్యాయస్థానంలో ప్రవేశపెట్టడంవరకే పోలీసుల బాధ్యత తప్పశిక్షించే హక్కువారికిలేదు. నేరాభియోగంతో అనుమానితులు లాకప్‌లో ఉన్నప్పుడు వారి వివరాలను స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి.యస్.ఆర్ రూపంలో ఉన్నతాధికారులకు తెలియచేయాలి. నేర విచారణ, పరిశోధనలో భాగంగా నేరాభియోగం మోపబడిన వ్యక్తులపై థర్డ్‌డిగ్రీని ఉపయోగించే హక్కు,అధికారం పోలీసుశాఖ కు లేదు. నిజానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తోడ్పాటుతో కృత్రిమ మేధస్సుని ఉపయోగిస్తూ నేరవిచారణ చేయడంద్వారా నేరస్తులను భౌతికంగా ఏమాత్రం నొప్పించకుండానే వారి నేరాన్ని తేటతెల్లంచేయవచ్చు.*



నీలం సంపత్

జాతిపిత మహాత్మాగాంధీ మాటల్లో మన ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే యజమానులు, ప్రభుత్వాధికారులెవరైనా వారికి సేవకులే.ప్రజలకు శాంతియుత జీవనాన్ని కొనసాగించేహక్కు రాజ్యాంగంలోని 21వ అధికరణ కానుకగా ఇచ్చిన వైనం బహిరంగ రహస్యమే. దేశంలోఅంతర్గత శత్రువుల బారి నుండి ప్రజలను కాపాడే దుర్భేద్యమైన రక్షణ కవచంగా వ్యవహరించాల్సిన పోలీసు శాఖే కంచే చేను మేస్తున్న చందంగా ప్రజల ప్రాణాలను కబళిస్తుందనే ఆరోపణలు వెల్లువెత్తుతుండడం ఆ శాఖ పనితీరుపైనే కాదు పౌరహక్కుల పరిరక్షణ పట్ల ప్రభుత్వాల చిత్తశుద్ధిపై మాయని మచ్చగా అభివర్ణించక తప్పదని బుద్ధిజీవులనుకుంటున్నారు.ఈ నేపథ్యంలో మరియమ్మ కన్నా ముందు కస్టడీ హత్యలు జరగలేదనీ, ఖదీర్‌ఖాన్ తర్వాత కస్టడీ హత్యలు ఇక జరగవని చెప్పడం సాధ్యం కాదేమో. నిజానికి రాజ్యాంగ నిబంధనల ప్రకారం సంఘ విద్రోహశక్తుల బారి నుండి ప్రజల ప్రాణాలను కాపాడాల్సింది పోలీసులే. కాగా వారి ఇల్లీగల్ కస్టడీలో రోజుకి నాలుగు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయనే ఓ స్వతంత్ర మానవ హక్కుల పరిరక్షణ సంస్థ చేసిన పరిశోధన ఆందోళన కలిగిస్తోంది. రికార్డులోలకి వచ్చేవి ఇన్నైతే, ప్రభుత్వం, పోలీసుల ఒత్తిళ్లతో రికార్డులలోకి రాకుండా జరుగుతున్నవి మరెన్నోనని ప్రజాస్వామ్యవాదులు ఆందోళన చెందుతున్నారు. ఓవైపు ఎంత ఘోర నేరం చేసినా మరణశిక్షను అమలు పరచరాదని ప్రపంచ వేదికలపై అనేక దేశాలు ఘోషిస్తుంటే అసలు నేర నిర్ధారణ కన్నా ముందే ఓ ముద్దాయి పోలీసుల ఇంటరాగేషన్‌లో ప్రాణాలు కోల్పోతుండటం వల్ల న్యాయమూర్తులే విస్తుపోతున్నారు. దీనికి ప్రధానమైన కారణం మన పోలీసులు ఇంకా ఆంగ్లేయుల పాలనలోనే పనిచేస్తున్నామనే భావనలో కొనసాగుతుండడమని న్యాయనిపుణులనుకుంటున్నారు. సమాజంలో ఏ నేరం జరిగినా సదరు నేరానికి పాల్పడిన వ్యక్తులను భారత శిక్షాస్మృతిననుసరించి అరెస్టు చేసి న్యాయస్థానంలో విచారణ కోసం ప్రవేశపెట్టాల్సిన బాధ్యత నిస్సందేహంగా పోలీసుశాఖదేనని చెప్పకతప్పదు. అయితే సదరు అరెస్టులకు ముందు సి.ఆర్.పి.సిలోని సెక్షన్ 41 ప్రకారం నేరారోపణ అభియోగం మోపబడిన వ్యక్తులకు నోటీసు ఇవ్వాలి. ఆ తర్వాత వారి కుటుంబ సభ్యులకు అరెస్టు విషయం తెలియచేసి వారి సంతకం తీసుకున్న తర్వాతే నేరారోపణ గల వ్యక్తులను సాక్షుల సమక్షంలో తమ కస్టడీలోకి తీసుకోవాలని క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్పష్టంగా చెబుతోంది. ఈ నిబంధన రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఏ పోలీసు స్టేషన్‌లోనూ అమలు జరగని నేపథ్యంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం అప్పుడెప్పుడో తాను జారీ చేసిన మార్గదర్శకాలను అమలు పరచడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని పోయినేడాది ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు, పోలీసులకు తాఖీదులిచ్చిన నేపథ్యంలోనే మనరాష్ట్ర పోలీసుశాఖ ఈ మధ్యకాలంలో సిఆర్‌పిసి సెక్షన్ 41 ప్రకారం నోటీసు ఇచ్చిన తర్వాతే నేరారోపణగల వ్యక్తులను అరెస్టు చేస్తున్న వైనం బహిరంగ రహస్యమే. అయితే కస్టడీలోకి తీసుకున్న సదరు వ్యక్తులను పోలీసు స్టేషన్‌లోకి తీసుకువచ్చిన తర్వాత నేర సంఘటనతోపాటు అందులో పాలుపంచుకున్న అభియోగం మోపబడిన వారి వివరాలను సిడిలో నమోదుచేసి ఉన్నతాధికారులకు సమాచారాన్ని చేరవేస్తూ రిమాండ్ రిపోర్టు తయారు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచాలి. సదరు అభియోగం మోపబడిన వ్యక్తులను న్యాయస్థానాల అనుమతి ద్వారానే పోలీసులు తమ కస్టడీలోకి తీసుకుని విచారించే హక్కును కలిగివుంటారు.అరెస్టులకు సంబంధించిన ఈ నేర న్యాయచట్టాల ప్రాథమిక నిబంధనలపట్ల ప్రజలకు అవగాహన కలిగించాల్సిన బాధ్యతహక్కుల సంఘాలతోపాటు బుద్ధి జీవులదేనని చెప్పకతప్పదు.వందల, వేల కోట్ల రూపాయల కుంభకోణాలతో



దేశ ఆర్థికవ్యవస్థ వెన్ను విరుస్తున్న వైట్‌కాలర్ నేరస్తులను అరెస్టు చేసే సందర్భంలో సి.ఆర్.పి.సిలోని సెక్షన్ 41 ప్రకారం నోటీస్ ఇవ్వాలనే నిబంధనను పాటిస్తుండడంతోపాటు పోలీసు కస్టడీలో మాత్రమే కాదు జ్యుడీషియల్ కస్టడీలో కూడా రాచమార్యాదలు పొందగలుగుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి భిన్నంగా సాధారణ నేరాలు చేస్తున్న అట్టడుగు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వ్యక్తులను అరెస్టు చేసేటప్పుడు ఈ నిబంధనను ససేమిరా పాటించకుండా ఏఅర్ధరాత్రో, అపరాత్రో ఇల్లీగల్‌గా తమ కస్టడీలోకి తీసుకుని థర్డ్‌డిగ్రీతో చిత్రహింసలకు గురిచేస్తూ కొన్ని సందర్భాల్లో నేరంచేయకున్నా,వారే నేరం చేసినట్లుగా కన్ఫెషన్ స్టేట్‌మెంట్ తీసుకోవడానికి పోలీసులు ప్రయత్నం చేస్తున్నారనే అభియోగాలు పెచ్చుమీరుతున్నాయి.అయితే పోలీసు కస్టడీలో ముద్దాయిల నేరాంగీకార ప్రకటన న్యాయస్థానాలలో చెల్లదనే సత్యం పోలీసులకు తెలిసికూడా వారెందుకు ఈప్రయత్నం చేస్తున్నారో అంతుపట్టడం లేదు.నిజానికి థర్డ్‌డిగ్రీ చట్ట విరుద్ధమైన అమానవీయ చర్యే. కాబట్టి దానికి పాల్పడుతున్న పోలీసులు శిక్షార్హులే. భారత శిక్షాస్మృతిప్రకారం నేరాన్నిబట్టి శిక్ష ఉంటుంది తప్ప నేరానికిపాల్పడిన వ్యక్తుల సాంఘిక,ఆర్థిక,అధికార స్థాయిని బట్టి కాదు.నేర విచారణలో భాగంగా పోలీసులు దీనిని ఉపయోగించడానికి కారణం రాజకీయ ఒత్తిళ్లో లేదా లంచాల ప్రేరణోకా వచ్చునే న్యాయవాదుల అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది. వివక్షతో తమ స్వార్థ ప్రయోజనాలకోసం ఒకరికి ఫేవర్ చేయాలనే దృక్పథంతో కిందిస్థాయి పోలీసులు అతిఉత్సాహంతో, ఉన్నత స్థాయి పోలీసు అధికారుల పర్యవేక్షణలోపంతో కస్టోడియల్ హింస పెరుగుతోంది.పోలీసు కస్టడీలో ముద్దాయిలు మరణిస్తున్నక్రమంలో ప్రభుత్వం ఆత్మరక్షణలో భాగంగా తమపోలీసు ఉన్నతాధికారుల సపోర్ట్‌తో రికార్డులను తారుమారు చేస్తూ సాక్ష్యాలను ఏమారుస్తూ కస్టడీమరణాలలో పాలుపంచుకున్న పోలీసులను రక్షించేప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో ఈ తరహా ఆకృత్యాలు మళ్లీమళ్లీ జరుగుతున్నాయని మానవ హక్కుల పరిరక్షణ సంస్థలు ఆరోపిస్తుండడం గమనార్హం. కస్టడీలో నేరాభియోగం మోపబడిన ముద్దాయిలు ప్రాణాలను కోల్పోయినప్పుడుదానికి కారకులైనపోలీసులను కొంత కాలంపాటు సస్పెండ్ చేయడం లేదా మరోప్రాంతానికి బదిలీచేయడంతో ప్రభుత్వం చేతులు దులుపుకోవడం,మరణించినవ్యక్తులకూ, వారి కుటుంబాలకు ఏరకమైన స్వాంతనను కలిగించదనే నిష్ఠుర సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. ఈ నేపథ్యంలో నిస్సహాయులైన బాధితులకు న్యాయంచేయడానికి సదరు అమానవీయ సంఘటనలపై సుమోటోగా విచారణకు ఆదేశించడం ప్రజాస్వామ్యవ్యవస్థలో శాసన, కార్య నిర్వాహకవ్యవస్థల పనితీరుని విశ్లేషించే రాజ్యాంగ బద్ధమైన బాధ్యతను త్రికరణశుద్ధిగా నిర్వర్తిస్తున్న న్యాయస్థానాలను ప్రజలు, ప్రజాస్వామికవాదులు అభినందించడం గమనార్హం.నేరం, శిక్షలకు సంబంధించిన ఇండియన్ పీనల్ కోడ్‌తోపాటు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్,ఎవిడెన్స్ యాక్ట్, ఇతర నేరన్యాయచట్టాలురాజ్యాంగ చట్టాలననుసరిస్తూ ఎలాంటి వివక్షకు తావులేకుండా నేర విచారణ జరిపి దోషులను శిక్షించాల్సిందే.కానీ ఆచరణలో నేరాన్ని బట్టి శిక్షకాకుండా నేరం చేసిన వారి సామాజిక, ఆర్థిక స్థాయిని బట్టి విచారణ సంస్థలు వివక్షాపూర్వకంగా విచారణ జరిపి శిక్షలు విధిస్తున్నాయనే ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వాలు తమ నిజాయితీని, నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడానికి రాష్ట్ర మానవ హక్కుల కమిషన్,జాతీయ మానవ హక్కుల కమిషన్‌లను స్థాపించి రాష్ట్రంలో దేశంలో మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న వైనం బహిరంగ రహస్యమే. వీటికితోడు అంతర్జాతీయ స్థాయిలో మానవ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా అకుంఠిత దీక్షతో పనిచేస్తున్న ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ లాంటిప్రపంచస్థాయి మానవ హక్కుల పరిరక్షణ స్వచ్ఛంద సేవాసంస్థలు సైతంకులవివక్ష దాడులు, పరువుహత్యలు,మూకదాడులు, ఇల్లీగల్ ఎన్‌కౌంటర్లు, లాకప్ హత్యలు లాంటి ఉదంతాలతో రాష్ట్రంలో,దేశంలో మానవహక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు సదరుదాడుల్లో ప్రాణాలు కోల్పోతున్న వారికి, వారికుటుంబ సభ్యులకు సముచిత న్యాయాన్ని కలిగించడానికి త్రికరణశుద్ధితో పాటుపడుతుండడం అభినందనీయమే. నేరమెంత తీవ్రమైనా, నేరస్తులను అరెస్ట్‌చేసి విచారణ, తగుశిక్ష నిర్ధారణ కోసం న్యాయస్థానంలో ప్రవేశపెట్టడంవరకే పోలీసుల బాధ్యత తప్పశిక్షించే హక్కువారికిలేదు. నేరాభియోగంతో అనుమానితులు లాకప్‌లో ఉన్నప్పుడు వారి వివరాలను స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి.యస్.ఆర్ రూపంలో ఉన్నతాధికారులకు తెలియచేయాలి. నేర విచారణ, పరిశోధనలో భాగంగా నేరాభియోగం మోపబడిన వ్యక్తులపై థర్డ్‌డిగ్రీని ఉపయోగించే హక్కు,అధికారం పోలీసుశాఖకు లేదు. నిజానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తోడ్పాటుతో కృత్రిమ మేధస్సుని ఉపయోగిస్తూ నేరవిచారణ చేయడంద్వారా నేరస్తులను భౌతికంగా ఏమాత్రం నొప్పించకుండానే వారి నేరాన్ని తేటతెల్లంచేయవచ్చు. నేరం చేసిన వారు ఎవరైనా శిక్షాస్మృతి ప్రకారంవారిని విచారించి శిక్షించాల్సిందే. అది పోలీసులకు సైతం వర్తిస్తుంది. అది జరగడం లేదు. కాబట్టే కస్టోడియల్ డెత్‌లు మళ్లీ మళ్లీ జరుగుతున్నాయి. అందులో బడుగు బలహీనవర్గాలకు చెందిన వ్యక్తులే బలిపశువులుగా మారుతున్నారు. ●

# పర్యావరణ పరిరక్షణ అవసరం

**డాక్టర్ ముచ్చుకోట సురేష్‌బాబు**

ప్రకృతిలో సహజంగా, కాలానుగుణంగా వచ్చిన మార్పుల వలన కొన్ని జాతులు అదృశ్యమై, మరికొన్ని కొత్త జాతులు ఆవిర్భవిస్తాయి. ప్రస్తుతం ప్రకృతిలో వస్తున్న మార్పులను తట్టుకోలేక ఎన్నో జీవజాతులు అంతరించిపోతున్నాయి. దీనికి ప్రధాన కారకుడు మానవుడు. విధ్వంసకరమైన అభివృద్ధి పేరిట మానవుడు చేస్తున్న చేష్టలు. మానవుడు జరిపే ప్రకృతి ప్రతికూల చేష్టల వలన యేటా కొన్నివందల జాతులు అంతరించిపోతున్నాయి. ప్రధానంగా భౌగోళిక, జీవావరణ మార్పుల వలన ఇప్పటివరకు ఐదుసార్లు జీవవైవిధ్యం చాలావరకు అంతరించిపోయింది. దాదాపు 350 సంవత్సరాల క్రితం ఐరోపా ఖండంలో మొదలైన పారిశ్రామిక విప్లవం ప్రపంచమంతా వ్యాపించి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడి తద్వారా మానవ జనాభా 18 రెట్లు పెరిగింది. సాంకేతిక పరిజ్ఞానంతో సగటు జీవన ప్రమాణాలు మెరుగుపడి మానవుడు అవసరాలు విపరీతంగా పెరిగాయి. పెరిగిన ఆ అవసరాల నిమిత్తం సహజ వనరులు మట్టి, నీరు,గాలి, జంతు, వృక్షజాతులను అస్థిరమైన పద్ధతిలో వినియోగించుకుని పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఈ మానవ చర్య అణు యుద్ధం కన్నా తీవ్రమైనదని శాస్త్రవేత్తల అభిప్రాయం. ఒక జాతి నిశిస్తే మనిషి దాన్ని తిరిగి సృష్టించలేడు. జీవవైవిధ్యం దెబ్బతింటే పర్యావరణానికే ముప్పు ఏర్పడుతుంది. జీవుల మధ్య ఆహార గొలుసు దెబ్బతిని ప్రాణులన్నింటికి ప్రమాదం వాటిల్లుతుంది. భూమిపై ఆహారపంటలు, ఫలాలు, ఔషధాలు ఇచ్చే 90 శాతం మొక్కలకు కీటకాలు,పక్షులు పరాగసంపర్క సహకారాలుగా ఉంటాయి.మొక్కలు నశిస్తే వాటిమీద ఆధారపడిన జంతువులు నశిస్తాయి.పక్షులు నశిస్తే మొక్కలు పెరగడం,పంటలు పండటం ఆగిపోతుంది. అంతిమంగా ఏ జీవికైనా ఆహారోత్పత్తి దెబ్బతిని మనుషల మనుగడకే ముప్పు వాటిల్లుతుంది. నాగరికత నేర్చిన మానవుడి విచక్షణారాహిత్యం వల్ల ఈ జీవవైవిధ్యం ప్రమాదాన్ని కొని తెచ్చుకుంటున్నది. యేటా కీటకాల్లో 2.5శాతం క్షీణత కలుగుతున్నది. ఫలితంగా అనేక చోట్ల పంటల దిగుబడి తగ్గుతున్నదని అధ్యయనాలు తెలియచేస్తున్నాయి.పర్యావరణ సమతుల్యత అంటే ప్రకృతి వనరులే కాకుండా, అమూల్యమైన జంతుజాలాన్ని కాపాడుకోవడం. ప్రపంచంలో 2.3 శాతం భూభాగంలో 12 శాతం జీవవైవిధ్య జాతులకు నిలయంగా ఉన్న భారత్‌లో కూడా ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. 60 శాతం ఉభయచరాలు, 47 శాతం సరీసృపాలు ప్రమాదపుటంచుకు చేరుకున్నాయి. కొన్ని జీవరాసులు నశించినా వాటి ప్రభావం అన్ని జీవుల మీద పడుతుంది. దాంతో పర్యావరణం దెబ్బతిని ఆ దుష్ఫలితం మనుషుల మీద పడుతుంది. ఏ దేశంలోనైతే జీవ వైవిధ్యం కాపాడబడుతుందో ఆ దేశంసమృద్ధిగా ఉంటుంది. జీవవైవిధ్యం దెబ్బతినడానికి ప్రధానకారణం అడవులపై మనిషి దృష్టిపడటమే.అడవుల్లో అణువిద్యుత్ కేంద్రాలు, ఖనిజాల తవ్వకం జరగడం వల్ల జంతుజాలం కనుమరుగవుతున్నది. ప్రతి జీవికి జీవించే హక్కున్నది.కానీ ఇష్టానుసారంగా ప్లాస్టిక్‌వాడకం, వ్యవసాయ ఉత్పత్తులకోసం యంత్రాలవాడకం, శిలాజ ఇంధనాలను మండించడం, గనులతవ్వకం, కర్బన ఉద్గారాలు జీవవైవిధ్య విధ్వంసానికి ప్రధాన కారణాలు. ప్రపంచ జనాభా విపరీతంగా పెరుగుతున్నది. మనిషి మనుగడకు కీలకమైన జీవవైవిధ్యానికి ప్రమాదం పొంచి ఉంది. ●

# వివాదాస్పద వ్యాఖ్యలు ఏ పార్టీకి లాభం?

**శ్రీనివాస్ గుండోజు**

రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్ష పీఠం అధిష్ఠించిన తరువాత జరిగిన ప్రతి ఉపఎన్నికలలో కాంగ్రెస్ ఘోర పరాభావాన్ని చవిచూస్తూ వచ్చింది. ఈ పరాభవాలకు కేవలం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మాత్రమే తప్పుపట్టాల్సిన అవసరం లేదు. రేవంత్ పెద్దరికాన్ని అంగీకరించలేని పార్టీలోని ఒక సెక్షన్ నాయకులు, సీనియర్లే కాంగ్రెస్ పార్టీకి ఉప ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాభవాలకు అత్యధిక కారకులు అనేదివాస్తవం. ఇక కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన మునుగోడు కాంగ్రెస్ స్థానాన్ని దక్కించుకోకపోగా కనీస డిపాజిట్ దక్కించుకోడానికి సైతం పోరాడవలసి రావడంతో తెలంగాణలో ఇక కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ కాపాడలేరనే అభిప్రాయాలు ప్రజల్లో, విశ్లేషకుల్లో వెల్లువెత్తాయి. అందుకు తగినట్టుగానే ఆ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర సైతం తెలంగాణలో పెద్దగా ప్రభావాన్ని చూపలేదు. ఇక భారత రాష్ట్ర సమితి (బిఆర్‌ఎస్), బిజెపిల మధ్య చోటు చేసుకుంటున్న పరస్పర తిట్ల దంకడంతో రాష్ట్రంలో మీడియా అటెన్షన్‌ను ఇరు పార్టీలు పొందుతూ ప్రధాన వార్తల్లో కాంగ్రెస్ నాయకులకు కనీస చోటు దక్కకుండా వ్యూహాత్మక గేమ్‌ప్లాన్ ద్వారా ముందుకు సాగుతున్నట్టు గత రెండు,మూడు సంవత్సరాల రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. ఈ గేమ్‌ప్లాన్‌తో రాష్ట్రంలో రెండో స్థానంలోఉండాల్సిన కాంగ్రెస్‌ను మూడోస్థానానికి పరిమితంచేసేలా రెండు పార్టీలు పావులు కదుపుతూ గత రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో జరిగిన ఉపఎన్నికల్లో బిజెపిని రెండోస్థానంలో నిలిచేలా, కాంగ్రెస్‌ను మూడోస్థానానికి పరిమితం చేసేలా పరిస్థితులనుమార్చగలిగారని భావించవచ్చు.ఈ వ్యూహాత్మక ఎత్తుగడలతో రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం, ప్రధాన ప్రతిపక్షం కేవలం బిజెపి మాత్రమే అనే అభిప్రాయాలను ప్రజల్లో కలిగించేలా పరిస్థితులు తయారయ్యాయి. రాష్ట్రస్థాయి నుండి జిల్లాలస్థాయి వరకు బిజెపి, బిఆర్‌ఎస్ నాయకులు ప్రతిరోజు ఏదో ఒక సందర్భంలో పరస్పర విమర్శలు,తిట్లదండకాలతో జిల్లా,రాష్ట్రవార్తల్లో నిలవడం, కాంగ్రెస్ పార్టీనాయకుల వ్యాఖ్యలకు బిఆర్‌ఎస్ నాయకులు పెద్దగా పట్టించుకోకపోవడంతో మీడియాస్పేస్ కేవలం బిఆర్‌ఎస్, బిజెపిలకే దక్కడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ దాదాపు కనుమరుగయిందనే అభిప్రాయాలు ప్రజల్లో ఏర్పడుతూ వచ్చాయి. అయితే ఈ మధ్యే టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ప్రారంభించిన 'హాత్ సే హాత్ జోడో యాత్ర'కు ప్రజల్లో మంచిస్పందన లభిస్తోంది. ఈ యాత్ర ద్వారా రేవంత్ ప్రజల్లోకి చొచ్చుకుపోయి,అటు ప్రజాసమస్యలను ఓపికతో వింటూనే ఇదివరకటిలా కేవలం కెసిఆర్ అండ్ ఫ్యామిలీని టార్గెట్ చేసి విమర్శలను గుప్పించడమేకాకుండా బిఆర్‌ఎస్ ప్రభుత్వంతో పాటు నియోజకవర్గ స్థాయిలోని ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రుల అక్రమాలను ఎత్తిచూపుతూ అధికార ప్రభుత్వాన్ని, వారి ఎమ్మెల్యేలను, ఎంపిలను, మంత్రులను ఇరకాటంలో పెట్టేలా పదునైన విమర్శలుచేస్తూ ముందుకు సాగుతుండడంతో భారత రాష్ట్రసమితి నేతలు రేవంత్ వ్యాఖ్యలపై స్పందించక తప్పనిసరి పరిస్థితి నెలకొనిఉంది.దీనితో జిల్లా, నియోజకవర్గస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రస్తుతం రేవంత్ రెడ్డి చేపట్టిన 'హాత్ సే హాత్ జోడో' యాత్రకు మీడియా స్పేస్ అధికంగా దక్కుతోంది. ఈపరిస్థితులను రేవంత్ తనకు అనుకూలంగా మలచుకుంటూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యేలను, ఎంపిలను మంత్రులను టార్గెట్ చేసుకుంటూ పదునైన విమర్శలతో ముందుకుసాగితే బిఆర్‌ఎస్,కాంగ్రెస్ మధ్య చోటు చేసుకునే విమర్శలు ప్రతివిమర్శలు, తిట్ల దండకాలకు సంబంధించిన వార్తలకు ప్రధాన దినపత్రికలు, ఛానెళ్లలో, సోషల్ మీడియా వేదికల్లో అత్యధిక స్థానం దక్కే అవకాశాలు ఉంటాయి. తద్వారా బూత్‌స్థాయిలో నైరాశ్యంలో ఉన్న కాంగ్రెస్ కేడర్‌లో నూతనోత్తేజం మొలకెత్తి ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ శ్రేణులు చురుకుగా పాల్గొనేలా పరిస్థితులు తయారవ్వొచ్చు. మొత్తం మీద రేవంత్ చేపట్టిన 'హాత్ సే హాత్ జోడో' యాత్ర తెలంగాణలో కాంగ్రెస్‌కు పునరుజ్జీవం పోస్తుందా? బిజెపి బిఆర్‌ఎస్‌ల గేమ్ ప్లాన్‌ను మార్చేసి అధికార బిఆర్‌ఎస్ పార్టీకి తామే అసలైన ప్రత్యామ్నాయమని ప్రజల్లో అభిప్రాయం కలిగేలా చేస్తుందా? అనే ప్రశ్నలను రేకెత్తిస్తోంది. అయితే ఓ పక్క రేవంత్ తన యాత్రతో రాష్ట్రంలో పార్టీకి జీవం పోస్తూ ముందుకు సాగాలనే పట్టుదలతో యాత్ర కొనసాగిస్తోంటే మరో పక్క పార్టీలోని సీనియర్‌నాయకులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాత్రం రేవంత్ యాత్రద్వారా పార్టీకి లభించే క్రెడిట్‌ను జీర్ణించుకోలేని స్థితిలోకి వెళ్లిపోయినట్టు ఆయన ఇటీవలే చేసిన వ్యాఖ్యలను గమనిస్తే ఇట్టే అర్థమవుతుంది. ఓపక్క రేవంత్ తన యాత్రలో బిఆర్‌ఎస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులపై తనదైన శైలిలో తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తూ కాంగ్రెస్ పార్టీ బిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయశక్తి అని ప్రజల్లో అభిప్రాయాలను కల్పించేలా కృషిచేస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బిఆర్‌ఎస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలున్నాయని కోమటిరెడ్డి వ్యాఖ్యలు చేయడం, అందుకు అనుగుణంగా కెసిఆర్ వ్యూహాత్మకంగా రేవంత్ ప్రభావానికి చెక్ పెట్టేలా శాసనసభలో మోడీని విమర్శిస్తూ కాంగ్రెస్‌పై అనుకూల వ్యాఖ్యలు చేయడంతో బిఆర్‌ఎస్‌పై పదునైన విమర్శలు చేస్తూ ముందుకెళ్తున్న రేవంత్ యాత్ర శ్రమబూడిదలో పోసిన పన్నీరులా మారిపోయేలా పరిస్థితులు తయారయ్యాయి. ఎందుకంటే బిఆర్ ఎస్, కాంగ్రెస్‌లు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశాలున్నా యని కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలకు తోడు కెసిఆర్ కాంగ్రెస్‌పై అనుకూల వ్యాఖ్యలను ప్రజలు సీరియస్‌గా తీసుకుంటే అప్పుడు ప్రజల్లోని బిఆర్‌ఎస్ వ్యతిరేకులు కాంగ్రెస్‌కు ఓటువేసే అవకాశాలు సన్నగిల్లే అవకాశాలుంటాయి. అప్పుడు ఎలాగూ బిఆర్‌ఎస్, కాంగ్రెస్ కలిసి ఒకేప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయేమో అనుకున్న ప్పుడు రేవంత్ బిఆర్‌ఎస్‌పై చేసే విమర్శలకు ప్రజల్లో విలువ ఉండని పరిస్థితి నెలకొని ఉంటుంది. తదనుగుణంగా ప్రజలు కాంగ్రెస్‌ను బిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయశక్తిగా చూడలేదు. అప్పుడు పరిస్థితులు బిజెపికి అనుకూలంగా మారిపోయి తెలంగాణలో బిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయ శక్తి ఒక్క బిజెపి మాత్రమేననే భావన ప్రజల్లో కలిగేలా పరిస్థితులు తయారవచ్చు. మొత్తం మీద రేవంత్ యాత్ర ప్రభావాన్ని ప్రజల్లో తగ్గించడానికి కోమటిరెడ్డి, కెసిఆర్ కలిసి పన్నిన వ్యూహమా? ఇప్పటికైనా పార్టీలో రేవంత్ పెద్దరికాన్ని అంగీకరించలేని కొందరు నాయ కులు, సీనియర్లు వారితీరును మార్చుకొని బేషజాలకు తావివ్వకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రేవంత్‌తో కలిసి అడుగేస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతోకొంత అవకాశాలను పొందవచ్చు. అధికారంలోకి రాలేక పోయినా తెలంగాణలో తమ స్థానాన్ని బిజెపికి అప్పచెప్పకుండా జాగ్రత్తపడి ప్రధాన ప్రతిపక్ష హోదాను నిలుపుకోవచ్చు. ●

# ప్రజావాక్కు



### పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

దేశం స్వచ్ఛభారత్‌వైపు ముందుకు సాగుతూ ఉంది. కాబట్టి ప్రజలు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ముఖ్యంగా గ్రామ స్థాయి నుండి నగరస్థాయి వరకుప్రజలు పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతను ఇవ్వాలి. పారిశుధ్య కార్మికులతోపాటు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అలాగే బహిరంగ ప్రదేశాలైన బస్టాండ్, రైల్వేస్టేషన్, పార్కులు, సినిమాహాళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.అలాగే నగర పాలక సంస్థ వారు నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలి. నగరంలో ఆవులు,గేదెలు,గాడిదలు, గుర్రాలు, కుక్కలు లాంటి జంతువులు నగరరోడ్లపై వెళ్లడం నిషేధించాలి.అలాంటి జంతువుల వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం జరుగుతుంది. అలాగే ఆ జంతువులు మొక్కలను నాశనం చేస్తాయి. కావున ప్రజలు, అధికారులు పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి.

-డి.చాంద్ బాషా, కర్నూలు

### పోలీసుల వైఫల్యంపై విచారణ జరగాలి!

రాష్ట్రంలో నాలుగు సంవత్సరాల క్రితం ఎంతో సంచలనం సృష్టించిన వివేకానంద రెడ్డి హత్యపై ఇప్పుడిప్పుడే వాస్తవాలు బయటకు వస్తున్నాయి. అయితే హత్య జరిగిన నాటి నుంచి సి.బి.ఐ దర్యాప్తు పక్క రాష్ట్రానికి తరలించిన రోజువరకు రాష్ట్ర పోలీసు యంత్రాంగంపాత్రపూర్తిగా లోపభూయిష్టంగా, అనుమానాస్పదంగా ఉంది.దీనిపైకూడా లోతైన విచారణ జరగాలి. రాష్ట్ర పోలీసులు హత్యజరిగిన నాటి నుంచి ఏ దశలోనూ చట్టబద్ధంగాక్రియాశీలకంగా దర్యాప్తుకొసాగించలేదు. పైగా సి.బి.ఐ దర్యాప్తునకు సహకరించకపోగా అనేక రకాలుగా అడ్డంకులు సృష్టించారు. నేరస్తులను పట్టుకోవడానికి భిన్నంగా వారిని రక్షించడానికి కుట్రపూరితంగా వ్యవహరించారని సామాన్యుడికి సైతం అనుమానాలు కలుగుతున్నాయి. పోలీసులపై రాజకీయ పరమైన ఒత్తిళ్లు ఉన్నాయన్న అనుమానాలు నివృత్తికావాలి. కేంద్ర నేర దర్యాప్తు సంస్థ సి.బి.ఐ వీటిపై కూడా విచారణ జరగాలి. అప్పుడే వ్యవస్థలపై, వ్యవస్థల పనితీరుపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రజలను బికారులుగా మారుస్తున్న కేంద్రం

ప్రజలకు రోజూ అవసరపడే వస్తువుల ధరలను పెంచుతూ వారిని నిలువు దోపిడీ చేస్తున్నది కేంద్రప్రభుత్వం. నోట్ల రద్దు, జిఎస్టీ నిర్ణయాలు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టయింది. యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాల మాట దేవుడెరుగు చేస్తున్న ఉద్యోగాలకే భరోసా లేకుండాపోయింది.

-మిథునం, హైదరాబాద్

### రహదారి ప్రమాదాలను అరికట్టాలి

రహదారి ప్రమాదాలలో మనదేశం ప్రపంచవ్యాప్తంగా 13వ స్థానంలో నిలిచి బోలెడంత అప్రతిష్ట మూటగట్టుకుంటోంది. ట్రాఫిక్ విపరీతంగా పెరుగుతున్నప్పటికీ, రోజూ కొత్త వాహనాలు కూడా అదనంగా రోడ్లపైకి చేరి ట్రాఫిక్ కిక్కిరిసిపోతున్నా రోడ్ల నిర్మాణం, నిర్వహణలో మాత్రం ఏం మార్పు ఉండటం లేదు. రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా,ఇటలీ, బ్రిటన్,ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలు ఎన్నో విస్తృత పరిశోధనలను చేపట్టి రహదారుల నిర్మాణంలో కొత్త పోకడలను అనుసరిస్తుంటే మనదేశంలో మాత్రం పాతచింతకాయ పచ్చడి పద్ధతులనే పట్టుకొని వేళ్లాడుతున్నాం. ప్రస్తుతం ట్రాఫిక్ అవసరాలతోపాటు వచ్చే 20 సంవత్సరాలకు కావల్సిన వసతులు అనుగుణంగా నిర్మాణాలను చేపట్టాల్సి ఉండగా, మనదేశంలో రహదారుల నిర్మాణం ప్రస్తుత అవసరాలకు కూడా సరిపోకపోవడం దురదృష్టకరం. ప్రమాదాలలో తీవ్రంగా గాయపడిన వారికి కూడా అత్యవసర వైద్యం అందించడంలో ప్రభుత్వాలు వైఫల్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అంబులెన్స్‌లకు అనారోగ్యం?

రాష్ట్రవ్యాప్తంగా 108 అంబులెన్సులు మరమ్మత్తులకు నోచుకోక మూలనపడుతున్నాయి. ఉన్నకొద్దిపాటి అంబులెన్సులు సమయానికిరాక ఎంతోమంది పేదలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మహాప్రస్థానం అంబులెన్సులు అసలు పనిచేయడం లేదు. వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని చెప్పడంలో నిజంలేదు. క్షేత్రస్థాయిలో వైద్యసేవలు లోపభూయిష్టంగా ఉన్నాయి. బిల్లులు, వేతనాలు సకాలంలో చెల్లించకపోవడం సేవల్లో లోపానికి మూల కారణం. పరిస్థితి మెరుగుపడాలంటే ప్రభుత్వంవైద్యశాఖలో పెండింగ్‌బిల్లులను తక్షణమే చెల్లించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### గ్రామీణ వలసలను నిరోధించాలి

నానాటికి మన ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలపై శీతకన్ను వేస్తూ, చిన్నతరహా నీటిప్రాజెక్టులను సైతం సకాలంలో పూర్తి చేయకపోవడం, స్థానిక సంస్థల బకాయి నిధులు విడుదల చేయకపోవడం, ఉపాధి హామీ పని దినాలను తగ్గించడం వంటి కారణాలతో తాగునీరు, సాగునీరు, ఉపాధి సక్రమంగా లభించక, కరవు కాటకాలతో గ్రామీణ రైతులు, రైతు కూలీలు పట్టణబాటపట్టడం ఎక్కువైంది. ఈవారంలోనే ఒక్క కర్నూలు జిల్లా గ్రామాల నుండి పదివేల మంది బతుకు తెరువు కోసం పట్టణాలకు వలస వెళ్లారనే వార్తలు వెలువడ్డాయి.

-టి. సాంబశివరావు, నరసరావుపేట

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇ-సంజీవని యాప్‌తో పదికోట్ల మందికి లబ్ధి

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** కేంద్రవైద్యఆరోగ్యశాఖ ప్రవేశపెట్టిన ఈసంజీవని యాప్‌ద్వారా ఆన్‌లైన్‌మెడికల్ సంప్రదింపులు నేడు జోరుగా జరుగుతున్నాయని, ఈ వ్యవస్థతోనే భారత డిజిటల్ విప్లవం ఏస్థాయిలో ఉందో ప్రపంచానికి తెలిసిందన్నారు. సుమారుగా పదికోట్ల మంది ఈ ఈసంజీవని యాప్‌ద్వారా లబ్ధిపొందారని ఆయన అన్నారు. తన నెలవారీ మన్‌కీబాత్ ప్రచారంలో భాగంగా ఆదివారం ఆకాశవాణిలో ప్రసంగిస్తూ ఈ యాప్ సామాన్యమానవునికి జీవితపరిరక్షణ యాప్‌గా మారిపోయిందని, సామాన్య, మధ్యతరగతి ప్రజలు మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఎంతో మేలు చేస్తోందన్నారు. ఇటీవలే భారత్‌లోని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్(యుపిఐ)వ్యవస్థ సింగపూర్‌లోని పేనౌతో ఒప్పందంచేసుకోవడంద్వారా రెండుదేశాలమధ్య సులువుగా నగదు బదలీ చేసుకునే వెసులుబాటు కలిగిందని అన్నారు. ఈ విధానంతోనే భారత్‌లోని డిజిటల్ టెక్నాలజీలు ప్రపంచ దేశాలకు సైతం చేరువ అవుతున్నదని అన్నారు. అంతేకాకుండా డిజిటల్ విప్లవంతో ప్రజలకు సులభశైలి జీవన విధానం అలవడుతుందన్నారు. కరోనా సమయంలో కూడా ఈసంజీవని యాప్ ప్రజలకు ఒక వరంగా లభించిందని, బహుళప్రయోజనాలు కల్పించిందని అన్నారు. అలాగే దేశవ్యాప్తంగా అమలుచేస్తున్న స్వచ్ఛభారత్ కార్యాచరణ ఒక ప్రజా ఉద్యమంగా అమలవుతున్నదని అన్నారు. క్లీన్ ఇండియాకు మనవంతుగా మనం సాయం చేసినట్లయిందని అన్నారు. భారత సాంస్కృతిక వారసత్వాన్ని కూడా మనం పరిరక్షించుకుంటున్నామని చెప్పారు. భారత్‌లో తయారవుతున్న బొమ్మలకుసైతం మంచి డిమాండ్ వస్తోందని, ఇకపై దిగుమతులపై ఆధారపడనవసరం లేదన్నారు. భారత్‌లో తయారుచేస్తున్న బొమ్మలకు విదేశాల్లో మంచి డిమాండ్ లభిస్తోందని, అలాగే మన్‌కీబాత్‌లో వెల్లడించే అభిప్రాయాలు కూడా విస్తృతంగా వ్యాప్తి చెందుతున్నాయని, మరొకరికి అనుసరణీయంగా మారుతున్నాయన్నారు. భారతీయ క్రీడలకు సైతం విస్తృత ప్రాచుర్యం లభిస్తున్నదన్నారు. ప్రతి ఏటా అక్టోబరు 31వ తేదీని సర్దార్‌పటేల్ జయంతిని నిర్వహించుకుంటున్నామని, అదే రోజును సమైక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్న అంశాన్ని గుర్తుచేసారు. దేశభక్తి గీతాలు, రంగోలి వంటి పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ పోటీల్లోనే 700 జిల్లాలనుంచి ఐదులక్షలమందివరకూ పాలు పంచుకున్నారని మోడీ చెప్పారు. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార్‌ల వంటి అవార్డులుసైతం యువత గెలుచుకున్నారని మోడీ చెప్పారు. ఈ కళాకారులు అందరూ కూడా ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తారని, క్షేత్ర స్థాయి నుంచి కళలను విస్తృత ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు ఇలాంటి పోటీలు దోహదం చేస్తాయన్నారు. పటేల్ వర్ధంతి సందర్భంగా దేశభక్తి గీతాలపోటీలు, లాలిపాటలపై దేశవ్యాప్తంగా నిర్వహించిన పోటీల విజేతలను ప్రకటించారు. దేశభక్తి గీతాల పోటీలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టి.విజయ్‌దుర్గ విజేతగా నిలిచిందన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి స్ఫూర్తితో తెలుగులో ఆమె దేశభక్తి గీతం రచించిందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా పేరిణి ఒడిస్సీ నృత్య ప్రదర్శనలు నిర్వహించిన రాజ్‌కుమార్ నాయక్ ప్రతిభను ప్రధాని ప్రశంసించారు. పేరిణి రాజ్ కుమార్ పేరిట ప్రజలు ఆయన గురించి తెలుసుకుంటున్నారన్నారు. కాకతీయుల కాలంలో ఈ పేరిణి నాట్యం అత్యంత ప్రాచుర్యం పొందిందన్నారు. అలాగే ఒడిశాకు చెందిన కమలా మెహారానా బృందం ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి బుట్టలు, మొబైల్‌ఫోన్ స్టాండ్ల వంటి ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. ఈక్రమంలోనే ప్రధాని మోడీ దేశ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలి పారు. వోకల్ ఫర్ లోకల్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపు నిచ్చారు.



## సముద్రంలో మునిగిన ప్రయాణీకుల ఓడ
### 43 మంది మృతి, మరికొందరి ఆచూకీ గల్లంతు

**రోమ్, ఫిబ్రవరి 26:** శరణార్థులతో వెళుతున్న ఒక పడవ నదిలోని బండరాయికి గుద్దుకోవడంతో కనీసం 43 మంది చనిపోయినట్లు తేలింది. ఆదివారం దక్షిణ ఇటలీలో జరిగిన ఈ ప్రమాదంలో శరణార్థులు ఒక పెద్ద పడవలో బయలుదేరి ఇతర ప్రాంతాలకు వెళుతున్నట్లు తెలిపారు. స్టెక్కాటో డి క్యూట్రో అనే నదీ తీరంలో ఉన్న రిసార్ట్‌వద్ద ఈసంఘటన జరిగింది. ఇటలీ పర్యాటక ప్రాంతంగా ఉన్న తూర్పుతీరంలోనికాలాబ్రియా ప్రాంతంలో ఇలా పడవ ప్రయాణాలు జరుగుతుంటాయి. ప్రస్తుతం 80 మంది సురక్షితంగా ఉన్నారు. నదీతీరంనుంచి బయలుదేరిన వెంటనే అక్కడే ఉన్న పెద్ద రాయికి కొట్టుకోవడంతో ప్రయాణీకుల పడవ పూర్తిగా దెబ్బతిన్నది. మొత్తం 120 మందిప్రయాణిస్తున్నారు. చనిపోయిన వారిలో చిన్నారులు, మహిళలుకూడా ఉన్నారు. జెట్‌స్కియింగ్ సాయంతో ఫైర్‌ఫైటర్లు ఆప్రాంతం మొత్తం గాలింపు జరుపుతున్నారు. 27 మంది మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకువచ్చాయని, మరికొందరు గల్లంతయ్యారని చెపుతున్నారు. శరణార్థులు అందరూ ఇరాన్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, సిరియా దేశాల నుంచి వచ్చినవారేనని ఇటలీ అధికారిక వార్తా సంస్థ ప్రకటించింది. ఇటలీప్రధాని జార్జియా మెలోని ప్రగాఢ సంతాపం ప్రకటించింది. సముద్రమార్గంలో అక్రమ వలసలను మరింత కఠినంగా కట్టడిచేస్తామని, ఇలా అక్రమ రవాణా వల్ల సముద్రంలో అనేకమంది చనిపోతున్నారని ఆయన అన్నారు. అక్టోబరులో పదవీ ప్రమాణంచేసిన తర్వాత వలసలపై కఠిన చర్యలు అమలుచేస్తోంది. సముద్ర మార్గంలో యూరోప్ చేరుకునేందుకు ఇటలీ కీలక కేంద్రంగా కొనసాగుతోంది. మధ్యధరా సముద్రం రూట్‌లో ఉన్న ఈమార్గం ప్రపంచంలోనే అత్యంతప్రమాదకరమైన మార్గంగా ఇప్పటికీ చెపుతుంటారు. అంతర్జాతీయ వలసలు, గల్లంతయిన వలసజీవుల ప్రాజెక్టుకింద వివరాలను పరికిస్తే 2014నుంచి ఇప్పటి వరకూ మధ్యధరా సముద్రంలో ఇప్పటివరకూ 20,333 మంది చనిపోవడం లేదా గల్లంతవడం సంభవించిందని గణాంకాలు చెపుతున్నాయి.

## ఉక్రెయిన్ యుద్ధంలో పెరిగిన నాటో జోక్యం
### రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్



**మాస్కో, ఫిబ్రవరి 26:** ఉక్రెయిన్ వివాదంలో నాటో సభ్యదేశాలు ఎక్కువగా జోక్యంచేసుకుంటున్నాయని, ఆదేశానికి ఆయుధాలను విరాళంగా ఇవ్వడం, నిధులు ఆయుధ సంపత్తిని సమకూరుస్తూ పాశ్చాత్యదేశాలు రష్యాను వేరుచేయాలనిచూస్తున్నాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఆరోపించారు. కోట్లాది డాలర్ల విలువైన ఆయుధాలను ఉక్రెయిన్‌కు ఆ దేశాలు పంపిస్తున్నాయని, వాస్తవానికిఇదే వారి ప్రత్యక్ష భాగస్వామ్యమని ఆయన ఆరోపించారు. దీన్ని బట్టిచూస్తే నాటోదేశాలు ఉక్రెయిన్‌రష్యా యుద్ధంలో రష్యాకు వ్యతిరేకంగా జోక్యంచేసుకుంటున్నాయన్నది తెలుస్తోందని క్రీవ్ ప్రాంతంలో జరిగిన యుద్ధ నేరాల్లో వారిప్రమేయం కూడా ఉందన్నారు. మాజీ సోవియట్‌యూనియన్, ప్రస్తుత రష్యన్ సమాఖ్యను విచ్ఛిన్నంచేసే ఏకైక లక్ష్యంతోపాశ్చాత్య దేశాలు పనిచేస్తున్నాయని పుతిన్ ధ్వజమెత్తారు. ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించి ఏడాది పూర్తి చేసిన సందర్భంగా ఒక దేశభక్తిపూరిత కార్యక్రమంలో ఆయన మాస్కోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగానే మాట్లాడుతూ కేవలం ఒక్క అమెరికా ఆధిపత్యాన్ని అనుగుణంగా మాత్రమే ఈ ప్రపంచంలోని పాశ్చాత్యదేశాలు వ్యవహరిస్తున్నాయని స్పష్టం అవుతున్నదన్నారు. వారి ఇష్టానికి అనుగుణంగానే ప్రపంచాన్ని మార్చుకోవాలన్న ఏకైక లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని, అయితే రష్యా మాత్రం తమ పరిస్థితులకు అనుగుణంగా కొనసాగుతుందని ఆత్మరక్షణ కోసం పోరాడుతుందని స్పష్టం చేసారు.



## బ్యాంకు ఎటిఎం గార్డుకాల్చివేత
### కాశ్మీరీ పండిట్ కావడంవల్లే మిలిటెంట్ల కాల్పులు

**శ్రీనగర్, ఫిబ్రవరి 26:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులు 40 ఏళ్ల కాశ్మీరీ పండిట్‌ను కాల్చి చంపారు. రాష్ట్రంలోని పుల్వామా జిల్లాలో స్థానిక మార్కెట్‌కు వెళుతుండగా పండిట్‌పై కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. 40ఏళ్ల సంజయ్‌శర్మ ఎటిఎం గార్డుగా పనిచేస్తున్నాడు. పాయింట్ బ్లాంక్ రేంజిలో ఆయనకు చాతిలో బుల్లెట్లు దూసుకుపోయాయి. దక్షిణ కాశ్మీర్‌లోని అచన్‌ప్రాంతంలోనే ఆదివార ఉదయం ఈ సంఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. వెనువెంటనే ఆతడిని ఆసుపత్రికి తరలించామని అయినా ఫలితం లేకపోయిందని తీవ్ర గాయాలతోనే మృతిచెందినట్లు తెలిపాడు. గ్రామంలో ఒక సాయుధ పోలీస్‌రక్షణను కూడా ఉంచినట్లు తెలిపారు. ఈ ప్రాంతం మొత్తం తమ అధీనంలోకి తీసుకున్నామని మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందన్నారు. బ్యాంకు ఎటిఎం వద్ద గార్డుగా పనిచేస్తున్న శర్మ మిలిటెంట్ కార్యకలాపాలవల్ల విధులకు హాజరుకావడంలేదు. కాశ్మీరీ పండిట్‌ను హత్యచేయడంపై రాజకీయ పార్టీలుకూడా తీవ్రంగా స్పందించాయి. అవివేకంతో చేసిన పనిగా చెపుతున్నాయి. అచన్‌లోని సంజయ్ పండిట్‌ను కాల్చివేసిన ఘటన కలిచి వేసిందని ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు మాజీ సిఎం ఒమర్ అబ్దుల్లా అన్నారు. మిలిటెంట్ చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. పిడిపి చీఫ్ మెహబూబా ముఫ్తీకూడా బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం పండిట్లను రక్షించలేకపోతోందని విమర్శించారు. కుట్రదారులపైనా ఆమె తీవ్రనిరసన తెలిపారు. రాజస్థాన్‌లో ఇద్దరు ముస్లింలను అతివాద ఉగ్రవాదులు కాల్చివేసారని, ఈరోజు మీరు హిందువును కాల్చివేసారని, వారికి మీకూ తేడా ఏముంటుందని మాజీ సిఎం ముఫ్తీ పేర్కొన్నారు. కాశ్మీర్‌లో మైనార్టీల జీవితాలను కేంద్ర ప్రభుత్వం ప్రమాదంలోకి నెట్టివేస్తోందన్నారు. మైనార్టీలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## పదోతరగతి విద్యార్థిని కోసం గ్రీన్ కారిడార్!
### కోల్‌కతాలో పరీక్షహాలుకు సమయానికి చేర్చిన అధికారి



**కోల్‌కతా, ఫిబ్రవరి 26:** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఓ పదో తరగతి విద్యార్థిని కోసం గ్రీన్‌కారిడార్ ఏర్పాటు చేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి..హౌరా వంతెన సమీపంలోని బిజీ రోడ్డుపై ఓ విద్యార్థిని పాఠశాల యూనిఫాంలో ఉంది. ఆమె ఏడుస్తూ సాయం చేయాల్సిందిగా అటుగా వెళ్తున్న వాహనదారులను కోరుతోంది. ఆమె బాధను పట్టించుకునేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఆ హృదయవిదారక దృశ్యం అక్కడే విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సౌవిక్ చక్రవర్తిని కదిలించింది. సమస్య ఏమిటని ఆ విద్యార్థినిని అడిగారు. తాను పదో తరగతి పరీక్ష రాయడానికి వెళ్లాలని, శ్యాం బజార్‌లోని ఆదర్శ్ శిక్షానికేతన్‌లోని పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి సాయం చేయాలని కోరింది. మీ ఇంట్లో నీకు తోడుగా ఎవరూ రాలేదా? అని సౌవిక్ ఆ బాలికను ప్రశ్నించారు. తన తాత చనిపోవడంతో కుటుంబసభ్యులందరూ అంత్యక్రియల్లో పాల్గొనడానికి వెళ్లారని తెలిపింది. దాంతో, స్పందించిన ఇన్‌స్పెక్టర్ వెంటనే ఆ విద్యార్థినిని తన అధికారిక వాహనంలో ఎక్కించుకున్నారు. పరీక్షా కేంద్రం వరకు గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేయాల్సిందిగా ట్రాఫిక్ కంట్రోల్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఉదయం 11..30 సమయానికల్లా విద్యార్థినిని పరీక్షా కేంద్రం వద్దకు తీసుకెళ్లారు. దాంతో, ఆ విద్యార్థిని సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకొని ఆరోజు రాయాల్సిన పరీక్ష రాసేసింది. శనివారం ఈ సంఘటన జరిగింది. దీనిపై సౌవిక్ స్పందిస్తూ..నా కూతురు 11వ తరగతి చదువుతోంది. అందుకే ఓ విద్యార్థిని పడేబాధ ఎలా ఉంటుందో అర్థం చేసుకున్నాను. నేను ఆమెను చూసి నప్పుడు 11.20. తక్షణమే స్పందించి 11..30 కల్లా ఆ విద్యార్థినిని పరీక్షా కేంద్రానికి చేర్చాను. ఆమెను అధికారిక వాహనంలో కాకుండా మరో వాహనంలో పంపించొచ్చు. కానీ, ఆమె సమయానికి పరీక్షహాలుకు చేరుకోలేకపోయేది. అందుకే కంట్రోల్‌రూంకు ఫోన్ చేసి గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేయాలని ఆదేశించాను. మేం బయలుదేరి వెళ్తున్న సమయంలో ఆ విద్యార్థిని చాలా ఆందోళనలో ఉంది. ధైర్యంగా ఉండమని భరోసా ఇస్తూ తీసుకెళ్లాను అని వివరించారు.

## పంజాబ్ పోలీస్ స్టేషన్‌పై ఖలిస్థానీ సానుభూతిపరుల దాడి ఘటన
# సమగ్ర నివేదిక కోరిన కేంద్ర హోంశాఖ



**అమృత్‌సర్, ఫిబ్రవరి 26:** పంజాబ్‌లోని అమృత్‌సర్ జిల్లా అజ్‌నాలా పోలీస్ స్టేషన్‌పై ఖలీస్థాన్ సానుభూతిపరులు ఇటీవల మూకదాడి చేసిన ఘటనపై విస్తృత నివేదిక ఇవ్వాలని పంజాబ్ పోలీసులను కేంద్ర హోంశాఖ ఆదేశించింది. దుబాయ్ నుంచి భారత్ తిరిగి వచ్చిన అమృత్‌పాల్‌సింగ్ విషయంలో కేంద్రం నిఘా ఏజెన్సీలను అప్రమత్తం చేసింది. ఇటీవల అమృత్‌పాల్ ఓ సందర్భంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపైనా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఖలీస్థాన్ ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రయత్నిస్తే ఇందిరాగాంధీకి పట్టిన గతే పడుతుందంటూ అమిత్‌షాను అమృత్‌పాల్ హెచ్చరించారు. పంజాబ్ పరిణామాలపై ఆ రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఇప్పటికే నివేదికలను సిద్ధం చేసి కేంద్ర హోంశాఖకు పంపినట్లు తెలుస్తోంది.


ఖలీస్థానీ సానుభూతిపరుడిగా పేరున్న అమృత్‌పాల్‌సింగ్ ప్రస్తుతంవారిస్ పంజాబ్‌ద్దే అధినేతగా వ్యవహరిస్తున్నారు. గురువారం అతని అనుచరులు ఏకంగా అజ్‌నాలా పోలీస్‌స్టేషన్‌పై మారణాయుధాలతో దాడికి తెగబడ్డారు. ఓ కిడ్నాప్ కేసులో అమృత్‌పాల్‌సహా 30మందిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆ కేసు నిందితుల్లో ఒకరైన తూఫాన్‌సింగ్‌ను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్‌ను నిరసిస్తూ అమృత్‌పాల్ అనుచరులు అజ్‌నాలా పోలీస్ కార్యాలయ సముదాయంలోకి తల్వార్లు, తుపాకులతో చొచ్చుకుపోయారు. అంతేగాక అక్కడికో అమృత్ సంచార్ అనే సిక్కుల కార్యక్రమం నిర్వహించేందుకు ఉపయోగించే గురుగ్రంథ్ సాహిబ్ ప్రతి ఉన్న వాహనాన్ని తమతో తీసుకువెళ్లడం ఉద్రిక్తతకు కారణమైంది. ఆ తర్వాత పోలీసులతో జరిగిన సంప్రదింపుల్లో తూఫాన్‌సింగ్ విడుదలకు హామీ తీసుకొని ఆందోళనను విరమించారు. 2022 ఫిబ్రవరిలోవారిస్ పంజాబ్‌ద్దే వ్యవస్థాపకుడు, నటుడు దీప్‌సిద్ధూ మరణించారు. ఆయన తదనంతరం ఆ సంస్థ నిర్వహణ బాధ్యతలను అమృత్‌పాల్ చేపట్టారు. ఆ సంస్థ ద్వారా మరోసారి పంజాబ్‌లో ఖలీస్థాన్ వేర్పాటు ఉద్యమానికి ఆజ్యం పోస్తున్నట్లుగా కేంద్ర, రాష్ట్ర ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి.

## గ్లోబల్ బయోఉత్పత్తి హబ్‌గా భారత్
### కేంద్ర మంత్రి డా.జితేంద్రసింగ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** భారత్ వచ్చే ఐదేళ్లలో గ్లోబల్ బయోమాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారుతున్నదని, ప్రపంచంలోని టాప్ ఐదు దేశాల్లో ఒకటిగా భారత్ మారుతుందని కేంద్ర బయోటెక్నాలజీశాఖ మంత్రి జితేంద్రసింగ్ పేర్కొన్నారు. బయోటెక్నాలజీ 37వ వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారత్ 2025 నాటికి గ్లోబల్ జీవ ఉత్పత్తుల తయారీహబ్‌గా మారుతుందని చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వంలో ఇందుకు సంబంధించిన సృజనాత్మక పరిశోధన వాతావరణాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధితోకూడిన స్టార్టప్‌లను ప్రోత్సహిస్తోందని, భారీ సంఖ్యలో ఉపాధి, సంపదను సృష్టించే కేంద్రాలుగా ఇకపై స్టార్టప్‌లు కొనసాగుతాయన్నారు. ఆధునిక శాస్త్రీయ విజ్ఞాన యుగంలో స్టార్టప్‌ల ఉనికి భారీగా పెరిగిందని, సమాన వాటా, సమానభాగస్వామ్యంతో పారిశ్రామిక రంగం వీటిద్వారా సుస్థిర అభివృద్ధితో ముందుకెళుతున్నాయన్నారు. ఆతకమనిర్భర్‌భారత్‌తో భారత్ వ్యాక్సిన్ వ్యూహం సఫలీకృతం అయిందని, ఫార్మారంగం, పరిశ్రమలు, విద్యా రంగం భాగస్వామ్యంతోకూడిన కొత్తశకానికి నాందిపలికిందన్నారు. భవిష్యత్తు సవాళ్లను కూడా ఎదుర్కొనేదిశగా ఈ వ్యూహం పనిచేస్తున్నదన్నారు. భారత్ బయో ఎకానమీ ఎనిమిదిరెట్లుపెరిగిందని, ప్రధాని మోడీ ముందుచూపువల్ల పది బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ ఆర్థికవ్యవస్థ 2022 నాటికి 80 బిలియన్ డాలర్లకు పెరిగిందన్నారు. బయోటెక్‌స్టార్టప్‌లు కూడా పెరిగాయన్నారు. ఎనిమిదేళ్లలో 52నుంచి ఇపుడు 5300 స్టార్టప్‌లకు పెరిగాయన్నారు. వీటిలో 1128 బయో టెక్ స్టార్టప్‌లు మరింత అభివృద్ధిపథంలో నడుస్తున్నాయన్నారు. స్వాస్థభారత్‌కు వ్యాక్సిన్ల వృద్ధిలో బయోటెక్నాలజీ విభాగం ఎంతో కీలకపాత్ర పోషించిందని భవిష్యత్తులో కూడా మరింతగా కృషి చేయగలదని మంత్రి ఆకాంక్షించారు.

## పాక్‌లో అత్యవసర ఔషధాల కొరత
### నిలిచిపోయిన శస్త్రచికిత్సలు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 26:** పాకిస్థాన్‌లో నెలకొన్న ఆర్థిక సంక్షోభం తాజాగా ఆరోగ్యరంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆర్థిక సంక్షోభం వల్ల అక్కడి వైద్య వ్యవస్థ కుప్పకూలే పరిస్థితి ఏర్పడింది. తాజాగా ఆ దేశ ఆస్పత్రుల్లో అత్యవసర ఔషధాల కొరత వేధిస్తోంది. ఫారెక్స్ నిల్వలు సరిపడా లేకపోవడంతో వైద్య సంస్థలు అత్యవసర ఔషధాలను దిగుమతి చేసుకోలేకపోతున్నాయి. స్థానిక ఔషధ కంపెనీలు ముడి సరుకుల కొరత ఏర్పడటంతో తమ ఉత్పత్తులను భారీగా తగ్గించాయి. మందులు, వైద్య పరికరాల కొరత కారణంగా వైద్యులు శస్త్ర చికిత్సలను నిలిపివేయాల్సిన దుస్థితి నెలకొంది.

పాక్ మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం..గుండె, క్యాన్సర్, కిడ్నీసహా కొన్ని సున్నితమైన శస్త్ర చికిత్సల కోసం ఆపరేషన్ థియేటర్లలో వినియోగించే మత్తు సంబంధిత ఔషధాల నిల్వలు రెండు వారాలకన్నా తక్కువే ఉన్నాయి. మరోవైపు తమ దిగుమతుల కోసం వాణిజ్య బ్యాంకులు కొత్తగా లెటర్స్ ఆఫ్ క్రెడిట్‌ను జారీ చేయడంలేదని ఔషధ తయారీదారులు వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితిని సరిదిద్దలేక ఆరోగ్య రంగాన్ని ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని ఔషధ కంపెనీలు నిందిస్తున్నాయి.

పాక్‌లో ఔషధాల తయారీకి అవసరమైన ముడి సరుకు కోసం 95 శాతంమేర భారత్,చైనాలాంటి దేశాల నుంచి వచ్చే దిగుమతులపైనే ఆధారపడుతోంది. ప్రస్తుతం బ్యాంకుల్లో డాలర్ల కొరత వల్ల చాలావరకు ఔషధాల తయారీదారులు దిగుమతి చేసుకున్న ముడి సరుకును కరాచీ నౌకాశ్రమం నుంచి డెలివరీ చేసుకోలేకపోతున్నారు. ఉత్పత్తి వ్యయం కూడా పెరిగిందని ఔషధ తయారీ సంస్థలు చెబుతున్నాయి. అందుకు కారణం ఇంధన ధరలు పెరగడం, రవాణా ఛార్జీలు పెరగడం, పాక్ రూపాయి విలువ క్షీణించడం కారణాలని ఆ సంస్థలు పేర్కొన్నాయి. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు విపత్తుగా మారకముందే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని పాక్ మెడికల్ అసోసియేషన్ ఇటీవలే విజ్ఞప్తి చేసింది. పాక్‌లోని పంజాబ్‌లో ఔషధ వ్యాపారులు మాట్లాడ్తూ..ప్రభుత్వ సర్వే బృందాలు కీలకమైన ఔషధాల కొరతను గుర్తించేందుకు క్షేత్రస్థాయి పర్యటనలు చేశాయన్నారు. ముఖ్యమైన ఔషధాలైన పనాడోల్, ఇన్సులిన్, బ్రూఫెన్, డిస్ప్రిన్, కాల్పోల్, టెగ్రల్, నిమెసులైడ్, హెపామెర్జ్, బస్కోపాన్, రివోట్రిల్, తదితర ఔషధాలు అందుబాటులో లేకపోవడం ఎక్కువ మందిపై ప్రభావం చూపుతున్నట్లు వారు పేర్కొన్నారు.

## జి 20 సదస్సు చర్చలను పక్కదారి పట్టించేందుకు
# పాశ్చాత్య దేశాలు విఫలయత్నం చేశాయి: రష్యా విమర్శ



**బెంగళూరు, ఫిబ్రవరి 26:** భారత్‌లో జరిగిన జి 20 ఆర్థిక మంత్రుల సమావేశంలో జరగాల్సిన చర్చలను పక్కదోవ పట్టించేందుకు పాశ్చాత్య దేశాలు ప్రయత్నించాయని రష్యా ఆరోపించింది. ఉక్రెయిన్ సంక్షోభంపై సదస్సు నుంచి సంయుక్త ప్రకటన చేయించేందుకు విఫలయత్నం చేశాయని విమర్శించింది.' జి 20 సదస్సును అస్థిరపరిచేందుకు పశ్చిమ దేశాలు సమిష్టిగా ప్రయత్నాలు కొనసాగిస్తుండటం బాధాకరం. ఈ క్రమంలో వారి అజెండాను వేదికపై రుద్దేందుకు యత్నిస్తున్నారు. ఇది కచ్చితంగా బెదిరింపే.. ఉక్రెయిన్ సంక్షోభంపై వారి కోణంలోనే సంయుక్త ప్రకటన ఉండేలా లాబీయింగ్, అల్టిమేటంల ద్వారా బెదిరింపులకు పాల్పడు తున్నారు. వీలైనంత త్వరగా ఈ వినాశకర విధానాన్ని వదిలిపెట్టాలి. బహుకేంద్ర ప్రపంచం లక్ష్యాలను గుర్తించాల్షి అని రష్యా విదేశాంగశాఖ పేర్కొంది. జి 20ని ఆర్థిక వేదికగానే ఉంచాలని, భద్రతకు సంబంధించిన అంశాలను ఈ వేదిక ద్వారా జరిగే చర్చల్లోకి తీసుకురావొద్దని రష్యా స్పష్టం చేసింది. ఉక్రెయిన్ సంక్షోభంపై సభ్యదేశాల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడంతో సంయుక్త ప్రకటన లేకుండానే బెంగళూర్‌లో శనివారం జరిగిన జి 20 ఆర్థిక మంత్రుల సదస్సు ముగిసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండించాలని సదస్సులో పలు దేశాలు అభిప్రాయపడ్డాయి. అందుకు తగ్గట్లు ప్రకటన కూడా రూపొందించాయి.అయితే, రష్యా,చైనాలు దానిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. మరోవైపు జి 20 సదస్సుకు ఆతిథ్య దేశంగా ఉన్న భారత్ కూడా ఉక్రెయిన్ అంశాన్ని ప్రస్తావించడానికి ఇది సరైన వేదిక కాదని అభిప్రాయపడింది.

## ప్రపంచదేశాల్లో 67.96 కోట్లకు పెరిగిన కరోనా కేసులు
### 68 లక్షలకు చేరువవుతున్న మరణాలు

**జెనీవా, ఫిబ్రవరి 26:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 67.96 కోట్లమందికి కరోనా సోకిన వారిలో 67.97 లక్షలమంది చనిపోయారు. మరో 40,546 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.61 కోట్లమందికి కరోనాసోకి మరో 20.16 లక్షలమంది చనిపోయారు. మరో 6468 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.09 లక్షలమందిచనిపోయారు. మరో 7754 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 11.97 కోట్లకుపైగా నమోదు కాగా మరో 31.19లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.42కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.36 లక్షల మంది చనిపోయారు. మరో 15,525మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.88 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.97కోట్ల మందికి పైగా కరోనా కేసులుంటే వారిలో 13.50లక్షలమంది చనిపోయారు. మరో 10,188మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 6.62కోట్లకుపైగా నమోదు కాగా మరో 4.11 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తు న్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,576 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,58,097మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతమవుతున్నారు. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,076 మందిచనిపోయారు. రికవరీలు1.38కోట్లకుపైగా నమోదుకాగా మరో1,34,825 మంది ఆందోళనకర పరిస్థితుల్లో ఆసుపత్రుల్లో కొన సాగుతున్నట్లు తేలింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 214, మృతి ఒకరు
### దేశంలో మొత్తం బాధితులు 4,46,86,017

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 214 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,86,017కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,53,099మంది కోలుకోగా 2149మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,769కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,548కి చేరగా,79,88,977 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,627కి చేరింది.అందులో 67,57,759మంది కోలుకున్నారు.71,585మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,670చేరింది.అందులో 40,33,120మంది కోలుకున్నారు.40,311మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,840కి చేరింది. అందులో 35,56,715 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## 1.1 బిలియన్ డాలర్ల రుణం పొందేందుకు
### ఐఎంఎఫ్ షరతులకు అంగీకరించిన పాక్



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 26:** అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) నుంచి అప్పు పొందేందుకు విధించిన ముందస్తు షరతుల్లో కీలకమైన వడ్డీ రేట్ పెంపునకు పాకిస్థాన్ అంగీకరించింది. మొదట అభ్యంతరాలు తెలిపిన పాక్ గత్యంతరంలేని పరిస్థితుల్లో ఐఎంఎఫ్ విధించిన ముందస్తు షరతులన్నిటికీ అంగీకరించక తప్పలేదు. ఇప్పటికే కొన్ని షరతులకు అంగీకరించిన పాక్..తాజాగా రుణ వడ్డీ రేట్‌ను 17 శాతం నుంచి 19 శాతానికి పెంచడానికి కూడా ఓకే చెప్పింది. దాంతో, 6.5 బిలియన్ డాలర్ల ఉద్దీపన ప్యాకేజీ కింద మొదటి విడతలో 1.1 బిలియన్‌డాలర్ల అత్యవసర రుణంమంజూరుకు మార్గం సుగమం అయింది. రుణానికి సంబంధించి ఐఎంఎఫ్ అధికారులతో జరిగిన వర్చువల్ చర్చల్లో ఈమేరకు అంగీకారం కుదిరినట్లు పాక్ ఆర్థిక మంత్రిత్వశాఖ పేర్కొంది. ప్రస్తుతం రుణ వడ్డీ 17 శాతం ఉండగా, ఇప్పుడు మరో రెండు శాతం లేదా 200 బేసిస్ పాయింట్లు పెరగనుంది. గతంలో ఈ రుణ వడ్డీ గరిష్ఠంగా 1996 లో 19.5 శాతంగా రికార్డయింది. ఉద్దీపన ప్యాకేజీ కోసం పాకిస్థాన్ గత కొన్ని రోజులుగా ఐఎంఎఫ్‌తో చర్చలు జరుపుతోంది. ఈ క్రమంలో ఐఎంఎఫ్ విధించిన షరతులకు పాక్ మొదట అంగీకరించలేదు.దాంతో, ఇటీవల పాక్‌కు వచ్చి చర్చలు జరిపిన ఐఎంఎఫ్ అధికారులు ఎలాంటి ఒప్పందాలు చేసుకోకుండానే తిరిగి అమెరికాకు వెళ్లిపోయారు. తాజాగా మరోసారి వర్చువల్‌గా జరిపిన చర్చల్లో వడ్డీరేట్ విషయంలో ఐఎంఎఫ్ విధించిన ముందస్తు షరతుకు పాక్ అంగీకరించింది.

## గుజరాత్‌లో మరోసారి భూకంపం

**అహ్మదాబాద్, ఫిబ్రవరి 26:** గుజరాత్‌లో మరోసారి భూకంపం సంభవించింది. ఆదివారం మధ్యాహ్నం 3.21గంటల సమయంలో రిక్టర్‌స్కేలుపై 4.3 తీవ్రతతో భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. రాజ్‌కోట్‌కు ఉత్తరవాయవ్యంగా 270 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు సీస్మాలజీ కేంద్రం ప్రకటించింది. భూమిలో పదికిలోమీటర్ల లోతున భూకంపకేంద్రం ఉందని తెలిపింది. ఇప్పటివరకూ నష్టానికి సంబంధించి ఎలాంటి నివేదికలు అందలేదని అధికారులు తెలిపారు. ఉత్తరభారతంలో భూకంపాలు రావడం ఇది మూడోసారి. ఈనెల 22న ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లో భూకంపాలు సంభవించాయి. భూకంపకేంద్రాన్ని నేపాల్‌లో గుర్తించారు. ఇదేనెల 4న గుజరాత్‌లోని అమ్రేలిలో భూకంపం సంభవించింది. ఉదయం 7.41 గంటలకు 3.2 తీవ్రతతో భూమి కంపించింది. రెండురోజుల వ్యవధిలోనే మూడుసార్లు భూప్రకంపనలు నమోదు కావడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.




## శిక్షణ పొందిన ప్రతి విద్యార్థి ఉద్యోగాల్లో స్థిరపడాలి

### ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధర్‌రెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణ పొందిన ప్రతి విద్యార్థి ఉద్యోగాల్లో స్థిరపడాలని ప్రభుత్వ సలహాదారులు గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఇండియన్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ (ఐఎస్‌టిడి) జాతీయస్థాయి సొసైటీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబరైన గాది శ్రీధర్‌రెడ్డిని ప్రభుత్వ సలహాదారులుగా నియమించిన నేపథ్యంలో దొండపర్తిలోని ఓహోటల్లో ఆదివారం ఆయనకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయనగరం జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్ వెంకటసుబ్బయ్య ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఒరవడితో స్కిల్ ట్రైనింగ్ ద్వారా శిక్షణ పొందిన వారంతా ఆయా రంగాల్లో స్థిరపడేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సుధాకర్ అనంతరం శ్రీధర్‌రెడ్డిని దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ప్రెసిడెంట్ సౌత్ ప్రొఫెసర్ ఎన్ సాంబశివరావు, విశాఖ చాప్టర్ చైర్మన్ ఓ.ఆర్.ఎం రావు, సెక్రటరీ హేమయాదవల్లి, ఎన్‌సిమెంబర్స్ ఠాగూర్, అప్పారావు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీలా వ్యవహరించిన కదిరి సిఐ

## మహిళలని కూడా చూడకుండా ఎక్కడపడితే అక్కడ చితకబాదారు: టిడిపి నేతలు

**అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో** కదిరి సిఐ తమ్మిశెట్టి మధు వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, ఆయన పోలీస్ అధికారిలానే కాకుండా మనిషిగా కూడా వ్యవహరించలేదని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఐ తీరు కారణంగా జరిగిన గొడవలో గాయపడ్డ మహిళల్ని, టీడీపీ కార్యకర్తలను పరామర్శించేందుకు ఆమె కదిరికి గత అర్ధరాత్రి వెళ్లారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థసారధి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, తదితరులతో కలిసి బాధితులను పరామర్శించారు. అనంతరం ఈ సంఘటన మీద తీవ్రంగా స్పందించారు. కదిరిలో ఎన్నో ఏళ్ల నుంచి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని, కానీ ఏ రోజు కూడా ఇలాంటి ఘటనలు జరగలేదన్నారు. దుకాణాల తొలగింపు అంశం మీద అంతా కలిసి నిర్ణయం తీసుకోవాల్సింది పోయి, సిఐ మధు అనవసరంగా జోక్యం చేసుకోవడం వలన ఇది జరిగిందన్నారు. ఒక మహిళా వార్డు కౌన్సిలర్ మీద సిఐ వ్యవహరించిన తీరు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. మహిళలు ఆందోళన చేసేందుకు వెళ్తుంటే లాఠీలతో ఇష్టం వచ్చినట్లు కొట్టారని మండి పడ్డారు. కనీసం మహిళలన్న సంస్కారం కూడా మరిచిపోయి సీఐ వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ మహిళల కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చామని గర్వంగా చెబుతుంటారని, ఇప్పుడు సిఐ వ్యవహరించిన ఘటన మీద ఆయనపై దిశ చట్టం కింద కేసు నమోదు చేయించగలరా అని నిలదీశారు. వైసీపీ గూండాలతో కలిసిపోయి సిఐ దాడులు చేయడాన్ని సమర్థిస్తారా అంటూ సునీత ప్రశ్నించారు. ఈ సంఘటనపై డీజీపీ వెంటనే జోక్యం చేసుకోవాలని సిఐపై కేసు నమోదు చేసి ఆయన్ని విధుల నుంచి తొలగించాలన్నారు. లేని పక్షంలో కదిరి నుంచి అమరావతి వరకు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కదిరి టీడీపీ మహిళలకు, కార్యకర్తలకు మేము అండగా ఉంటామని సునీత భరోసా ఇచ్చారు.


గాయపడిన మహిళలను పరామర్శిస్తున్న పరిటాల సునీత, బికె.పార్థసారధి



## భక్తులతో కాణిపాకం ఆలయం కిటకిట

### దర్శనానికి మూడు గంటల సమయం

**కాణిపాకం, పిబ్రవరి 26 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి అలయం ఆదివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. గత కొద్ది రోజులుగా ఆలయంలో వారంతపు రోజుల్లో అంచనాలకు మించి భక్తుల రద్దీ వుంటుంది. ఈమేరకు ఆదివారం స్వామివారి దర్శనార్థం భక్తులు అనూహ్యంగా తరలి వచ్చారు. ఆదివారం ప్రభుత్వ సెలవు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్ర దర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు నాలుగు గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే భక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం పరిసరాలు, వాహన పార్కింగ్‌లు పూర్తిగా నిండిపోయాయి. దీనితో పలు చోట్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

# రాబోయే పదేళ్లలో ఏపిలో కాషాయరాజ్యం

## ఆలయాలపై చేయేస్తే ఖబడ్దార్, హిందూపురంలో పరిపూర్ణానందస్వామి

**హిందూపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** హిందువులపురం హిందూపురం అని రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో కాషాయ రాజ్యపాలన వస్తుందని ప్రముఖ శ్రీపీఠం పీఠాధిపతి శ్రీపరిపూర్ణానందస్వామి అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో శ్రీఛత్రపజి శివాజీ మహారాజ్ శోభాయాత్రకు స్వామీజీ విచ్చేశారు. శివాజీ సేవా ట్రస్ట్, బిజెపి నాయకులు చలపతి, రమేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి స్వామీజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుతల్లి విగ్రహం సమీపంలో జరిగిన బహిరంగసభలో స్వామీజీ ప్రసంగించారు. ఏపిలో యోగి పాలన రానుందన్నారు. హిందూ ఆలయాలంటే కొందరు అధికారులు, ఇతరులకు అంత అలుసా అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆలయాల జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ అధికారులను హెచ్చరించారు. హిందూ దేవతల గురించి ఎవరైనా విమర్శలు చేస్తే బట్టలు ఊడదీసి పరిగెత్తించి కొడతామని వార్నింగ్ ఇచ్చారు. నేను ఆవేశంతో లేదా ఎమోషన్‌తో మాట్లాడడంలేదని ఆలోచించే చెబుతున్నానన్నారు. జాతీయజెండాకు ఇచ్చిన గౌరవం మాదిరిగానే కాషాయం జెండాను అందరూ గౌరవించే రోజు దగ్గరలోనే వుందన్నారు. ఇక్కడ శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేద్దామని భావిస్తే ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ వుందని అధికారులు చెప్పినందున గౌరవించామన్నారు. కోడ్ ముగిసిన తదుపరి విగ్రహం ఏర్పాటుకు అడ్డు రాకూడదన్నారు. ఇక్కడ 25 అడుగుల అతిపెద్ద శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్తులో తాను రథయాత్ర చేయాలనుకుంటే హిందూపురం నుండే ప్రారంభిస్తానని స్పష్టం చేశారు. 2012లో తాను ఇక్కడికి వచ్చినప్పుడు దేశంలో కాషాయ రాజ్యం రాబోతోందని చెప్పానని ఆ ప్రకారమే అది జరిగిందని గుర్తు చేశారు. శివాజీ విగ్రహం ఏర్పాటుకు అధికారులు అడ్డంకులు కల్పించాలనుకుంటే దానిని ఎదుర్కొని ఏర్పాటు చేసి తీరుతామన్నారు. కాగా ఊహించిన దాని కంటే వేలాది సంఖ్యలో హిందువులు బైకుర్యాలీ, నడుచుకుంటూ తరలిరావడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. జైశ్రీరాం, ఛత్రపతిమహారాజ్‌కి జై, వందే మాతరం, తదితర నినాదాలతో హిందూపురం మారుమ్రోగింది. ప్రధాన రహదారులు కాషాయ జెండాలతో కిక్కిరిసిపోవడంతో హిందూపురం కాషాయమయమైంది. పక్కన పాకిస్థాన్ ఆ పక్కన ఆఫ్ఘనిస్థాన్ అవన్నీ కలిపితే ఖబరస్థాన్ హిందూస్థాన్ మాత్రమే వెలుగుతోందని స్వామీజీ పేర్కొనడంతో హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి యశ్వంత్ ఆధ్వర్యంలో సిఐలు, ఎస్‌ఐలు, స్పెషల్‌పార్టీ పోలీసులు వజ్రవాహనాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా కోలాహలంగా శోభాయాత్ర విజయవంతమైంది. ఈ కార్య క్రమంలో కౌన్సిలర్ అంజలి, బిజెపి సీనియర్ నేత శేఖర్, రెడ్డి జెఎసి సంఘం అధ్యక్షులు వెంకటేష్‌రెడ్డి, బిజెపి, విహెచ్‌పి, భజరంగ్‌దళ్ కార్యకర్తలే కాకుండా హిందువులందరూ స్వచ్ఛంధంగా శివాజీ శోభాయాత్రకు హాజరయ్యారు.


రథంపై అభివాదం చేస్తున్న శ్రీపరిపూర్ణానందస్వామి, వేలాదిగా తరలివచ్చిన జనం



## లక్షమోదక లక్ష్మీగణపతి హవనమునకు భారీ ఏర్పాట్లు

**కాణిపాకం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** సత్యప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీస్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో మార్చి 3 నుండి 5 వరకు ప్రతిష్టాత్మకంగా జరుగనున్న లక్షమోదక లక్ష్మీ గణపతి హవనము మహాయజ్ఞం కార్యక్రమం నిర్వహణకు దేవస్థానం భారీ ఏర్పాట్లు చేస్తోంది. లోకక్షేమం కోరుతూ దేశం సుభిక్షంగా వుండాలని రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కాణిపాకం ఆలయంలో లక్షమోదక లక్ష్మీ గణపతి హవనము పూజా కార్యక్రమాలను విశాఖ శారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి, పీఠం ఉత్తరాధికారులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానంద్రేంద్ర సరస్వతి స్వాముల వారి పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. ఈకార్యక్రమంను విజయవంతంగా నిర్వహించడానికి దేవస్థానం ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశుల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో లక్షమోదక లక్ష్మీ గణపతి హవనము హోమాలు నిర్వహించడానికి ప్రత్యేంగా హోమ గుండంలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం అలంకార మండపంను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టారు. ఈమేరకు అలంకార మండపంలో ప్రత్యేకంగా పందిళ్ళను నిర్మిస్తున్నారు.

## హిందూపురంలో నకిలీ ఓట్ల కలకలం

### డిఇఓ సంతకం ఫోర్జరీ, ముగ్గురు ప్రైవేటు టీచర్లపై కేసు నమోదు

**హిందూపురం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** ఎంఎల్‌సి పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి హిందూపురంలో నకిలీ ఓట్ల భాగోతం కలకలం రేపింది. అధికారపార్టీకి చెందిన మున్సిపల్ ప్రజాప్రతినిధికి సంబంధించిన బాలయేసు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న షరీఫాబీ, అజారాంబీ, గీత అనే ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖాధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసి ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఉన్నతాధికారుల పరిశీలనలో ఫోర్జరీ సంతకాలను గుర్తించిన జిల్లా విద్యాశాఖాధికారి తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఫోర్జరీ సంతకం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి, హిందూపురం ఇన్‌చార్జ్ తహశీల్దార్, ఎన్నికల అధికారి సౌజన్యలక్ష్మిలకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో హిందూపురం తహశీల్దార్ సౌజన్యలక్ష్మి ఫిర్యాదు మేరకు హిందూపురం రెండవ పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టి ముగ్గురు ప్రైవేటు టీచర్లపై కేసు నమోదు చేశారు. కాగా అధికారపార్టీకి చెందిన నాయకుని పాఠశాలలో నకిలీ ఓట్ల భాగోతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



అధికారపార్టీకి చెందిన నాయకుని పాఠశాల

# గ్రీన్‌టెక్ కెమికల్ ఫ్యాక్టరీ మూసివేతకు ఉత్తర్వులు జారీ

## ఆరు నెలల గడువు కోరిన ఫ్యాక్టరీ యాజమాన్యం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** పరిశ్రమలు తీసుకువచ్చి అభివృద్ధి, ఉపాధి కల్పనలు చేయటం ఎంత ముఖ్యమో అలాగే ప్రజల ఆరోగ్యం కూడా అంత ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామ శివార్లలోగల గ్రీన్‌టెక్ కెమికల్ ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న కాలుష్యంపై దాదాపు రెండు సంవత్సరాలుగా పలు ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు పోరాడుతున్న నేపథ్యంలో ఈఏడాది జనవరి 4వ తేదీనే ఈఫ్యాక్టరీని మూసివేయాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుండి విడుదలై ఇంతవరకు బయటపెట్టని ఉత్తర్వులను ఆదివారం స్థానికంగా తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వవిప్ ఉదయభాను ప్రదర్శించారు. గ్రీన్‌టెక్ ఎన్విరో సొల్యూషన్ లిమిటెడ్ కర్మాగారం కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నందున ఆరు నెలల క్రితమే ఈ కర్మాగారాన్ని మూసివేసేందుకు జిల్లా కలెక్టర్ కూడా నివేదిక అందజేయటం జరిగిందన్నారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు కర్మాగారాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని విమర్శలు చేయటం వారి చేతకాని తనానికి నిదర్శనమన్నారు. తాము చేసిన కృషి ఫలితంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు స్పందించి మూసివేతకు ఆదేశాలు ఇచ్చారన్నారు. కర్మాగారం యాజమాన్యం తమ పరిశ్రమను తరలింప జేసేందుకు గడువు కోరారని, ఆరు నెలల్లో పూర్తిగా తొలగింపు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందే గాని నియోజకవర్గంలో నిబంధ నలకు విరుద్ధంగా ప్రజారోగ్యానికి హాని కలిగించే పరిశ్రమలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించదని, అవసరమైనప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కాగా పుంగనూరు సామాజికవేత్త రామచంద్రయాదవ్ ఈనెల 27వ తేదీన జగ్గ య్యపేటకు విచ్చేసి ప్రజల కోరికపై గ్రీన్‌టెక్ కెమి కల్ ఫ్యాక్టరీని సందర్శించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి కాలుష్య సమస్యను తీసుకువెళ్తానని ప్రకటిం చివున్న నేపథ్యంలో ఒక రోజు ముందుగానే గతం లో కాలుష్య నియంత్రణ మండలి జారీచేసిన ఫ్యాక్టరీ మూసివేత ఉత్తర్వు అంశం వెలుగులోకి రావటం కొసమెరుపు!


కాలుష్యానికి కారకమైన గ్రీన్‌టెక్ కెమికల్ కర్మాగారాన్ని మూసివేయాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు జారీచేసిన ఉత్తర్వులను ప్రదర్శిస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

## అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని తండ్రిపై దాడి

### తండ్రిని కొడుతూ ప్రియురాలికి వీడియో కాల్ చేసిన కొడుకు

**చిత్తూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** తన అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని తండ్రిపై కక్ష పెంచుకొన్న సొంత కుమారుడు ఏకంగా తండ్రిపైనే దాడి చేశాడు. తండ్రిపై దాడి చేసిన విషయం తన ప్రియురాలికి తెలియజేయాలని భావించిన కుమారుడు తండ్రిని కొడుతూ ప్రియురాలికి వీడియో కాల్ చేసి మాట్లాడుతూ తండ్రిని చితకబాదాడు. ఈ విషయం చిత్తూరు నగరంలో ఆదివారం సంచలనం కలిగించింది. చిత్తూరు పోలీసు శాఖలో ఢిల్లీబాబు హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతనికి భరత్(21) కుమారుడు వున్నాడు. భరత్‌కు వివాహిత అయిన ఝాన్సీ(39)కి అక్రమ సంబంధం ఏర్పడింది. ఝాన్సీకి వివాహం అయి ఇద్దరు పిల్లలు వున్నారు. అయితే భరత్ ఝాన్సీని విడవలేని పరిస్థితికి చేరుకొన్నాడు. ఇదితెలిసిన భరత్ తండ్రి ఢిల్లీబాబు చిత్తూరు టుటౌన్ పోలీసులకు రెండు నెలల క్రితం ఫిర్యాదు చేయడంతో పోలీసులు భరత్, ఝాన్సీని పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చిపంపారు. అయినప్పటికీ ఝాన్సీ భరత్‌ను అక్రమ సంబంధం కొనసాగిస్తునే వుంది. ఈ క్రమంలో తమ అక్రమ సంబంధానికి తండ్రి అడ్డుగా వున్నాడని భావించిన భరత్ ఆదివారం తండ్రిపై దాడికి పాల్పడ్డాడు. తండ్రిపై దాడి చేసే సమయంలో మా అక్రమ సంబంధానికి ఇకపై అడ్డు రాకూడదని పేర్కొంటూ అక్కడి నుంచే ఝాన్సీకి వీడియో కాల్ చేసి తన తండ్రిని కొద్తున్నానని ఇకపై మనకు అడ్డురాడని చెప్పి వీడియోకాల్‌లో తాను తండ్రిని కొద్తున్న దృశ్యాలను ఝాన్సీకి చూపించాడు. ఈ మేరకు కుమారుడు చేతిలో దెబ్బలు తిన్న ఢిల్లీబాబు తీవ్ర గాయాలతో చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. ఈ విషయంపై తాను మళ్ళీ టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసి న్యాయం పొందుతానని ఢిల్లీబాబు పేర్కొన్నాడు.

## నెల్లూరు పెన్నా బ్యారేజీలో పడి యువతి మృతి


కుబ్రా (ఫైల్)

**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త** నగరంలోని సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పెన్నా బ్యారేజీలో 17సంవత్సరాల యువతి మృతి చెందినట్లు సమాచారం రావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగనాయకులపేట ప్రాంతంలో నివాసం ఉంటున్న పటాన్ ఫజుర్‌ఖాన్, సాబిర దంపతులకు కుబ్రా(17)ఏకైక సంతానం. ఈమెనగరంలోని కళాశాలలో ఇంటర్ ద్వితియ సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల కథనం ప్రకారంకొన్ని నెలలుగా కుబ్రా మానసిక వ్యాధితో బాధపడు తుందని, ఈ రోజు ఉదయం కూడా ఇంటో అందరితో మామూలుగానే మాట్లాడిం దన్నారు. వీరి వృత్తి రీత్యా నగరంలో మసీదులో పని చేస్తున్నట్లు తెలిపారు. తమ కుమార్తె మృతిపై ఎటువంటి అభ్యంతరాల లేవని కేవలం మానసిక వ్యాధితోనే ఈ ఘటన చోటు చేసుకుందని తల్లిదండ్రులు తెలిపారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సంతపేట పోలీసులు వెల్లడించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి

### మరో విద్యార్థికి గాయాలు

**అంబాజీపేట, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:** ముక్కామల–ఈదరపల్లి బైపాస్ రోడ్‌లో అయినవిల్లి మండలం నేదునూరు పెదపాలెం టి.సావరం జమ్మిచెట్టు సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు అక క్కడికక్కడే మృతి చెందారు. మరో విద్యార్థి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. దీనికి సంబందించిన స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ చదువుతున్న కొత్తపేట మండలం కండ్రిగకు చెందిన అల్లపల్లి నాగేంద్ర, అంబాజీపేట మండలం ముక్కామలకు చెందిన నందెపు రాజేష్, రాకుర్తివారిపాలెంనకు చెందిన కోటిపల్లి మెహన వీర వెంకట సాయికృష్ణలు మోటారు బైక్‌పై నేదునూరు మీదుగా ఇంటర్ ప్రాక్టికల్స్‌కు అమలాపురం కాలేజీకి వెళుతున్నారు. కారును తప్పించుకుంటూ వెళుతున్న బైక్‌ను ఎదురుగా వస్తున్న లారీ బలంగా ఢీ కొట్టడంతో అల్లపల్లి నాగేంద్ర (17), నందెపు రాజేష్ (17)లు అక్కడికక్కడే మృతి చెందారన్నారు. మరో విద్యార్థి స్వల్ప గాయాలతో బయటపడ్డాడని తెలిపారు. అంబాజీపేట మండలం మాచవరం పంచాయతీ పరిధిలోని నందెపువారిపాలెంనకు చెందిన నందెపు శేషాద్రి ఏసుబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి ముక్కామల గ్రామంలో నెల రోజుల క్రితం ఓ ఇంటిలో అద్దెకు ఉంటున్నారు. పాత ఇనుము కొనుగోలు వ్యాపారం చేస్తూ కుటుంబ పోషణతో పాటు కుమారుడు రాజేష్‌ను చదివిస్తున్నాడు. ఆదివారం ఉదయం ప్రాక్టికల్ క్లాసుకు వెళుతున్నానని చెప్పిన వెళ్ళిన తమ కుమారుడు రాజేష్ తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయాడంటూ ఆ తల్లిదండ్రులు రోధిస్తున్న తీరు స్థానికులను కంటతడిపెట్టించింది. విద్యార్థి కోటిపల్లి మెహన వీర వెంకట సాయికృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అయినవిల్లి ఎస్సై సత్యనారాయణ తెలిపారు.


అంబాజీపేట మండలం ముక్కామల గ్రామంలో రోదిస్తున్న రాజేష్ కుటుంబ సభ్యులు

# అధికారంలోకి వస్తే ఆగిన బి.సి భవనాలను పునర్ నిర్మిస్తాం



**వైకాపా ప్రభుత్వ హయాంలో బి.సిలకు అన్యాయం**

**బి.సి.కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసారు**

**టిడిపి అధికారంలోకి వస్తే బి.సి.లకు సముచితస్థానం కల్పిస్తాం**

**టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్**

**తిరుపతిరూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బి.సి.లకు అగ్రతాంబులం ఇచ్చి, సచ్చిత స్థానం కల్పిస్తామని ఆ పార్టీ జాతీయ కార్యధర్శి నారా లోకేష్ తెలిపారు. బి.సి.సబ్ ప్లాన్ ఏర్పాటు చేసింది చంద్రబాబేనని, టిడిపి హయాంలో ప్రారంభించిన బి.సి. భవనాల పనులు వైకాపా ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. బి.సి.జనగణన కోసం ఢిల్లీలో పోరాడుతుంది ఒక్క టిడిపినే విషయాన్ని గుర్తు చేసారు. వన్నెకాపులకు చైర్మెన్, మేయర్లగా అవకాశం కల్పించిన ఘనత టిడిపిదే అన్నారు. ఆదరణ పని ముట్లు గౌడోన్లలో తుప్పుపడుతున్నాయని, మీరు కట్టిన 10శాతం నిధులు తిరిగి ఈ ప్రభుత్వం చెల్లించలేదన్నారు. కార్పొరేషన్ చైర్మెన్‌లు, డైరెక్టర్లకు ఈ ప్రభుత్వం జీతాలిచ్చి ఆరునెలలైందని పేర్కొన్నారు. జీతాలు ఇప్పించకోలేని వాళ్ళు ఋణాలు ఏమి ఇప్పిస్తారని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి కల్తీ మద్యం తయారు చేసి, ప్రజా జీవితాలతో చెలగాటమాడుతున్నాడని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వంలో యాదవ కార్పొరేషన్ ఉంది గానీ నిధులు మాత్రం లేవని ఏద్దేవా చేసారు.

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తుడా చైర్మెన్, టిటిడి చైర్మెన్, ఫైనాన్స్, ఏపిఐఐసి మంత్రి యాదవులకు ఇచ్చామని, వైకాపా ప్రభుత్వంలో ఎవ్వరికి ఇచ్చిందో ఆలోచించాలన్నారు. తిరుపతి మేయర్‌గా యాదవ సామాజిక వర్గానికి చెందిన చెల్లెలు ఉందని, కానీ ఆమెను పనిచేయకుండా ఎమ్మెల్యే కొడుకు అభినయ్‌రెడ్డి అడ్డంకులు పెడుతున్నారని ఆరోపించారు. కల్లుగీత, రజకులకు 50 ఏళ్లకే పెన్సన్ ఇచ్చామని, కానీ జగన్ మాత్రం 45 ఏళ్లకే బి.సి., ఎస్సీ, ఎస్టీలకు పెన్సన్ ఇస్తామని మాట తప్పాడన్నారు. విదేశీ విద్యను జగన్‌రెడ్డి చంపేశాడని, బలహీన వర్గాల పిల్లలు కూడా విదేశాల్లో చదవాలన్నారు. కుమ్మర్లకు రూ.40కోట్లు ఖర్చు చేసామని, చైనా వస్తువుల వల్ల కుమ్మరులు నష్టపోతున్నారని, టెక్నాలజీ తీసుకొచ్చి నూతన ఒరవడి తీసుకోస్తామని తెలిపారు. గొర్రెల కొనుగోలును ప్రోత్సహిస్తామని, పశుగ్రాసం, దాణాను సబ్సీడీలో ఇచ్చామని, అవికూడా వైకాపా ప్రభుత్వం రద్దు చేసారని ఆరోపించారు. దివంగత ఎన్టీఆర్ సి.యం. అయ్యాక అనంత జిల్లాలో క్వారీలు, వడ్డెర్లకు కేటాయించారని, ఈ ప్రభుత్వ హయంలో పెద్దిరెడ్డి వడ్డెర్ల మైన్‌లు లాక్కొన్నారని తెలిపారు. బి.సి.లకు స్థానిక సంస్థల ఎన్నికలలో 20శాతం రిజర్వేషన్స్ ఎన్టీఆర్ కల్పిస్తే చంద్రబాబునాయుడు 34శాతానికి పెంచగా, సి,యం. జగన్‌రెడ్డి 24 శాతానికి తగ్గించారన్నారు. బి.సి.లలో పేదరికం ఉండకూడదన్నదే లక్ష్యమని తెలిపారు. సి.యం. జగన్ 77జీవో తెచ్చి పిజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ తీసేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే జనాభా దామాషా ప్రకారం బి.సి.లకు నిధులు కేటాయిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. బి.సి. భవనాలు ఏర్పాటు చేసి, బి.సి.లకు జగన్ ఆపేసిన అన్ని సంక్షేమ పథకాలను తిరిగి అందిస్తామని సృష్టం చేసారు.

# రైల్వే విద్యుత్ ట్రాక్షన్ సబ్ స్టేషన్లకు చేరని విద్యుత్ సరఫరా

**రాష్ట్ర ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ముందస్తు డిపాజిట్లు చెల్లించి యేళ్లు గడుస్తున్నా నత్తనడకన విద్యుత్ సరఫరా పనులు**

**మార్చి నాటికి సీమ రైల్వే ట్రాక్షన్ సబ్ స్టేషన్‌లకు విద్యుత్ సరఫరా జరిగేనా..**

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** రైల్వే ప్రతినిధి దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రైల్వే శాఖప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైలు విద్యుదీకరణ ప్రాజెక్టు పనులు రైల్వేజోన్ పరిధిలో ఇప్పటికే సింహభాగం పూర్తి కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వ్యవహరిస్తున్న నిర్లక్ష్యం, జాప్యం స్పష్టంగా కనిపిస్తుంది. అలహాబాదులోని కేంద్రీయ రైల్వే విద్యుదీకరణ సంస్థ (కోర్), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాల సముద్రం, కోయిలకుంట్ల, వెల్దుర్తిలలో రైల్వే శాఖ నెలకొల్పిన రైల్వే విద్యుత్ ట్రాక్షన్ సబ్ స్టేషన్‌లకు విద్యుత్ సరఫరా కల్పించే నిమిత్తం, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.37.17 కోట్ల రూపాయల డిపాజిట్‌లను చెల్లించి ఏళ్లు గడుస్తున్న ఈ ప్రాజెక్టు పనులు ప్రస్తుతం నత్తనడకన సాగుతున్నాయి. రాయలసీమ జిల్లాలోని నంద్యాల-ఎర్రగుంట్ల విద్యుత్ రైలు మార్గానికి సంబంధించి కోయిలకుంట్ల రైల్వే స్టేషన్‌లో నిర్మించిన ట్రాక్షన్ సబ్ స్టేషణ్‌కు ముడిగేడు పవర్ గ్రీన్ సబ్ స్టేషణ్ నుంచి కోయిలకుంట్ల రైల్వే ట్రాక్షన్ సబ్ స్టేషన్‌కు ఆరు కిలోమీటర్ల పొడవు గల ట్రాక్షన్ లైన్ నిర్మాణానికి రూ.07.12 కోట్లరూపాయల డిపాజిట్‌లను కోర్ సంస్థ 2019 నవంబర్ 28న డిడి రూపంలో చెల్లించింది.

అలాగే ధర్మవరం-పాకాల సెక్షన్‌లో కొత్తపల్లి పవర్‌గ్రిడ్ నుంచి కాలసముద్రంకు 17 కిలోమీటర్ల పొడవు గల విద్యుత్ లైన్ సరఫరా ఏర్పాటు నిమిత్తం కోర్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి రూ.14.79 కోట్ల రూపాయల డిపాజిట్ మొత్తాన్ని ఆన్‌లైన్ ద్వారా 2020 ఆగస్టు 13న ధరావత్తు చెల్లించింది. వీటితోపాటుగా శెట్టిపల్లి పవర్‌గ్రిడ్ నుంచి వెల్దూరి రైల్వే ట్రాక్షన్ సబ్ స్టేషన్‌కు 6.61 కిలోమీటర్ల పొడవుగల విద్యుత్ సరఫరా వ్యవస్థ నిర్మాణానికి కోర్ సంస్థ రూ.15.26 కోట్ల రూపాయలకు సంబంధించిన డిపాజిట్‌ను 2019 జులై 09న డిడి రూపంలో డిపాజిట్లు చెల్లించి ఏళ్లు గడుస్తున్న వీటికి సంబంధించిన పనులు నత్తనడకన సాగుతున్నాయి.

నిర్దేశిత లక్ష్యం ప్రకారం కాలసముద్రం, కోయిలకుంట్ల రైల్వే ట్రాక్షన్ సబ్ స్టేషన్లకు మార్చి ఆఖరు నాటికి, వెల్దుర్తి రైల్వే ట్రాక్షన్ సబ్ స్టేషణ్‌కు ఏప్రిల్ ఆఖరులోగా పైన పేర్కొన్న పవర్ గ్రిడ్‌లో నుంచి ఈ రైల్వే స్టేషన్ల రైల్వ ట్రాక్షన్‌లకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సరఫరా కల్పించాల్సి ఉంది.

# వరుసగా ఆరోసారి ఆసీస్‌కు ఛాంపియన్‌షిప్

## మహిళల టి20 ప్రపంచకప్‌లో 19 పరుగులతో దక్షిణాఫ్రికా ఓటమి, ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా ఆసీస్ క్రికెటర్ గార్ట్‌నర్ ఎంపిక



**కేప్‌టౌన్(దక్షిణాఫ్రికా):** ప్రపంచకప్‌లో తమకు తిరుగు లేదని ఆస్ట్రేలియా మహిళల జట్టు నిరూపించింది. వరుసగా ఆరోసారి కూడా టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. మొదటిసారి తమకు అవకాశం వచ్చినా దక్షిణాఫ్రికా జట్టు సువర్ణావకాశాన్ని చేజార్చుకుంది. ఆసీస్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా మహిళల జట్టు 19 పరుగులతో ఓటమి పాలయింది. ఒత్తిడికి గురయిచేతులారా వికెట్లు చేజార్చుకున్నారు. రనౌట్లు కొంపముంచాయి. మెగా టోర్నీల్లో తమకు తిరుగులేదని ఆసీస్ మరోసారి నిరూపించింది. ప్రపంచకప్ 2023లో తిరుగులేని ఆధిపత్యం చూపిస్తూ వచ్చిన ఆస్ట్రేలియా మరోసారి అద్భుతంగా రాణించి ట్రోఫీని ఎగరేసుకుపోయింది. ఏకంగా ఆరుసార్లు టి20 ప్రపంచకప్ ట్రోఫీని దక్కించుకున్న మహిళల జట్టుగా రికార్డు సృష్టించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా జట్టు దక్షిణాఫ్రికాముందు 157 పరుగుల లక్ష్యాన్ని ఉంచగా దక్షిణాఫ్రికా అమ్మాయిలు నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లు కోల్పోయి 137 పరుగులుమాత్రమేచేసారు. టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శనచేసిన ఆసీస్ క్రికెటర్ గార్డెనర్ ప్లేయర్‌ఆఫ్‌ది సిరీస్‌గా నిలిచింది. రెండు జట్లమధ్య తేడా ఆసీస్ అమ్మాఇ బేత్‌మూనీ మాత్రమే. ఆమె బౌండరీలతో చెలరేగడంతో తొలుత బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా జట్టుకు భారీ స్కోరు దక్కింది. మరో ఎండ్‌లో వికెట్లు పడుతున్నా అద్భుతంగా ఆడింది. కేవలం 53 బంతుల్లో 74 పరుగులుచేసింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచింది. మూనీ తర్వాత ఆ జట్టు తరపున గరిష్టస్కోరు 29 మాత్రమే. గార్డ్‌నర్ 29 పరుగులుచేసింది. ఆ తర్వాత గరిష్టస్కోరు 18 మాత్రమే. అంటే మూనీ ఏ తరహాలో చెలరేగిపోయిందో తెలుస్తోంది. దక్షిణాఫ్రికా క్రికెటర్ లారా వోల్వార్ట్ ఒంటరిపోరాటం వృథా అయింది. 48 బంతుల్లో 61 పరుగులు చేసిన లారా కీలక సమయంలో ఎల్బీడబ్ల్యురూపంలో పెవిలియన్‌చేరడంతో ఆ జట్టు విజయావకాశాలు తగ్గాయి. సూనే లూస్ రెండు పరుగులు, అన్నెకె బోస్క్ ఒకటి రనౌట్ల రూపంలో వెనుదిరిగారు. లారా తర్వాత సఫారీలతరపున అత్యధికస్కోరు 25 పరుగులు మాత్రమే. ఛ్లోట్రయాన్ 23 బంతుల్లో 25 పరుగులు చేసింది. ఆసీస్ బౌలర్లలో మెగాన్‌స్కట్ గార్ట్‌నర్ బ్రౌన్; జెస్ జొనాసెన్ తలో వికెట్‌తీసారు.

# 12.06 లక్షల కోట్ల అదానీ సంపద ఆవిరి

**హిండెన్‌బర్గ్ నివేదికతో కుప్పకూలిన అదానీ సామ్రాజ్యం**

**బిలియనీర్ సూచీలో 30వస్థానానికి పడిపోయిన అదానీ**

**కీలక వ్యవహారాలన్నీ పెద్దన్న వినోద్ అదానీ పర్యవేక్షణ**

**హిండెన్‌బర్గ్ నివేదికలో మరికొన్ని కీలక అంశాలు**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** హిండెన్‌బర్గ్ నివేదికతో కుప్పకూలుతున్న ఆదాని సామ్రాజ్యంపై ఇపుడు ప్రపంచదేశాల్లో ఎక్కడ చూసినా చర్చజరుగుతోంది. బిలియనీర్ల జాబితాలో మూడోస్థానంలో ఉన్న ఆదానిగ్రూప్ అధినేత గౌతమ్ ఆదాని 30వ స్థానానికి పడిపోయాడు. హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడి అయిన తర్వాత ఆదాని సంపదలో 12 లక్షలకోట్ల రూపాయలు వరకూ సంపద ఆవిరి అయిందని తెలుస్తోంది. ఇదే హిండెన్‌బర్గ్ అమెరికాలో 2020లో నికోలా మోటార్స్ నిర్వాకాన్ని కూడా బయటపెట్టింది. నష్టాలను బయటపెట్టకుండా షేర్ల విలువలను ఎక్కువచేసి చూపించి లాభాల్లో ఉన్నట్లు చూపించిన వైనాన్ని హిండెన్‌బర్గ్ మొత్తం వెలికితీసింది. ఇపుడు అదే తరహాలోనే ఆదాని గ్రూప్‌సంస్థల్లో కూడా జరిగిందని సంస్థ ప్రకటించడంతో గడచిన నెలరోజులుగా ఆదాని వ్యవహారం ఇటు పార్లమెంటులోను, అటు కార్పొరేట్ రంగంలోను ఎడతెగని చర్చకు వేదిక అయింది. హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడి అయిన తర్వాత ఆదానిగ్రూపులోని పది లిస్టెడ్ కంపెనీల మార్కెట్ టర్నోవర్ 12.06 లక్షలకోట్ల రూపాయలు నష్టపోయినట్లు తేలింది. టిసిఎస్ మార్కెట్ విలువలకు ఈ మొత్తం సమానంగా ఉంటుంది. ఆదాని టోటల్‌గ్యాస్ గ్రూప్‌లో 80.68 శాతం మార్కెట్ విలువలు నష్టపోతే ఆదానిగ్రీన్ ఎనర్జీ 74.62 శాతం నష్టపోయింది.

ఇక ఆదాని ట్రాన్స్‌మిషన్‌సంస్థ కూడా 74.21శాతం మార్కెట్‌విలువలు కోల్పోయినట్లు తేలింది. ఇక కీలకమైన ఆదాని ఎంటర్‌ప్రైజెస్ 62శాతం నష్టపోయినట్లు మార్కెట్‌సూచీలే చెపుతున్నాయి. ఇక ఆదాని పవర్, ఆదాని విల్మర్, సిమెంట్‌యూనిట్లు, మీడియా కంపెనీఎన్‌డిటివి, ఆదానిపోర్టులు సెజ్ వంటివికూడా మార్కెట్ విలువలు నష్టపోయాయి. 60 ఏళ్ల గ్రూప్ వ్యవస్థాపక చైర్మన్ గౌతమ్ ఆదాని మొదటి తరం వ్యాపార వేత్త తన సంపదలో మొత్తంగా 80.6 బిలియన్ డాలర్లు నష్టపోయారని తెలుస్తోంది. హిండెన్‌బర్గ్ నివేదికకు ముందు 120 బిలియన్ డాలర్ల సామ్రాజ్యాధినేతగా ఉన్న ఆదాని ఇపుడు 30వ ర్యాంకుకు పడిపోయాడు. ఆదానిగ్రూప్ సంక్షోభాన్ని గతంలో అమెరికాలో సంభవించిన ఎన్‌రాన్ కుంభకోణంతో పోలుస్తున్నారు. ఆదాని గ్రూపు లెక్కలేనన్ని డొల్లకంపెనీలను నిర్వహిస్తోందనివీటిసాయంతో స్టాక్ ధరలను ఎక్కువచేసి చూపించడం తద్వారా కొనుగోళ్ల వల్ల లాభాలు ఆర్జించడం జరుగుతోంది. వాస్తవానికి కంపెనీల్లో 25శాతం పబ్లిక్‌కు కేటాయించాల్సి ఉంటుంది. దీనికి తోడు ఆదానికి రుణభారం కూడా పెరిగిపోయింది. ఇకపోతే హిండెన్‌బర్గ్ తన నివేదికలో మరిన్ని రహస్యాలను బయటపెట్టింది.

ఆదాని పెద్ద సోదరుడు 74 ఏళ్ల వినోద్ ఆదాని కీలకంగా పనిచేస్తున్నట్లు వెల్లడించింది. దుబాయి బయట ప్రాంతంలోపనిచేస్తున్న వినోద్ సైప్రస్ జాతీయుడుగా పౌరసత్వంతో ఉన్నాడు. ఆదానిగ్రూప్ లిస్టెడ్ కంపెనీలు ఏ ఒక్కదాంట్లోకూడా ఆయన మేనేజర్‌హోదాలో లేడు. మారిషస్, సైప్రస్; కరీబియన్ దీవుల్లో ఆదాని వ్యవహారాలన్నీ ఆయనే చక్కబెడుతున్నట్లు వెల్లడించింది. ఈవ్యవహారంపైఆదాని గ్రూప్ స్పందించి ఎలాంటి హోదాలేదని చెప్పినా హిండెన్‌బర్గ్ మాత్రం ఆయనే కీలకమని వెల్లడించింది.

అంతర్జాతీయ మార్కెట్లనుంచి నిధులు సేకరణలో వినోద్ ఆదాని కీలకంగా ఉంటారని అమెరికా షార్ట్ సెల్లింగ్‌సంస్థప్రకటించింది. ఆయన భార్య రంజన్‌బెన్ కూడా ఓపెన్‌మార్కెట్‌లో కంపెనీల షేర్లు కొనుగోలుచేస్తుందని తెలుస్తోంది. ఆదానిగ్రూప్‌లో 10.5 బిలియన్ వాటాను కలిగి ఉంది. అంబూజా, ఎసిసి సిమెంట్స్‌లో ఈ వాటా ఉన్నట్లు వెల్లడించింది. ఈ వ్యవహారంతో రుణభారం ఉన్న బ్యాంకులు కూడా కలవరపడుతున్నాయి. గ్రూపు మొత్తం రుణాలు 2.26 లక్షల కోట్లవరకూ ఉన్నాయి. మొత్తం నగదు నగదు సంబంధిత వనరుల 31,646 కోట్లవరకూ ఉన్నాయి. జనవరి 23నుంచి మార్చి 2024 లోపు గ్రూప్ 17,166 కోట్లు చెల్లింపులుచేయాల్సిన అవసరం ఎంతో ఉంది.

# కేంద్ర నిధులపై తెలంగాణ వాదనలు పచ్చి అబద్ధం

- **బిఆర్ఎస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి**
- **తమిళనాడు బిజెపి ఇన్‌చార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి**

**మొయినాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వడం లేదనేమాట పచ్చిఅబద్ధమని, ఈ అబద్దాల బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని, బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మాజీ ఎమ్మెల్సీ తమిళనాడు రాష్ట్ర బిజెపి ఇన్‌చార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు, శనివారం రాత్రి మొయి నాబాద్ మండలంలోని చిల్కూర్ గ్రామంలో శక్తి కేంద్రాల ఇన్‌చార్జి గుణాల గోపాల్‌రెడ్డి, మంచిరేవుల శ్రీరాములు ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మామిడి మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన కార్నర్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ తమిళనాడు రాష్ట్ర బిజెపి ఇన్‌చార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం అభివృద్ధిలో ఏవిధంగా ముందుకు దూసుకెళ్తుందో మనందరం చూస్తున్నామని అన్నారు, అదే తరహాలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీని నమ్మకంతో ఆశీర్వదిస్తే తెలంగాణ కూడ అభివృద్ధిలో ముందవరుసలో ఉంటుందన్నారు, రాష్ట్రానికి కేంద్రం నిధులు ఇవ్వడం లేదనే బిఆర్ఎస్ నాయకుల మాటలను ఆయన కొట్టిపారేస్తూ, కేంద్ర పథకాలను రాష్ట్ర పథకాలుగా చిత్రీకరించి, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, తెలంగాణ ప్రజలు ఉద్యమాల నెత్తురు కలిగిన వారని, ఎక్కువ రోజులు బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మలేరని గుర్తుచేశారు, బిఆర్ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీలను నేరవేర్చలేదని, అభివృద్ధిలో ముందువరుసలో ఉన్నామంటూ నిత్యం గొప్పలు చెప్పుకుని తిరిగే రాష్ట్ర ప్రభుత్వం, మిగులు బడ్జెట్ కలిగిన రాష్ట్రం అప్పులకుప్పగా ఎలా అయిందో చెప్పాలని డిమాండ్ చేశారు, నరేంద్రమోడీ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లడానికి బూత్‌స్థాయి అధ్యక్షులు పనిచేయాలని అన్నారు. తొమ్మిదేళ్ల కెసిఆర్ పరిపాలనలో కుంభకోణాలు, అరాచకాలు, అవినీతి, ఒకే కుటుంబ పాలన, రాజరిక వ్యవస్థ నడుస్తుందని, ప్రజాస్వామ్యంలో కెసిఆర్ రాజరిక పాలనను చూసి ప్రజలు విసిగిపోయారని, ఇప్పుడు ప్రజలు ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంవైపు చూస్తున్నారని తెలిపారు, కేంద్రం ప్రభుత్వం నుండి గడిచిన 4 సంవత్సరాల్లో చిల్కూర్ గ్రామానికి 4 కోట్ల నిధులు వచ్చాయని, అప్పోజిగూడ గ్రామానికి దాదాపు 74లక్షలు కేంద్ర నిధులు వచ్చాయని అన్నారు, ముఖ్యమంత్రి కెసిఆర్ అబద్ధపు కూతలు కూస్తున్నా రని అన్నారు. అనంతరం వివిధ పార్టీల నుండి బిజెపి పార్టీలో చేరిన నాయకులకు కండువా వేసి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి కంజర్ల ప్రకాశ్,జిల్లా ఉపాధ్యక్షుడు జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి మొగ్రన్నర్సింహారెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీని వాస్‌గౌడ్, దర్గా మహేందర్, ఉపాధ్య క్షుడు కొయ్యాడ రమేష్ కార్యదర్శులు శేఖర్‌గౌడ్, గుమ్మాల సీతారాంరెడ్డి, కిసాన్‌మూర్తి అధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీకాంత్,ఎంపిటిసి రమ్యరాజు తదితరులు పాల్గొన్నారు,



రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీల ఏర్పాట్లలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైఎస్ఆర్‌సిపి నాయకులు.

## జగ్గయ్యపేటలో రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్‌జిఎస్ కళాశాల ప్రాంగణంలో మహిళలకు కబడ్డీ పోటీలను ఈనెల 27, 28, మార్చి 1వ తేదీల్లో నిర్వహించేందుకు వైఎస్ఆర్‌సిపి నాయకులు సన్నాహాలు పూరి చేశారు. తమ దివంగత సోదరుడు సామినేని వెంకట మల్లిఖార్జునప్రసాదు (ఎస్‌విఎం ప్రసాదు) మెమోరియల్ టోర్నమెంట్స్ పేరుతో క్రీడలను ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, ఆయన సోదరుడు ప్రముఖ పారిశ్రామికవేత్త సామినేని రవిచంద్ నిర్వహిస్తున్నారు. ఏర్పాట్లను ఆదివారం పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్-చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు క్రీడలను ప్రోత్సహించేందుకు చేపట్టిన ఈటోర్నమెంట్స్‌ను ఈనెల 27వ తేదీన రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత



ప్రారంభిస్తారన్నారు. పోటీలు సాయంత్రం గం.5ల నుండి రాత్రి గం.9ల వరకు ఫ్లడ్‌లైట్ల వెలుగులో జరుగుతాయని, మార్చి 1వ తేదీన ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజన శాఖ మంత్రి ఆర్‌కె రోజా విచ్చేస్తారని తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా సామినేని వెంకట మల్లిఖార్జునప్రసాదు (ఎస్‌విఎం ప్రసాదు) మెమోరియల్ టోర్నమెంట్స్ పేరుతో ఉదయభాను, రవిచంద్ సోదరులు క్రీడలు నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి 13 మహిళా కబడ్డీజట్లు ఆహ్వానంపై ఈపోటీల్లో పాల్గొంటున్నాయని, క్రీడాకారులకు భోజన, వసతి సౌకర్యాలను కల్పించటం జరిగిందన్నారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.1 లక్ష, ద్వితీయ బహుమతిగా రూ.75 వేలు, తృతీయ బహుమతిగా రూ.50 వేలు, చతుర్థబహుమతిగా రూ.25 వేలు వంతున బహూకరించనున్నట్లు తెలిపారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కోచ్ గంటా వెంకటేశ్వర్లు, పిడి మన్నె స్వామి, వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆకుల బాజి, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, తన్నీరు నాగేంద్ర, కొలగాని రాము, కఠారి ఆర్యా, కోలపల్లి వెంకటేశ్వరరావు తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.



ఆలయ చైర్మన, ఈవో'లకు 12.5 గ్రాముల బంగారు నత్తు అందచేస్తున్న దాతలు

## దుర్గమ్మకు 12.5 గ్రాముల బంగారు నత్తు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంకు ఖమ్మంకు చెందిన శ్రీకృష్ణ కుటుంబ సభ్యులతో కలసి శ్రీ కనకదుర్గమ్మ అలంకార నిమిత్తం 12.5 గ్రాముల బంగారు నత్తును ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, బచ్చు మాధవీ కృష్ణ తదతరులు పాల్గొన్నారు. దాతలకు దర్శనానంతరం, వేద పండితులు వేదాశీర్వచనం అందచేయగా, ప్రసాదము శేష వస్త్రములు అందచేశారు.



**నిత్యాన్న పథకానికి విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకానికి విజయవాడకు చెందిన పట్నాల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలసి రూ.1,01,116/లు విరాళాన్ని ఆలయ అధికారులకు అందచేశారు. దాతలకు దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ప్రసాదము, శేష వస్త్రం అందచేశారు.

**ఆలయ వసతుల పరిశీలన :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు మరియు పాలక మండలి సభ్యులు బచ్చు మాధవీకృష్ణ, బుద్దా రాంబాబు, సిబ్బందితో కలసి ఆలయ మెట్ల మార్గము నుండి కనకదుర్గా నగర్, ఘాట్ రోడ్డు క్రింద నుండి కొండపైన వినాయకుడి గుడి వరకు వివిధ ప్రదేశాల్లో భక్తుల సౌకర్యార్థం ఉన్న సదుపాయాలు, బస్సులో భక్తులకు సౌకర్యము, కౌంటర్లు, మంచినీటి సౌకర్యము, శానిటేషన్, పార్కింగ్, టోల్‌గేటు, సిబ్బంది డ్రస్ కోడ్, క్లోక్‌రూమ్, రిటైనింగ్ వాల్ తదితర సౌకర్యాలు, వసతులు పరిశీలించారు.

**లోక సంక్షేమానికి సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో ప్రతి ఆదివారం నిర్వహించే సూర్యోపాసన వేదోక్తంగా అర్చకస్వాములు నిర్వహించారు.



ఆదివారం షిరిడీసాయి శతకాన్ని మార్కాపురం ఎమ్మెల్లే నాగార్జున రెడ్డి ఆవిష్కరించిన దృశ్యం

## షిరిడీ సాయిబాబా శతకం ఆవిష్కరణ

**బహు శతక రచయిత శంకరనారాయణకు ప్రశంసల వెల్లువ**

**మార్కాపురం ,ఫిబ్రవరి 26 ,ప్రభాతవార్త:** హాస్యబ్రహ్మ, సీనియర్ జర్నలిస్ట్ శంకర నారాయణ భక్తిరసంలో శతకాలు రాయడం విశేషమని మార్కాపురం ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి కొనియాడారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షిరిడీ సాయిబాబా శతకం ఆవిష్కరణ ఘనంగా జరిగింది. అనంతరం శిరిడీసాయిబాబా మందిరంలో నిర్వహించిన అభినందన సభలో హాస్యబ్రహ్మ శంకరనారాయణను పలువురు ప్రశంసించారు. శతక పరంపరంలో భాగంగా శిరిడీసాయిబాబా మీద శంకరనారాయణ శతకం వ్రాయడం మార్కాపురం శిరిడీ ఆలయ కార్యవర్గ సభ్యులు సొంత విరాళంతో ప్రచురించడాన్ని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ప్రశంసించారు. శిరిడీ ఆలయ వ్యవస్థాపక కార్యదర్శి గోపాలుని హరిహరరావు ఆధ్వర్యంలో మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పేరం సత్యనారాయణ ,కోశాధికారి నాగరాజులు,ఇతర సభ్యులు శంకరనారాయణను ఘనంగాసత్కరించారు. మార్కాపురం వాస్తవ్యులైన శంకర నారాయణ ఈ రచనలు చేయడం సంతోషదాయకమని వారు కొనియాడారు. గతంలో ఆయన చెన్నకేశవస్వామి మీద కూడా శతకం రాసి ఇక్కడే ఆవిష్కరణ చేయడాన్ని హరిహరరావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సి.బాలమురళీక్రిష్ణ, వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు శిరిడీ సాయిబాబా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రయోగాలకు కేరాఫ్ ఆది సాయికుమార్



**హీరోగా 12ఏళ్ల సినీ కెరీర్**

సినిమా ప్రపంచంలో హీరోలు సక్సెస్ అవ్వటం ఒకెత్తయితే ఆ సక్సెస్‌ను కాపాడుకునేందుకు పడేకష్టం ఒకెత్తు.. అభిమానుల అంచనాలు అందుకుంటూ నిర్మాతలకు లాభాలు తెచ్చిపెట్టే హీరోగా నిలదొక్కుకోవటం ఎంతో కష్టం.. అయితే బాలీవుడ్‌కు సాయికుమార్ కుమారడిగా, వారసత్వ హీరోగా ఆది ఎంట్రీ ఇచ్చారు.. ప్రేమకావాలి చిత్రంతో హీరోగా పరిచయం అయ్యారు. తనకంటూ నటుడిగా ఓ ప్రత్యేక ముద్రను వేశారు.. ఆది నటుడిగా కెరీర్‌ను మొదలుపెట్టి నేటికి పన్నెండేళ్లు పూర్తయ్యాయి. ఈ పుష్కర కాలంలో ఆది ఎన్నో ప్రయోగాలు చేశారు. ఫలితంతో సంబంధం లేకుండా తన అభిమానులను అలరించేందుకు విభిన్న జానర్లను ప్రయత్నిస్తూనే వచ్చారు. ఆయన కెరీర్‌లో ప్రేమకావాలి. లవ్‌లీ, సుకుమా రుడు, శమంతకమణి, ఆపరేషన్ గోల్డ్‌ఫిష్, బుర్రకథ, శశి ఇలా అనే రకాల కాన్సెప్ట్‌ల తో సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించారు. గత ఏడాది అయిదు సినిమాలతో అభిమానుల ముందుకు వచ్చారు. కరోనా వల్ల ఆది నటించిన సినిమాలు కాస్త ఆలస్యం అయ్యాయి. దీంతో గత ఏడాది తీన్‌మార్‌ఖాన్, క్రేజీఫెలో బ్లాక్, అతిథి దేవోభవ, టాప్‌గేర్ అంటూ ఇలా వరుసగా ప్రేక్షకుల ముందకు వచ్చారు. చివరిగా వచ్చి టాప్‌గేర్ సినిమాకు కూడ మంచి స్పందన వచ్చింది. ఇపుడు ఆది సాయికుమార్ ఓటిటిలోనూ ఎంట్రీ ఇచ్చారు. పులి మేక అనే వెబ్‌సిరీస్‌లో నటించారు.. ప్రస్తుతం ఈ వెబ్‌సిరీస్ జీ5లో ట్రెండ్ అవుతోంది.. ఫోరెన్సిక్ టీమ్ హెడ్ ప్రభాకర్ శర్మ పాత్రలో ఆది కన్పించిన తీరు, నటించిన సీన్ల గురించి అంతా చర్చించుకుంటున్నారు.. ఓవైపు సినిమాలతో బిజీగా ఉన్నా కూడ ఇలా ఓటిటి లోనూ నటించి ఇపుడు ట్రెండింగ్‌లోకి వచ్చారు. ఇలా ఆది తన పన్నెండేళ్ల కెరీర్‌లోఎన్నో ప్రయోగాలు చేశారు. మంచిసినిమాలు ప్రేక్షకులకు అందించాలనే ప్రయత్నాన్ని మాత్రం ఎపుడూ ఆపలేదు.. త్వరలోనే ఆది నుంచి రాబోతున్న కొత్త ప్రాజెక్టుల వివరాలు అధికారికంగా ప్రకటించనున్నారు.

# 'దిల్ వాలా'

పూలరంగడు, చుట్టాలబ్బాయి వంటి సూపర్‌హిట్ చిత్రాల దర్శకుడు వీరభద్రమ్ చౌదరి దర్శకత్వంలో నరేష్ అగస్త్య హీరోగా డెక్కన్ డ్రీమ్స్ వర్క్స్ బ్యానర్‌పై నభిషేక్ తూము నర్సింహం పటేల్ నిర్మిస్తున్న చిత్రం దిల్‌వాలా, క్రైమ్‌కామెడీ జోనర్‌లో



రూపు దిద్దుకుంటున్న ఈచిత్రం వైజాగ్‌లో కంటిన్యూస్‌గా 20 రోజల షూటింగ్‌తో టాకీపార్ట్ పూర్తిచేసుకుంది. వైజాగ్ షెడ్యూల్‌లో నరేష్ అగస్త్య, రాజేంద్రప్రసాద్, హీరోయిన్ శ్వేత అవస్తి, సెకండ్ హీరోయిన్ ప్రగ్యానైనా, ఆలీ రెజాలపై కీలకసన్నివేశాలతోపాటు ఓ పాటను చిత్రీకరించారు. దీంతో 95శాతం చిత్రీకరణ పూర్తయింది.. మరో రెండు పాటల చిత్రీకరణ మిగిలి ఉంది.. ఈ రెండు పాటలను బ్యాంకాక్‌లో ప్లాన్‌చేస్తున్నారు.ఏప్రిల్‌లో విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నారు.

# 'బలగం' సినిమాలో అద్భుతం జరిగింది

దిల్‌రాజు ప్రొడక్షన్స్ శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మిస్తున్న చిత్రం బలగం.. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్, సుధాకర్‌రెడ్డి , మురళీధర్‌గౌడ్ తదితరులు నటిస్తున్నారు. వేణు ఎల్లండి దర్శకత్వం వహించారు. ఈసినిమా సెన్సార్ పూర్తిచేసుకుంది.. మార్చి 3న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈక్రమంలో సినిమానుంచి మూడవ పాటను విడుదల చేశారు.



ఈపాటను మామిడి హరికృష్ణ విడుదల చేశారు. ఇప్పటిదాకా సినీ ప్రపంచంలో ఎన్నో రకాల చిత్రాలు వచ్చాయని, మెయిన్‌స్ట్రీమ్ కమర్షియల్ ఫార్మాట్‌లో ఓ చక్కటి బతుకు చిత్రాన్ని తీయొచ్చని నిర్మించారన్నారు. ఇది గేమ్ చేంజర్ సినిమా అవుతుందన్నారు. కొత్త ఆలోచనలతో సినిమాను తీశారన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ, ఇప్పటిదాకా నాలుగు షోలు వేశామన్నారు. ఇది సినిమా కాదు జీవితం అని సెన్సార్‌వారు ప్రశంసించినటన్టు తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు భీమ్స్, డైరెక్టర్ వేణు, ప్రియదర్శి మాట్లాడారు.

# నూతన నిర్మాణ సంస్థ ఎఎస్ఆర్ లాంచ్

భారీ బడ్జెట్ చిత్రాలు మాత్రమే థియేటర్లలో విడుదల అవుతూచిన్న బడ్జెట్ చిత్రాలు విడుదలకు నోచుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి వారికి చేయూత నిచ్చేందుకు ముందుకు వచ్చారు ప్రముఖ వ్యాపారవేత్త బి.శ్రీరంగం శ్రీనివాస్. తను చేపట్టిన ప్రతిపనిలోనూ




సక్సెస్ సాధిస్తూ రాణిస్తున్నారు. తనకు సినిమాపై ఉన్న ఆసక్తితో నూతనంగా ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి ఎఎస్ఆర్ పేరుతో సినిమా రంగంలోకి అడుగుపెడుతున్నారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు. ప్రముఖ దర్శకుడు సముద్ర, నిర్మాతలు శోభారాణి, లగడపాటి శ్రీనివాస్, అర్జున్, నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ బి.సత్యనారాయణ,ఎల్‌బి నగర్ పివికె మల్టీప్లెక్స్ అధినేత పి.విజయ్‌కుమార్ తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సంస్థ లోగోను విడుదల చేశారు.

# 'బిగ్ స్నేక్ కింగ్' రిలీజ్ డేట్

ఏలూరు సురేంద్రరెడ్డి సమర్పణలో బుద్ధ భగవాన్ ప్రై.లి. పతాకంపై వస్తున్న సినిమా బిగ్ స్నేక్ కింగ్.. ట్రైలర్‌కు మంచిస్పందన వచ్చింది. ఈ సందర్భంగా సురేంద్రరెడ్డి మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా మార్చి 3న





అన్ని భాషల్లో విడుదల అవుతుందన్నారు. తెలుగులోతాను రిలీజ్ చేస్తున్నానని అన్నారు. కథ విషయానికొస్తే.. చైనాలోని ఒక గ్రామానికి చెందిన లీ.. కొందరు గ్రామస్థులను అక్రమ తవ్వకాల కోసం ఒక గుహ దగ్గరకు వెళతారు. అయితే వారి కారణంగా వందేళ్లుగా నిద్రపోతున్న అతిపెద్ద పాము నిద్ర లేస్తుంది.. దీని నుంచి తప్పించుకునే ప్రయత్నంలో లీ మాత్రమే బతికి బయటపడతాడు.. కొన్ని రోజుల తర్వాత దాన్ని తరిమి కొట్టటానికి గ్రామస్థులు యాగాలు చేయటం ప్రారంభిస్తారు. మహారాజు కుమారుడు చింగ్ చాంగ్ వచ్చి ఆ గ్రామానికి సాయం చేస్తాడు. లీ కుమార్తె మింగ్ యు అతనితో కలిసి గ్రామస్థులను దూరంగా పంపి ఆ పెద్దపామును డైమమైట్ బాంబ్‌తో పంపిస్తారు. చివరగా భూమిపై ఏ ప్రాణికి హాని చేయకూడదని గ్రామస్థులు ప్రతిజ్ఞ చేస్తారు. ఈసిరీస్‌లో వాళ్లు దాదాపు 10 చిత్రాలు చేశారని, వాటిని తానే నెలకి ఒకటి చొప్పున రిలీజ్ చేస్తున్నానని అన్నారు. మార్చి3న తెలుగు ప్రేక్షకులకు ఈచిత్రాన్ని చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు,.

# 'యాంగర్ టేల్స్'ట్రైలర్ రిలీజ్

రోజువారి జీవితంలో అసహనం, చిరాకు, విసుగు తెప్పించే పరిస్థితులు మధ్య కోపాన్ని అనుచుకోవటం, దాచుకోవటం కత్తిమీద సాము వంటిదే అవుతుంది.. అలాంటి విపరీతమైన పరిస్థితుల్లో కొన్ని సంఘటనల మధ్య ఇరుకున్న పాత్రల కోపాలు, ప్రతిచర్యలు స్వభావానుసారంగా ఎలా బయట పడ్డాయి.. వాటివల్ల ఏం జరిగింది.. వంటి ఆసక్తికరమైన సన్నివేశాలతో వాస్తవానికి దగ్గరగా చూపించారు. యాంగర్ టేల్స్ ట్రైలర్.. తిలక్ ప్రభాత దర్శకత్వంలోశ్రీధర్‌రెడ్డి, సుహాస్ నిర్మిస్తున్న ఈచిత్రంలో వాస్తవాలకు దగ్గరగా ఉండే పాత్రల కోసం చుట్టూ తిరిగే కథ .. అత్కంఠభరితమైన స్క్రీన్‌ప్లే, ఆకట్టుకునే నేపథ్య సంగీతం, వెంకటేష్ మహా సుహాస్, బిందు మాధవి, తరుణ్‌భాస్కర్, మడోన్నా సెబాస్టియన్ వంటి భారీ తారగణంతో అనూహ్యమైన అంచనాల మధ్య యాంగర్ టేల్స్ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మార్చి 9న విడుదల కానుందని మేకర్స్ తెలిపారు.



# 'భువన విజయమ్' ఫస్ట్‌లుక్

సునీల్, శ్రీనివాస్‌రెడ్డి, వెన్నెల కిశోర్, ధనరాజ్. నూతన దర్శకుడు యలమంచిలి చరణ్, సుహేమాలయ స్టూడియో మాస్టర్స్, మిర్త్ మీడియా కామెడీ డ్రామా భువన విజయమ్. ఫస్ట్‌లుక్ ను తాజగా విడుదల చేశారు. వేసవిలో విడుదలకు సిద్ధమవుతోంది.. ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను దర్శకుడు వేణు ఉడుగుల విడుదల చేశారు. పోస్టర్‌లో ప్రధాన తారాగణం సునీల్, శ్రీనివాస్‌రెడ్డి వెన్నెల కిశోర్, వైవా హర్ష, బిగ్‌బాస్ వాసంతి థర్టీ ఇయర్స్ పృథ్వీ,, ధనరాజ్ సీరియస్ లుక్‌లో



కన్పించటం క్యూరియాసిటీని పెంచింది.. శ్రీమతి లక్ష్మీ సమర్పిస్తున్న ఈచిత్రంలో గోపరాజు రమణ, రాజ్ తిరందాసు, జబర్దస్త్ రాఘవ, అనంత్, సోనియా చౌదరి , స్నేహల్ కామత్, తదితరులు నటిస్తున్నారు. శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు. వేసవిలో ఈసినిమా విడుదలచేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.




# ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'దోచేవారెవరురా..'

ఐక్యూ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రణవ చంద్ర, మాళవిక సతీషన్ అజయ్ గోష్ తదితరులు నటీనటులుగా సీనియర్ దర్శకుడు శివ నాగేశ్వరరావు దర్శకత్వంలోరూపొందుతున్న చిత్రం దోచే వారెవరురా... బొడ్డు కోటేశ్వరరావు నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో కోట శ్రీనివాసరావు, తనికెళ్ళ భరణి, బెనర్జీ అతిథి పాత్రల్లో కన్పించనున్నారు. ఇప్పటికే దర్శకుడు రాంగోపాల్‌వర్మ విడుదల



చేసిన ఫస్ట్‌లుక్‌కు , రాజమౌళి విడుదల చేసిన టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని మార్చి11న విడుదల కానుంది.. ఈచిత్రం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ విడుదల చేశారు. ఉత్తేజ్, హర్షవర్ధన్, దర్శకుడు ప్రణీత్‌లు యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ విషెస్ తెలిపారు. ఈసందర్భంగా హరీశ్ శంకర్ మాట్లాడుతూ, ప్రతి హీరోలో ఒక డైరెక్టర్ ఉంటాడని, ప్రతి డైరెక్టర్‌లో ఒక హీరో ఉంటాడని అన్నారు. అయితే వీరిలోని వారు వారిలోని వీరు బయటకు రాకూడదు.అని ఒక సందర్భంలో చెప్పారని అన్నారు. అలాగే చాలా మంది సినిమాను సెలక్ట్ చేసుకున్నాం అంటారని, కానీ సినిమా మీద ప్యాషన్ ఉన్నవాడిని సినిమానే.. మనల్ని సెలక్ట్‌చేసుకుంటుందని తప్ప, సినిమాను మనం సెలక్ట్ చేసుకోమని అన్నారు. శివనాగేశ్వర రావుగారు చాలా సెన్సాఫ్ హ్యూమర్ ఉన్న వ్యక్తి అని అన్నారు. తను ఎన్నో మంచి సినిమాలను ప్రేక్షకులకు అందించారన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు శివనాగేశ్వరరావు, చిత్ర నిర్మాత బొడ్డు కోటేశ్వరరావు, నటుడు ఉత్తేజ్, డైరెక్టర్ ప్రణీత్, అజయ్ ఘోష్, చిత్ర హీరో ప్రణవ్ చంద్ర, జెమిని సురేష్, హీరోయిన్ మాళవిక, ప్రణతి తదితరులు మాట్లాడారు.

# 'రావణాసుర' షూటింగ్ కంప్లీట్

మాస్ మహారాజా రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్ వర్మ కాంబినేషన్‌లో అభిషేక్ పిక్చర్స్, ఆర్టీ టీమ్ వర్క్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న హైఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ రావణాసుర.. షూటింగ్ ఆదివారంతో పూర్తయింది.. ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో రవితేజ, హీరో హీరో



యిన్లపై వేసి భారీ సెట్‌లో శేఖర్ మాస్టర్ పర్యవేక్షణలో ఓ పాటను చిత్రీకరిస్తున్నారు. సుధీర్‌వర్మ పర్ఫెక్ట్ ప్లానింగ్ వల్ల షూటింగ్ పార్ట్ అనుకున్న సమయానికి పూర్తయ్యేలా చేసింది. భారీ బడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సుశాంత్ కీలకపాత్రలో కన్పించనున్నారు. అను ఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నగరకర్, పూజిత పొన్నాడ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఏప్రిల్ 7న రావణాసుర చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.

# కవలల బంధం కలకాలం..

**కవలలను పెంచేటప్పుడు తల్లిదండ్రులు సమస్యలెన్నో ఎదుర్కోవలసి ఉంటుంది. భౌతికంగా వారి అవసరాలను తీర్చడంలోనే కాదు. మానసికంగా పరిపక్వతగా పెంచడంలోనూ మెలకువలు పాటించాల్సి ఉంటుంది అంటున్నారు నిపుణులు. అప్పుడే వారి మధ్య బంధం కలకాలం నిలుస్తుందని చెబుతున్నారు.**



కవలల్లో ఏ ఒక్కరినీ మరొకరితో పోల్చకూడదు. కొన్నిసందర్భాల్లో ఇద్దరిలో ఒకరు బలహీనంగా కనిపిస్తే, మరొకరు ఆరోగ్యంగా ఉంటారు. పుట్టుకతోనే ఈ తేడాలు ఇరువురిలో కనిపిస్తాయి. అంతమాత్రాన ఒకరు పూర్తిగా బలహీనమని కాదు. వారి శరీరతత్వం, ఆరోగ్యం వంటివన్నీ ఆధారపడి ఉంటాయి. అటువంటప్పుడు అన్నయ్య చూడు ఎంత బాగున్నాడో.. నువ్వు కూడా ఎక్కువ ఆహారాన్ని తీసుకొని అలాగే ఉండాలనకూడదు. ఒకసారి చదివితేనే అక్క అన్నీ గుర్తుపెట్టుకుంటోంది. నువ్వెందుకు జ్ఞాపకం పెట్టుకోవడం లేదని విమర్శించకూడదు. ఇవన్నీ వారిలో ప్రతికూలతను పెంచుతాయి. తోబుట్టువులపై కోపం పెంచుకునే ప్రమాదం కూడా ఉంది. అమ్మానాన్న మెచ్చుకుంటున్నారని వారిపై అసూయ మొదలవుతుంది. అలాకాకుండా ఇరువురినీ ఒకేలా పరిరక్షిస్తేనే కవలల మధ్య బంధం బలపడుతుంది.

**ఒక్కటిగా..** కవల పిల్లలకు బొమ్మలు కొనిచ్చి. కలిసి ఆడుకొనేలా ప్రోత్సహించాలి. తోటపని, హోంవర్క్, వంటలో సాయం వంటి వాటన్నింటిలోనూ కలిసి చేసేలా చూడాలి. ఏ ఒక్కరిలోనైనా ఆసక్తి లేకపోతే కల్పించి అలవాటు చేయాలి. అలాగే పిల్లలకు వారికంటూ కొంత స్పేస్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. కవలల్లో ఏ ఒక్కరికో సైక్లింగ్, స్విమ్మింగ్ వంటి క్రీడల్లో ఎక్కువ ఇష్టం ఉంటే ప్రోత్సహించాలి. తన స్నేహితులతో కలిసి ఆడుకోవడానికి అనుమతివ్వాలి. అప్పుడే బయటి ప్రపంచం గురించి తెలుసుకుంటారు. తోటివారితో ఎలా మెలగాలో అర్థమవుతుంది. ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని నేర్పిస్తే. మంచి వ్యక్తులుగా ఎదుగుతారు. వీరిలో ఒకరు మంచి మార్కులు తెచ్చుకున్నప్పుడు లేదా ఎవరికైనా సాయం చేసినప్పుడు రెండోవారికి తోబుట్టువును ప్రశంసించడం నేర్పించాలి. ప్రేమ, స్నేహంతోపాటు ఇరువురి నడుమ గౌరవం ఉండేలా పెద్దవాళ్లు అలవాటు చేయాలి. ఇలా పెరిగిన వారిలో ఒకరిని చూసి మరొకరు స్ఫూర్తి పొందుతారు. ఇరువురూ ఉన్నత లక్ష్యాలను సాధించడానికి కలిసి అడుగులేస్తారు. ❑

# వికలాంగులకు హస్తకళ శిక్షణ ..

**నలుగురు సంతానంలో ఇద్దరికి మానసిక వైకల్యం. అయినా ఆ తల్లి కుంగిపోలేదు. హస్తకళల తయారీ ప్రారంభించి మరికొందరి మహిళలకు ఉపాధిని, తన పిల్లల్లాంటి వారికి శిక్షణనిస్తున్నారు. మానసిక వికలాంగురాలైన కుమార్తెనూ ఈ మార్గంలో నడిపించారీమె. ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకొనేలా తీర్చిదిద్దిన గోమతి స్ఫూర్తి కథనమిది.**



నిరుపేద కుటుంబానికి కోడలిగా వచ్చిన గోమతిది తమిళనాడు. తూత్తుకుడి. తొలి సంతానం ఇందూ ఉమా ఎళిలరసికి మానసిక వైకల్యం ఉందని తెలిసి అందరూ నిట్టూర్చారు. గోమతి మాత్రం తన చిన్నారికి తగిన చికిత్సనిప్పించి మిగతావారిలా నైపుణ్యాలను అందించాలనుకొన్నారు. అందుకని భర్తతో కలిసి చెన్నైకి చేరుకున్నారు.

**శిక్షణనిచ్చి...** మానసిక వైకల్యంతో ఇందూ అందరి పిల్లల్లా మాట్లాడలేకపోయేది, నడవలేకపోయేది. 'చెన్నై వచ్చినప్పుడు తెలిసినవాళ్లు లేక చాలా ఇబ్బందిపడ్డా. పాపకు చికిత్స చేయించాలంటే డబ్బు అవసరం. అందుకే ఆర్థికంగా నా కాళ్లపై నేను నిలబడాలనుకున్నా. గ్రీటింగ్ కార్డులు, జనపనార బ్యాగులు, సెంటెడ్ క్యాండిల్స్, పట్టుదారంతో జ్యూవెలరీ, సాంబ్రాణి తయారీ వంటివి చిన్నప్పటి నుంచి తెలుసు. 17 ఏళ్లప్పుడు నేను వేసిన ఒక చిత్రలేఖనాన్ని దివంగత ముఖ్యమంత్రి ఎంజిఆర్‌కు కానుకగా నాన్న తీసుకెళ్లారు. ఆయనకు నచ్చి, తూత్తుకుడి పూంపుహార్ కార్పొరేషన్ నుంచి ఆర్డర్లు వచ్చేలా సిఫారసు చేశారు. ఆ తర్వాత చాలా మంది ప్రముఖులకు పెయింటింగ్స్ వేసిచ్చాను. ఈ అనుభవాలన్నింటితో 2017లో 'ఎళిల్ కరన్ ఎంటర్‌ప్రైజెస్' ప్రారంభించా. ఉత్పత్తులను మొదట చుట్టుపక్కలవాళ్లకు విక్రయించేదాన్ని. అందరికీ నచ్చడంతో మళ్లీ అడిగేవారు. దీంతో మరికొందరు మహిళలకు శిక్షణనిచ్చా. అలా ఇందూకు కూడా నేర్పా. క్రమేపీ తను కూడా నైపుణ్యాలు పెంచుకుంది. బ్యాగులు కుట్టడం, గ్రీటింగ్‌కార్డుల తయారీలో శిక్షణ పొందింది. ఇద తనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది' అంటారు గోమతి.

**అలాంటివారికి..** ఇందూకి వీటి తయారీతో మెదడు చురుకుగా మారి చికిత్సకు దోహదపడింది. సృజనాత్మకంగా ఉత్పత్తులను తయారు చేయడంలో నైపుణ్యాలు పెంచుకుంది. ఈ శిక్షణే ఆమెలో మార్పు తెచ్చిందని వైద్యులు చెప్పడంతో ఆమెలాంటివారికి కూడా గోమతి శిక్షణ ప్రారంభించారు. 'మా అమ్మాయిలాంటివారికి మరికొందరికి డ్రాయింగ్, టైలరింగ్, హస్తకళలు వంటివి ఉచితంగా నేర్పడం మొదలుపెట్టా. ఇందూ తర్వాత పుట్టిన మరో ముగ్గురు పిల్లల్లో కరణ్ విగ్నేష్‌ది కూడా ఇదే సమస్య. తనకూ ఇప్పుడు శిక్షణనిస్తున్నా. మిగతా ఇద్దరిలో కార్తిక్, నాగలక్ష్మి ఉన్నతవిద్యాభ్యాసం చేశారు. అలాగే హెర్బల్ శానిటరీ న్యాప్‌కిన్స్ కూడా తయారుచేస్తున్నాం. తులసి, కలబంద గుజ్జు, వేప, పసుపు వంటి సహజసిద్ధమైనవాటితో రూపొందిస్తున్నాం. ఈ యూనిట్‌లో మాత్రమే 20 మందికిపైగా ఉపాధి పొందుతున్నారు. త్వరలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకూ పంపిణీ చేయనున్నాం. తమిళనాడు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ నుంచి ఆర్డర్లు వస్తున్నాయి. మధురై, తిరుచ్చి, నాగర్‌కొయిల్ ప్రాంతాల్లోనూ వినియోగదారులున్నారు. 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ మల్టిపుల్ డిజెబిలిటీస్'లో ఎనిమిదేళ్లగా మెంటార్‌గా పనిచేస్తున్నా. వికలాంగులతోపాటు వారి తల్లిదండ్రులకు స్వయం ఉపాధి పొందడంలో శిక్షణనిచ్చేదాన్ని' అంటారు గోమతి. ఈ సంస్థ సహకారంతో ఇందూకు నేషనల్ అవార్డుకు దరఖాస్తు చేశారు. వైకల్యంతో తనలాంటివారికి ఉపాధి కల్పిస్తున్న క్యాటగిరీలో ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా ఈ అవార్డును అందుకొంది ఇందు. జాతీయస్థాయిలో అందుకున్న ఈ అవార్డు తన కూతురిలాంటి వారందరికీ అని చెబుతున్న గోమతి కథ స్ఫూర్తిదాయకం కదూ..

# శరీరతాపాన్ని తగ్గించే సొరకాయ

**బరువునుఅదుపులో ఉంచడానికి సొరకాయను తీసుకునే మంచిది పోషకాలను అందిస్తూ.. శరీరతాపాన్ని తగ్గించడంలో సొరకాయని మించింది లేదంటారు పోషకాహార నిపుణులు.**

- సొరకాయలో క్యాలరీలు చాలా తక్కువ. వంద గ్రాముల కాయ నుంచి శరీరానికి అందేవి 15 క్యాలరీలే. నీరు మాత్రం 96 శాతం ఉంటుంది. వీటిల్లో జీర్ణశక్తికి సహకరించే పీచు పుష్కలంగా దొరుకుతుంది. ఇది అతిగా తినే అలవాటుని తగ్గిస్తుంది. శరీర బరువుని అదుపులో ఉంచుతుంది.
- వేసవిలో శరీరంలోని నీరు చెమట రూపంలో బయటకు పోతుంది. నీటి నిల్వలు తగ్గి నిస్సత్తువ ఆవరిస్తుంది. ఈ పరిస్థితి తలెత్తకూడదంటే..



సొరకాయని తరచూ తింటే మేలు. ఇది అతి దాహం తగ్గిస్తుంది.

- శరీరానికి హాని చేసే శ్యాచురేటెడ్ కొవ్వు, కొలెస్ట్రాల్ ఇందులో ఉండవు. వ్యాధి నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి, రైబోఫ్లేవిన్, జింక్, థయమిన్, ఇనుము, మెగ్నీషియం, మాంగనీస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి.
- ఇనుముతో పాటు ఆనపకాయలో ఉండే మిటమిన్ బి,సిలు వ్యాధి నిరోధక శక్తిని పెంచితే దీనిలోని పొటాషియం బిపి పెరగకుండా కాపాడుతుంది. ఒత్తిడిలో ఉన్నప్పుడు దీనిని ఆహారంగా తీసుకుంటే మేలు. కొద్ది మొత్తం లో లభిం చే సూక్ష్మ పోషక ఖని జాలు గుండె జబ్బులు రాకుండా చూస్తాయి.

## సొరకాయ రైతా ! ..



**కావాల్సినవి ..** సొర కాయ తురుము- కప్పు, ఉప్పు-చిటికెడు, నల్ల ఉప్పు- తగినంత

**తయారీ :** సొరకాయ తురుమును ఒక గిన్నెలోకి తీసుకొని అందులో నీళ్ల పోసి, ఉప్పువేసి ఉడికించు కోవాలి. ఆ తర్వాత దీన్ని వడకట్టి, చేతులతో నీటిని పిండేయాలి. ఇప్పుడు కప్పు పెరగు తీసుకొని కాస్త గిలక్కొట్టాలి. ఆ తర్వాత దానికి సొరకాయ తురుము, కారం, జీలకర్ర పొడి, గరం మసాలా, నల్ల ఉప్పు కలపాలి. ఆపై ఈ మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో పెట్టి చల్లబడిన తర్వాత సర్వ్ చేస్తే సరి.. కావాలనుకుంటే ఇందులో కొత్తిమీర కూడా కలుపుకోవచ్చు. దీన్ని గరం మసాలాతో గార్నిష్ చేసి సర్వ్ చేసుకోవాలి. ❑

# మీ చేతుల సౌందర్యం



- చక్కని చక్కని ఆకృతికి తోడు చేతులుకూడా మృదువుగా ఉంటే మరింత అందం చూకూరుతుంది.
- ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం బంగాళాదుంప ఉడికించిన నీటిలో (చల్లారిన తర్వాత) ఒక గంటసేపు చేతులను ఉంచండి.
- మీ చేతులను రాత్రి పడుకొనేముందు పెరుగు, గ్లసరిన్ కలిపిన మిశ్రమాన్ని రాసుకొని పడుకోండి.
- డిటర్జెంట్ సోప్స్ వాడిన వెంటనే నిమ్మరసంలో పెరుగు చేర్చి శుభ్రపరుచుకుంటే చేతులు ఎంతో మృదువుగా ఉంటాయి.
- వీలైనంతవరకు శాండిల్‌సోప్స్ వాడితేనే మంచిది.
- గోళ్ళు కూడా ఎప్పటికప్పుడు అందంగా కట్‌చేసుకొని పాలిష్‌చేసుకుంటే బాగుంటుంది. ❑

# కళ్ల సంరక్షణ కోసం..

**చూడగానే ఎదుటివారిని ఆకర్షించేవి కళ్లే. ఆ కళ్ల సంరక్షణ విషయంలో కొన్ని జాగ్రతలు తీసుకోవడం తప్పనిసరి. అవేమిటంటే..**



- అర టీస్పూను కీరారసంలో కొద్దిగా రోజ్‌వాటర్ కలిపి ఆ మిశ్రమాన్ని కళ్లకు రాసుకొని అలాగే అరగంటసేపు ఉంచుకోవాలి. ఆ తర్వాత చల్లటి నీళ్లతో కళ్లను కడుక్కోవాలి. ఇలా చేస్తే నేత్రాలు అందంగా కనిపిస్తాయి.
- ఎక్కువ సేపు నిద్రపోతే కళ్లకు తగినంత విశ్రాంతి లభిస్తుంది. కళ్లకు అలసట లేకుండా చూసుకోవడం కూడా ముఖ్యమే.
- గ్లాసు నీటిలో ఉసిరిపొడి నానబెట్టి ఉదయాన్నే ఆ నీళ్లతో కళ్లను కడుక్కుంటే కళ్లు స్వచ్ఛంగా కనిపిస్తాయి.
- కళ్ల చుట్టూ ఉన్న ముడతలు పోవాలంటే కళ్ల కింద పాలమీగడ రాసుకొని మసాజ్ చేయాలి. ఇలా చేస్తే ముడతలు పోతాయి.
- బాదం నూనెలో కొంచెం ఆలివ్ ఆయిల్‌ని కలిపి కంటి చుట్టూ ఉండే నలుపు ప్రాంతంపై రాస్తే ఆ నలుపు పోతుంది.
- రోజూ పావుగంటపాటు రెండు చేతులను రెండు కళ్లపై ఉంచుకుని ప్రశాంతంగా కూర్చుంటే కళ్లకు స్వాంతనగా ఉంటుంది.
- ఉప్పు నీటితో కళ్లను కడుక్కుంటే కళ్లు మెరుస్తాయి.

కళ్లకు సంబంధించిన ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నప్పుడు మేకప్‌కు దూరంగా ఉండాలి. ❑

## చెలి చిట్కా

**టొమాటో సూప్‌కు మంచి రంగు రావాలంటే అందులో బీట్‌రూట్ ముక్క వేయాలి.**



# ఆ మచ్చలు పోవాలంటే..

**మెటిమల వల్ల ఏర్పడ్డ మచ్చలు ముఖ కాంతిని దెబ్బతీస్తాయి. అయితే కొన్ని చిట్కాల ద్వారా ఆ మచ్చలను పోగొట్టవచ్చు.**

- ఒక చిన్నసైజు దోసకాయ, ఒక కప్పు ఓట్‌మీల్‌ను తీసుకుని మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఇందులో నుంచి కొంచెం పేస్టు తీసుకుని దానికి ఒక టీస్పూన్ పెరుగు కలిపి ముఖానికి పట్టించాలి. అరగంటపాటు అలా వదిలేసి తరువాత నీటితో శుభ్రం చేసుకోవాలి.
- కొన్ని నారింజ తొక్కలను పేస్టులా చేసి ముఖంపై మెటిమలున్న చోట అప్లై చేయాలి. అరగంటపాటు అలా వదిలేసి తరువాత కడిగేసుకోవాలి. తరచుగా ఇలా చేయడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది.



- కలబంద మచ్చలను పోగొట్టడంలోనూ సమర్థవంతంగా పనిచేస్తుంది. కలబంద గుజ్జున మెటిమలున్న చోట రాస్తే సరిపోతుంది.
- మూడు టేబుల్‌స్పూన్ల షుగర్, ఒక టేబుల్ స్పూన్ మిల్క్, పౌడర్, ఒక టేబుల్‌స్పూన్ తేనె కలిపి ఆ మిశ్రమంతో ముఖంపై మెల్లగా మర్దన చేయాలి. పావుగంట తరువాత నీటితో కడిగేసుకోవాలి.
- తాజా బొప్పాయి పండును తీసుకుని గుజ్జుగా చేసి ముఖానికి పట్టించాలి. పావుగంట తరువాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఆరినక ఒక రోజు ఇలా చేయాలి.
- గ్రేప్స్‌ని రెండు ముక్కలుగా కట్‌చేసి వాటితో ముఖ్యంపై నెమ్మదిగా రబ్ చేయాలి. తరువాత చల్లటి నీటితో ముఖాన్ని కడుక్కోవాలి.
- టొమాటోలో నెచురల్ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. టొమాటోను రెండు ముక్కలుగా కట్‌చేసి మెటిమలున్న చోట పెట్టాలి. రోజులో రెండుసార్లు ఇలా చేయడం వల్ల మెటిమలు మాయమవుతాయి. ❑

# పరమేశ్వర నివాసం



శివుడు కైలాస పర్వతం మీద ఉంటాడని అం దరికీ తెలిసిందే. అయితే ఆ పరమేశ్వరుడు నివశించే ప్రాంతమంతా ఎంత శోభాయ మానంగా ఉంటుంది? దేవ కూట పర్వతం సువర్ణ సహిత వైఢూర్య, మాణిక్య నీల గోమేధిక కాంతులతో విరాజిల్లుతుంటుంది. భూతవనం ఎంతో ప్రశాంతంగా చంపక, అశోక, పున్నాగ, వకుళ పారి జాతాది వృక్షాలతో నిండిఉంటుంది. ఆ వృక్షాల మీద అనేక రకాల పక్షులు మధుర ధ్వనులు చేస్తూ ఉంటాయి. సుగంధ భరిత పుష్పాలు నేలమీద రాలి కావాలని ఎవరో అలంకరించినట్టుగా ఉంటాయి. అక్కడక్కడ పుష్పాసనాలు కనిపిస్తాయి. చక్కటి సాధు జంతువులు ఆ వనమంతా స్వేచ్ఛగా తిరుగు తుంటాయి. స్వచ్ఛ జలాలతో ప్రవ హించే నదులు, సెలయేళ్లు పరిసరా లకు శోభను కలిగిస్తూ ఉంటాయి. నున్నగా ఉండి పెద్ద పెద్ద మానుల తోనూ, విస్తరించిన కొమ్మలతోనూ ఉండే వృక్షాలు దట్టమైన నీడను కల్పిస్తూ ఉంటాయి. దేవదేవుడైన శంకరుడి మందిరం మణి విభూషితం గానూ, బంగారు మయంగానూ, స్ఫటిక నిర్మితం గానూ ఉన్న గోపురాలతో అలరా రుతూ ఉంటుంది. అక్కడ పట్టు వస్త్రాలను కప్పి ఉన్న మణిమయ సింహాసనా లు ఉంటా యి. ఆ సింహాస నాలపైనే పరమేశ్వరుడు ఆసీనుడై ఉంటాడు. బ్రహ్మ, ఇంద్ర, ఉపేంద్రుల తో పూజలందుకుంటున్న భూతేంద్రులు, ప్రమథ గణాలు అక్కడ ఉంటాయి. భూతేంద్రులు, సిద్ధులు, ప్రమథులు, రుషులు, గంధర్వులు, బ్రహ్మాది దేవ తలు మంగళ వాద్య రవళుల నడుమ నిత్యం పరమే శ్వరుడిని కొలుస్తూ ఉంటారు. అక్కడికి సమీపంలో యక్షేశ్వ రుడైన కుబేరుడు నివసిస్తూ ఉంటాడు. కుబేర నగరంలో కోటి సంఖ్యలో యక్షులతోపాటు పుణ్యాత్ములు నివసిస్తుంటారు. కేబుర శిఖరం నుంచి మందాకినీ నది ప్రవహి స్తూ ఉంటుంది. ఆ నదిలోకి దిగేందుకు అనువుగా కావలసిన చోట్ల బంగారు మెట్లు నిర్మితమై ఉంటాయి. మందాకిని నదిలో సుగంధ భరిత పుష్పాలు వికసించి మనోహరంగా ఉంటాయి. యక్ష, గం ధర్వ, అప్సర స్త్రీలు, దేవ, దానవ, కిన్నెరులు ఆ నదిలో ఆనందంగా సాన్న పానాలను చేస్తుం టారు.



మందాకినీ నదికి ఉత్తరభాగంలోను, కనక నందానది కి తూర్పు భాగంలోనూ నందా నదికి నైరుతి దిక్కున ఉండే రుద్రపురిలో సాంబసదాశివుడు అమ్మవారితో హాయి గా విహరిస్తుంటాడు అని లింగ పురా ణం ఇలా శివనివాస స్థానాన్ని పేర్కొంటోంది. ❑

# పచ్చదనాన్ని అతికిద్దాం !

**చూడ్డానికి పచ్చగా ప్రకృతిని తలపించే.. కృత్రిమ మాస్ రాక్స్‌తో ఇంటిని పచ్చదనంతో నింపేయొచ్చు అంటున్నారు ఇంటీరియర్ నిపుణులు.**



మాస్‌రాక్స్‌ను పలు రకాల పరిమాణాల్లో ఎంపిక చేసుకోవాలి. వాటిని ముందుగది టీపాయిపై సర్ది, వాటిపై పక్షుల బొమ్మలను అక్కడక్కడా ఉంచితే చాలు. అలాగే పొడవెక్కువగా, వెడల్పు తక్కువగా ఉండే ఒక చెక్క ఫ్రేంను తీసుకొని ఇందులో ఈ రాళ్లను జిగురుతో అంటించాలి. ఆరిన తర్వాత రంగురంగుల ప్లాస్టిక్ పూలను డిజైన్‌గా అంటించి ఆరనివ్వండి. దీన్ని ముందుగది గోడకు తగిలిస్తే చాలు. ఆకర్షణీయంగా మారుతుంది.



పూలు లేకుండా మొత్త మంతా ఈ రాళ్లను సర్దిన ఫ్రేంలను సోఫా, దివాన్ వెనుక తగిలించినా చాలు. చక్కని లుక్ వస్తుంది.

**ఆడవిలా..** చిన్నచిన్న ఫ్రేంలను రెండింటిని ఎంపిక చేసుకొని మొత్తం రాళ్లను పేర్చాలి. వాటి వెనుక ప్లాస్టిక్ చెట్ల కొమ్మలు, ఊడలు అంటించాలి. ఈ ఫ్రేంలను హాల్ లేదా పడకగదిలో గోడకు తగిలిస్తే చాలు. సహజ అటవీ వాతావరణం నట్టింట్లో ఉన్నట్లు అనిపిస్తుంది.అలాగే ఈ రాళ్లూ, కృత్రిమ మొక్కలు, ఆకులతో అద్దానికి ఓ పక్కగా అలంకరిస్తే, ప్రాంతమంతా ప్రత్యేకంగా మారిపోతుంది. ❑

**రచనలకుఆహ్వానం:** మార్చినెల 8వ తేదీన 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా మహిళల సమస్యలు,వాటి పరిష్కారాలు, మహిళలు సాధిస్తున్న విజయాలు, ప్రస్తుత మహిళల స్థితిగతులపై వ్యాసాలు రాసి పంపించగలరు. పేపర్‌కు ఒకసైడు మాత్రమే, నాలుగు పేజీలకు మించకుండా రాయగలరు. వీటిని 'చెలి'పేజీలో ప్రచురిస్తాం.

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్ , హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com



# పాక్‌స్టేడియంలో దొంగలుపడ్డారు..

## సెక్యూరిటీ కెమెరాల చోరీ

**కరాచి:** పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో వింత సంఘటన చోటుచేసుకుంది. లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో పిఎస్‌ఎల్‌మ్యాచ్‌నిర్వహించేందుకు ఏర్పాట్లుచేసారు. అక్కడ సిసిటివి కేమేరాలు కూడా ఏర్పాటుచేసారు. మ్యాచ్‌లైవ్ టెలికాస్ట్‌కోసం సామగ్రిని కూడా సిద్ధంచేసారు. ఈ విషయం తెలుసుకున్న కొందరికి ఆ సామగ్రిపై కన్నుపడింది. భద్రతకోసం ఉంచిన ఎనిమిది సెక్యూరిటీ కెమేరాలను కొందరు దొంగలు దోచుకెళ్లారు. వీళ్లు తీసుకెళ్లడం స్టేడియం బయట ఉన్న సిసి కెమేరాల్లో రికార్డయింది. ఈ కెమేరాలతోపాటు మ్యాచ్‌లను లైవ్ టెలికాస్టింగ్‌చేసేందుకు ఉపయోగించే రికార్డింగ్ మానిటర్‌లను కూడా దొంగలు ఎత్తుకెళ్లారు. వీటి విలువ కొన్ని లక్షల్లోనే ఉంటుందని స్టేడియం నిర్వాహకులు చెప్పారు. కేసునమోదుచేసిన పోలీసులు దర్యాప్తుప్రారంభించినా నిందితులు ఎవరూ కూడా పోలీసులకు చిక్కలేదు. పిఎస్‌ఎల్ లీగ్‌లో సెక్యూరిటీ సమస్యలు ఎక్కువ ఉన్నాయి. మ్యాచ్‌లు జరుగుతున్నప్రతిచోటా ఈ సమస్యలు ఎదురవుతున్నాయి. పాక్ సూపర్‌లీగ్ నిర్వాహకులు ప్రభుత్వానికి నయాపైసా కూడా ఇవ్వలేదని తేలింది. దాంతో పంజాబ్‌ప్రభుత్వం ఈమ్యాచ్‌లకు సెక్యూరిటీ ఇచ్చేందుకు నిరాకరిస్తోంది.

# స్వదేశంలో మ్యాచ్‌లకు వైస్ కెప్టెన్ అనవసరం

### టీమిండియా మాజీకోచ్ రవిశాస్త్రి

**న్యూఢిల్లీ:** టీమిండియా బ్యాటర్ కెఎల్‌రాహుల్ కొంతకాలంగా ఫామ్‌కోల్పోయి పరుగులు రాబట్టడానికి ఇబ్బందులు పడుతున్నాడు. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఇప్పటివరకూ జరిగిన రెండు టెస్టుల్లోను విఫలం అయ్యారు. ఈ క్రమంలోనే మిగిలిన రెండు టెస్టులకు జట్టుని ప్రకటించిన బిసిసిఐ కెఎల్‌రాహుల్ పేరుపక్కన వైస్‌కెప్టెన్ ట్యాగ్ తొలగించింది. ఆబాధ్యతలు మరెవ్వరికీ ఇవ్వలేదు. రోహిత్‌కు ఇపుడు డిప్యూటీగా ఎవరు వస్తారన్న చర్చ నడుస్తోంది.



కొందరు మాజీలు జడేజా పేరుసూచిస్తుంటే మరికొందరు అశ్విన్‌పేరును చెపుతున్నా రు. అయితే స్వదేశంలోజరిగే ఈ సిరీస్‌కు వైస్ కెప్టెన్ అవసరం లేదని భారత మాజీ కోచ్‌రవిశాస్త్రి వెల్లడించాడు. వైస్‌కెప్టెన్ ఫామ్‌లో లేనపుడు తుది జట్టు ఎంపిక క్లిష్టతరంగా ఉంటుందన్నాడు. కెఎల్ రాహుల్ ఫామ్ ఆతడి మానసికస్థితిగురించి జట్టు యాజమాన్యానికి తెలుసని శాస్త్రి అన్నాడు. మంచిఫామ్‌లో ఉన్న శుభ్‌మన్‌గిల్‌ని ఎలా ఉపయోగించుకోవాలనేదానిపై టీమ్‌మేనేజ్‌మెంట్ స్పష్టతతో ఉందన్నాడు. టీమిండియాకు వైస్‌కెప్టెన్ అవసరం లేదన్న నమ్మకం ఎప్పుడూ ఉందని,వైస్‌కెప్టెన్ ఆడకపోతే ఆతడి స్థానం ఎవరైనా తీసుకోవచ్చని, స్వదేశంలో మ్యాచ్‌లకు వైస్‌కెప్టెన్ ఉండాల్సిన అవసరం లేదన్నాడు. భారత్‌లో ప్రతిభకు కొదవలేదని, ఆటగాడు జట్టులో కొనసాగాలంటే నిలకడగా రాణించాలనిచెప్పాడు. ఫామ్‌లో లేనపుడు ఆటగాళ్లు కొంత విరామం తీసుకోవడం మంచిదని విరామంతర్వాత వారు బలంగాపుంజుకునిరాణిస్తారన్నాడు. తాను కోచ్‌గా ఉన్నపుడు ఫామ్‌లో లేనందుకు పుజారాను తప్పించామని, తర్వాత జట్టులోకి వచ్చిన ఆతడు శతకాలు బాదాడని గుర్తుచేసాడు. కెఎల్‌రాహుల్‌ని పక్కనపెట్టామని, అనంతరం బలంగా తిరిగొచ్చి రాణించాడన్నాడు.

# ఒకే ఒక్కపరుగుతో చివరినిమిషంలో గెలుపు

## సౌత్ ఆస్ట్రేలియాపై టాస్మానియా విక్టరీ

**హోబర్ట్:** ఆస్ట్రేలియా వుమన్స్ నేషనల్ క్రికెట్‌లీగ్ ఫైనల్ మ్యాచ్‌లో ఆసక్తికర పరిణామాలు జరిగాయి. మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠతో నడిచింది. దక్షిణ ఆస్ట్రేలియా టాస్మానియా జట్లమధ్య జరిగిన ఈ ఫైనల్‌మ్యాచ్ ఆసాంతం ఉత్కంఠను రేకెత్తించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన టాస్మానియా నిర్ణీత 50 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌట్ అయింది. తర్వాత వర్షం ఆటంకంతో మ్యాచ్‌ను 47 ఓవర్లకు కుదించి డక్‌వర్త్‌లూయిస్ పద్ధతిలో దక్షిణ ఆస్ట్రేలియాకు 243 పరుగుల టార్గెట్ ఇచ్చారు. ఈ క్రమంలో చివరినిమిషం వరకూ సౌత్‌ఆస్ట్రేలియా గెలుపుదిశగా సాగింది. చివరి ఓవర్‌కుముందుసమీకరణలు మారిపోయాయి. చివరి ఓవర్‌లో దక్షిణ ఆస్ట్రేలియా విజయానికి నాలుగుపరుగులు కావాలి.చేతిలో ఐదు వికెట్లు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో సౌత్ ఆస్ట్రేలియా జట్టు గెలుపు ఖాయం అనుకున్నారు. సౌత్ ఆస్ట్రేలియా జట్టు చివరి ఓవర్‌లో ఐదు వికెట్లు నష్టపోయి కేవలం ఒకే ఒక్కపరుగుమాత్రమే చేసి పరుగు తేడాతో ఓటమి పాలయింది. టాస్మానియా బౌలర్ కోయటే ఆఖరి ఓవర్‌లో మ్యాజిక్‌చేసింది. కేవలం ఒక్కపరుగు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీయడంతోపాటు రెండురనౌట్లుచేసి తన జట్టును వరుసగా రెండో ఏడాదికూడా ఛాంపియన్‌గా నిలిపింది.



# ఉజ్జయిని దేవాలయంలో రాహుల్ పూజలు



**ఇండోర్:** ఫామ్‌లేక సతమతం అవుతున్న టీమిండియా స్టార్ ఓపెనర్ కెఎల్‌రాహుల్ దేవాలయాలు సందర్శిస్తున్నాడు. గడ్డుపరిస్థితులనుంచి బైటపడేందుకు పూజలుచేస్తున్నాడు. బాలివుడ్‌స్టార్ సునీల్‌శెట్టికుమార్తె అతియాశెట్టిని పెళ్లాడిన రాహుల్ తన ఫామ్‌లేమిపై నిరాశతో ఉన్నాడు. ఢిల్లీ టెస్టు మూడురోజుల్లోనే ముగియడంతో భారత ఆటగాళ్లకు బిసిసిఐ ఆరురోజులు విశ్రాంతి ఇచ్చింది. దీనితో రాహుల్ తన ఫ్యామిలీతో గడుపుతున్నాడు. సతీమణి అతియాశెట్టితోకలిసి ఇండోర్‌కసమీపంవలోనే ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం ఉజ్జయిని మహాకాళేశ్వర్ ఆలయాన్ని దర్శించుకున్నాడు. రాహుల్ అతియాతోపాటు కుటుంబసభ్యులు కూడా పాల్గొన్నారు. తెల్లవారుఝామున శివుడికి ఇచ్చే భస్మ హారతిలో రాహుల్ అతియా దంపతులు పాల్గొన్నారు. నవగ్రహాల పూజలుకూడాచేసారు. ఇండోర్‌వేదికగా మార్చి ఒకటినుంచి మూడో టెస్టుప్రారంభం అవుతుంది. రాహుల్‌కు చివరిఛాన్స్‌గా తుదిజట్టులోకి తీసుకోనున్నారు. ఈ మ్యాచ్ విఫలం అయితే రాహుల్‌కెరీర్‌ప్రమాదంలోపడినట్లే. దక్షిణాఫ్రియాలోని సెంచూరియన్ వేదికగా సెంచరీచేసిన తర్వాత రాహుల్ ఒక్క ఇన్నింగ్స్‌కూడా చెప్పుకోదగిన రీతిలో లేదు. ఆ మ్యాచ్‌తర్వాత రాహుల్‌సగటు 15.90 మరీ దారునంగా ఉంది. గడచిన పది ఇన్నింగ్స్‌లో రాహుల్ కనీసం 30 పరుగులుకూడాచేయలేదు.



# అశ్విన్‌ను ఊరిస్తున్న అరుదైన రికార్డు

**ఇండోర్:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య జరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీ మూడో టెస్టులో స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ను అరుదైన రికార్డు ఊరిస్తోంది. ఈ ట్రోఫీలో అశ్విన్‌మరో తొమ్మిది వికెట్లు తీస్తే అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా ఈట్రోఫీలో రికార్డుసాధిస్తాడు. ఇప్పటివరకూ ఈరికార్డులో అనిల్‌కుంబ్లే 111 వికెట్లతో టాప్‌లో ఉన్నాడు. కానీ ఇప్పటికే బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో 103 వికెట్లుతీసిన రవిచంద్రన్ అశ్విన్ మరో తొమ్మిది వికెట్లు తీసి అనిల్‌కుంబ్లే రికార్డునుబ్రేక్‌చేసేందుకు పట్టుదలతో ఉన్నాడు. అశ్విన్,జడేజా వ్యక్తిగత రికార్డుల్ని ఎక్కువ పట్టించుకుంటారని కెప్టెన్‌రోహిత్‌శర్మ ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే. నాగ్‌పూర్‌వేదికగా జరిగిన తొలిటెస్టులో అశ్విన్ ఎనిమిది వికెట్లు తసీప్తే భారత జట్టు ఇన్నింగ్స్ 132 పరుగులతేడాతో విజయం సాధించింది. ఢిల్లీ టెస్టులోనూ అశ్విన్ ఆరువికెట్లు తీస్తే టీమిండియా ఆరువికెట్ల తేడాతో గెలిచింది. ఇండోర్‌పిచ్‌కూడా స్పిన్‌కు అనుకూలించినా అశ్విన్‌ను ఎదుర్కొనడం ఆసీస్ బ్యాటర్లకు కష్టమే. దానికతోడు నాలుగు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే 0:2తో వెనకబడిన ఆసీస్‌జట్టు ఒత్తిడిలో ఉంది. ఇప్పటికే నలుగురు ప్లేయర్లు స్వదేశానికి వెళ్లిపోయారు. పాట్‌కమిన్స్, డేవిడ్ వార్నర్, జోష్ హేజిల్‌వుడ్‌లు, స్పిన్నర్ ఆస్టిన్ ఆగర్‌లు వెనక్కిపోయారు.

# అరుదైన రికార్డుకు చేరువగా రోహిత్‌శర్మ



**న్యూఢిల్లీ:** భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ అరుదైన రికార్డుముంగిట ఉన్నాడు. ఆస్ట్రేలియాతో ప్రస్తుతం బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో టీమిండియా తలపడుతుండగా ఇప్పటికే ముగిసిన తొలిరెండు టెస్టుల్లోనూభారత్ గెలిచింది. ఇక మూడో టెస్టుమ్యాచ్ ఇండోర్‌వేదికగా మార్చి ఒకటిన ప్రారంభం కానుంది. మూడో టెస్టులోభారత్‌జట్టు గెలిస్తే కెప్టెన్ రోహిత్‌శర్మ ఖాతాలో అరుదైన రికార్డు చేరుతుంది. భారత జట్టు పగ్గాల్ని కోహ్లీనుంచి అందుకున్న రోహిత్‌శర్మ ఇప్పటివరకూ నాలుగు టెస్టుల్లో టీమిండియాని నడిపించాడు. నాలుగు టెస్టుల్లోను భారత్ జట్టు విజయం సాధించింది. ఇండోర్‌టెస్టుమ్యాచ్ ఐదోదికాగా ఈ మ్యాచ్‌లో గెలిస్తే భారత క్రికెట్ చరిత్రలో కెప్టెన్‌గా ఐదు టెస్టుల్లో విజయాలు సాధించిన తొలి క్రికెటర్‌గా రోహిత్‌శర్మ రికార్డుసాధిస్తాడు. మాజీ కెప్టెన్లు సౌరవ్ గంగూలీ, మహేంద్రసింగ్‌ధోనీ, విరాట్‌కోహ్లీకి ఈరికార్డుసాధ్యం కాలేదు. రోహిత్‌శర్మ సాధిస్తే ఆతడే నంబర్‌వన్ రికార్డు హోల్డర్‌గా ఉంటాడు. భారత్ జట్టు ఇప్పటికే 2:0తో ఆధిక్యంలో ఉంది. తొలిరెండు టెస్టుల్లో భారత స్పిన్నర్లు జడేజా, అశ్విన్ దెబ్బకి ఆస్ట్రేలియా బ్యాటర్లు విలవిల్లాడారు. ఇండోర్‌పిచ్‌కూడా స్పిన్‌కు అనుకూలించే సూచనలున్నాయి. దాంతో ఈమ్యాచ్‌లోనూ టీమిండియానే గెలుస్తుందన్న అంచనాలు ఎక్కువయ్యాయి.

# ఐపిఒకు మీషో మెగా ప్లాన్..

**ముంబై, ఫిబ్రవరి 26:** ఇ-కామర్స్ రంగంలో దేశీయ సంస్థ మీషో వేగంగా ముందుకు సాగుతోంది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఈ స్టార్టప్ విజయవంతంగా వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఫండింగ్ వింటర్ కారణంగా దేశంలోని స్టార్టప్ కంపెనీలు ప్రస్తుతం ఫండింగ్ క్రంచ్



ఎదుర్కొంటున్నాయి. ఈ క్రమంలో మీషో చివరగా నిధుల సేకరణ దాదాపు 15 నెలల క్రితం సెప్టెంబరు 2021లో నిర్వహించింది. అప్పట్లో ఫిడిలిటీ ఇన్వెస్ట్‌మెంట్స్, బి కేపిటల్ గ్రూప్ నేతృత్వంలో 570 మిలియన్ డాలర్లు సిరీస్ ఎఫ్ రౌండ్‌ను సేకరించింది. దీనికి ఆరు నెలల ముందు సిరీస్ ఇ రౌండ్ కింద సాఫ్ట్ బ్యాంకు విజన్ ఫండ్ నేతృత్వంలో 300 మిలియన్ డాలర్లను సేకరించింది. ఫండింగ్ శీతాకాలం మధ్య బెంగళూరుకు చెందిన మీషో తన తదుపరి రౌండ్ నిధుల సమీకరణ కోసం ముఖ్యంగా చివరి దశ డీల్స్ విషయంలో కంపెనీ సహ వ్యవస్థాపకుడు, సిఇఒ విదిత్ ఆత్రే నిరుత్సాహంగా ఉన్నారు. అయితే ప్రస్తుతం మీషో ఒక రౌండ్ నిధుల కోసం

ఈక్విటీ మార్కెట్ నుంచి సేకరించే అవకాశం ఉందని ఆత్రే అన్నారు. అయితే వీలైనంత త్వరగా లాభదాయకత సాధించాలనేది కంపెనీకి 2023లో ఉన్న లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఇది జరిగితే బయటి నుంచి నిధులను సేకరిం

చాల్సిన అవసరం చాలా తక్కువగా ఉంటుందని వివరించారు. ఇ-కామర్స్ స్టార్టప్ మీషో దేశీయ, గ్లోబల్ ఇన్వెస్టర్ల నుంచి అత్యధి కంగా ఒక బిలియన్ డాలర్ల వెంచర్ కేపిటల్‌ను సేకరించిన స్టార్టప్‌లలో ఒకటిగా ఉంది. ఆగస్టు 2019-సెప్టెంబరు 2021

మధ్య కాలంలో కంపెనీ విలువ 700 మిలియన్ డాలర్ల నుంచి 4.9 బిలియన్లకు చేరుకుంది. అయితే కంపెనీ ప్రస్తుతం లాభదాయకంగా మారినవెంటనే ఐపిఒకు వెళ్లేందుకు సిద్ధంగా ఉందని సమాచారం. రానున్న కొన్ని నెలల్లోనే కంపెనీ లాభదాయకతమైనదిగా మారుతుందని యాజమాన్యం ఆశిస్తోంది.

ప్రయత్నించాల్సిన అవసరం లేదని ఆయన వెల్లడించారు. 2021లో తమకు అవసరమైన దానికంటే ఎక్కువ డబ్బును సేకరించడం తమ అదృష్టమని ఆయన వెల్లడించారు. కావాల్సిన దానికంటే ఎక్కువ నిధులు బ్యాంకుల్లో ఉన్నాయని, వాటితో వ్యాపారాన్ని ఆరోగ్యకరంగా నిర్వహించగలమని స్పష్టం చేశారు. రానున్న కాలంలో తదుపరి రౌండ్ నిధులను ఐపిఒ రూపంలో

# టెలికంలోనూ ఉద్యోగుల కోత షురూ

**ముంబై, ఫిబ్రవరి 26:** ఆర్థిక మాంద్యం భయాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్‌లు కొన సాగుతున్నాయి. అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు కూడా ఉద్యోగులను తొలగించక తప్పని పరిస్థితి నెలకొం దని చెబుతున్నాయి. ఖర్చులను తగ్గించుకునేందుకు కంపెనీలు నానా బాధలు పడుతున్నాయి. ఐటి సంస్థలే కాకుండా ఇతర రంగాలకూ ఈ ట్రెండ్ విస్తరిస్తోంది. తాజాగా ఈ లిస్టులోకి మరో కంపెనీ వచ్చి చేరింది. 8వేలకు పైగా సిబ్బందిని సాగనంపనున్నట్లు ప్రకటించింది. భారీ ఎత్తున ఉద్యోగులను తొలగించనున్నట్లు టెలీకమ్యూనికేషన్ పరికరాల తయారీ సంస్థ ఎరిక్సన్ తెలిపింది. ఖర్చులు తగ్గించుకునే చర్యల్లోభాగంగా ప్రపంచవ్యాప్తంగా 8,500 మంది సిబ్బందిని ఇంటికి పంపనున్నట్లు వెల్లడించింది. ఇందులో అదనంగా స్వీడన్‌లోని తన శ్రామిక శక్తిలో దాదాపు 1,400 మందిని తీసివేయాలని చూస్తున్నట్లు చెప్పింది. ఇప్పటివరకు టెక్ కంపెనీల నుంచి ఎక్కువగా వింటున్న లేఆఫ్‌లు, ప్రస్తుతం టెలికం పరిశ్రమకూ వ్యాపించినట్లు అర్థమవుతోంది. 'ఆయా దేశాల్లోని స్థానిక చట్టాలను అనుసరించి ఉద్యోగుల తొలగింపు కొంత భిన్నంగా ఉంటుంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లోని సిబ్బందికి విషయం తెలిపాం' అని కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ బోర్జే ఎఖోల్మ్ తన మెమోలో తెలిపారు. వరుసగా నాలుగవ త్రైమాసికం లోనూ సంస్థ ఆదాయం అంచనాలను అందుకోవడంలో విఫలమైంది. 5జి పరికరాల అమ్మకాల్లో అధిక మార్జిన్ ఉన్న అమెరికాలోనూసేల్స్ మందగించాయి. తద్వారా ఈయేడాది చివరి నాటికి 880 మిలియన్ డాలర్ల ఖర్చు తగ్గించుకోవాలని కంపెనీ చూస్తోంది. ఇందులో భాగంగానే లేఆఫ్‌ల నిర్ణయం తీసుకుంది. ఖర్చులను తగ్గిం చుకోవడం కోసం ఉద్యోగుల సంఖ్యను కుదించడంతో పాటు కన్సల్టెంట్లు, రియల్ ఎస్టేట్ విభాగాల్లోనూ పొదుపు చర్యలు ప్రారంభించినట్లు కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ కార్ల్ మెల్లాండర్ గతంలో తెలిపారు.



# భారత్‌లోకి మరో ఇ-కామర్స్ దిగ్గజం

**ముంబై, ఫిబ్రవరి 26:** భారత్‌లోకి మరో ఇ-కామర్స్ దిగ్గజం అడుగుపెట్టిం ది. లిస్బన్ కేంద్రంగా నడిచే జూమ్ భారత్‌లోని ఎనిమిది నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించింది. ముంబై, న్యూఢిల్లీ, ఇండోర్, సూరత్, జైపూర్, రూర్కీ, లుధియానాలలో స్థానిక వ్యాపారులు, ఎగుమతిదారుల కోసం ఒక వేదికను ప్రారంభించింది. ఇందులో ఇప్పటికే 350 మందికిపైగా వ్యాపారులు నమోదు చేసుకున్నారు. వీరిలో సగం మంది డైరెక్ట్ టు కస్టమర్ వ్యాపారాల్లో ఇంతకుముందు ఎప్పుడూ తమ ఉత్పత్తులను గ్లోబల్ మార్కెట్‌లో విక్రయించలేదు. వారంతా ఇప్పుడు జూమ్ ద్వారా మొదటిసారి అంతర్జాతీయ మార్కెట్‌లను చేరుకోగలిగారని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ఫ్యాషన్, జ్యుయెల్లరీ, క్రిస్టల్ హీలింగ్, హెల్త్ అండ్ బ్యూటీ, హెల్త్ సప్లిమెంట్స్, స్కిన్ కేర్, హెయిర్ కేర్, ఉమెన్స్ ఫ్యాషన్, యాక్సెసరీస్ వంటి విభాగాల్లో ఉత్పత్తులను అందిస్తోన్న



ఈ జూమ్ కంపెనీ భారత్‌లో హెల్మెట్‌లు, కవచాలు, తేనెటీగల పెంపకందారుల ఉత్పత్తులు, గుర్రాలకు జీనులు, వివిధ రకాల రత్నాలు, తివాచీలు, సాంప్రదా య వస్త్రాల వంటి ఉత్పత్తుల విక్రయాలను ప్రారంభించింది. తాము 2022 ప్రారంభం నుంచే భారత్‌లోని వ్యాపారులతో అనుసం ధానం కోసం ప్రయత్నిస్తున్నామని, ఇందులో పూర్తిగా విజయవంతం కాకపోయినప్పటికీ టాప్-5 కొత్త కంపెనీలలో ఒకటిగా నిలిచామని కంపెనీ ఆసియా-పసిఫిక్ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ తెలిపారు. జూమ్ ఇ-కామర్స్ కంపెనీని 2016లో లాట్వియాలో స్థాపించారు. 2023 నాటికి భారత్ ఈ సంస్థకు టాప్2 గ్లోబల్ మార్కెట్‌గా నిలుస్తుందని, దీని బీటూసీ ఇ-కామర్స్ మార్కెట్ విలువ 2023 నాటికి 25.8 శాతం వృద్ధితో 5.57 లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటుందని గ్రాండ్‌వ్యూ రీసెర్చ్ అంచనా వేసింది.

# 2వేల మంది ఉద్యోగులను నియమిస్తున్న మెట్రో బ్రాండ్స్!

**ముంబై, ఫిబ్రవరి 26:** దేశీయంగా ఉద్యోగుల తొలగింపుల ట్రెండ్ కొనసాగుతున్న వేళ ప్రముఖ ఫుట్‌వేర్ కంపెనీ మెట్రో బ్రాండ్స్ వేలాది మంది ఉద్యోగులను నియమించుకోనున్నట్లు ప్రకటించింది. అందులో భాగంగా 2025 నాటికి కంపెనీ ప్రారంభించబోయే కొత్త స్టోర్లలో కంపెనీ 1500-2000 మంది సిబ్బందిని తీసుకుంటామని మెట్రో బ్రాండ్స్ సిఇఒ ఓ ప్రకటనలో తెలిపారు. గతేడాది చివరి నాటికి తాము దేశవ్యాప్తంగా 720 స్టోర్లను, సుమారు 4000 మంది ఉద్యోగులను కలిగి ఉన్నాం. కొత్తగా ఏర్పాటుచేసే స్టోర్ల కోసం ఎక్కువ మంది బ్యాక్ ఆఫీస్ సిబ్బంది అవసరం ఉంటుందని సిఇఒ నిస్సాన్ జోసెఫ్ అన్నారు.



అధిక ఖర్చుకు వెనకాడని వినియోగదారులు, వారి వ్యయం పెరగడం వంటి అంశాలు మెట్రో బ్రాండ్ అమ్మకాల వృద్ధికి దోహదపడుతున్నాయని ఆయన తెలిపారు. గత డిసెంబర్ ఆఖరు నాటికి ఈ ఆర్థిక సంవత్సరం తొమ్మిది నెలల కాలంలో కంపెనీ ఆదాయం 68శాతం పెరిగింది. దేశీయంగా మధ్యతరగతి కుటుంబాల ఆదాయంలో పెరుగుదలను చూస్తున్నాం. ఇలాంటి సమయంలో వినియోగదారుల నుంచి కొనుగోళ్లు పెరుగుతాయని, అందుకు అనుగుణంగా కొత్త స్టోర్ల ఏర్పాటు ప్రణాళిక వేగవంతం చేయాలని భావిస్తున్నట్లు జోసెఫ్ వెల్లడించారు. ముఖ్యంగా చిన్న నగరాలపై తాము దృష్టిసారిస్తామని ఆయన పేర్కొన్నారు.

## వాణిజ్యం

# ఇన్వెస్టర్లకు లాభాలు పంచిన మల్టీబ్యాగర్

**ముంబై, ఫిబ్రవరి 26:** స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన చాలా కంపెనీలు తమ ఇన్వెస్టర్లకు బోనస్ షేర్లు, స్టాక్ స్ప్లిట్, మధ్యంతర డివిడెండ్ వంటివి అందిస్తుంటాయి. దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు బలమైన లాభాలను అందిస్తాయి. అలాంటి కోవకు చెందినదే జ్యోతి రెసిన్స్ అండ్ అడెసివ్స్ లిమిటెడ్ స్టాక్. ఈ స్మాల్‌క్యాప్ కెమికల్ స్టాక్ ఇటీవల 2:1 నిష్పత్తిలో బోనష్ షేర్లను జారీచేసింది. అంటే ఒక్కో షేరుకు రెండు బోనస్ షేర్లను అందించింది. యేడాది కాలంలో భారతీయ స్టాక్ మార్కెట్ సృష్టించిన మల్టీబ్యాగర్ స్టాక్‌లలో జ్యోతి రెసిన్ షేర్ కూడా ఒకటి. ఈ స్మాల్‌క్యాప్ కెమికల్ స్టాక్ ధర ఈ కాలంలో రూ.535 స్థాయి నుంఇచ రూ.1281 స్థాయికి పెరిగింది. దీంతో పెట్టుబడిదారులు 140శాతం రాబడిని పొందారు. గడచిన ఐదేళ్ల కాలాన్ని గమనిస్తే స్టాక్ ధర రూ.22.55 నుంచి రూ.1281 స్థాయికి చేరుకుంది. అంటే ఈ కాలంలో ఏకంగా 5600 శాతం రాబడిని అందించింది. అలాగే దశాబ్దకాలాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లయితే స్టాక్ ధర రూ.3.25 స్థాయి నుంచి రూ.1281 స్థాయికి పెరిగింది. అంటే దీర్ఘకాలం పెట్టుబడినికొనసాగించిన వారికి స్టాక్ 39,300 శాతం రాబడిని అందించింది.

బిఎస్‌ఇ అధికారిక వెబ్‌సైట్ సమాచారం ప్రకారం కెమికల్ మల్టీబ్యాగర్‌స్టాక్ సెప్టెంబరు 8, 2022న 2:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను జారీచేసింది. 10యేళ్ల కిందట ఎవరైనా ఈ మల్టీబ్యాగర్ స్టాక్‌లో లక్షరూపాయలు ఇన్వెస్ట్ చేసే దానిని ఇప్పటి వరకు కొనసాగించి ఉంటే వారికి రూ.3.25 చొప్పున 30,769 షేర్లు ఉండేవి. దానిపై కంపెనీ ఇచ్చిన బోనస్ కలుపుకుంటే మొత్తం షేర్ల సంఖ్య 92,307కి చేరుకుంటుంది.



# ఎస్‌బిఐ యోనో యూజర్లపై సైబర్ హ్యాకర్ల నజర్

**ముంబై, ఫిబ్రవరి 26:** భారతీయ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) తమ వినియోగదారులపై సైబర్ నేరగాళ్లు వల విసురుతున్నారు. ముఖ్యంగా ఎస్‌బిఐ యోనో యాప్ వాడుతున్న వారిని టార్గెట్ చేశారు. యోనో విషయంలో వచ్చే సందేశాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి)సూచించింది. ప్రియమైన ఎస్‌బిఐ వినియోగదారుడా, మీ యోనో ఖాతా బ్లాక్ అవుతుంది. పాన్ నంబర్‌ను అప్‌డేట్ చేసుకోవాలని ఈ కింద లింక్‌ను క్లిక్ చేయండి అంటూ మోసపూరిత సందేశాలను పంపుతూ ఎస్‌బిఐ వినియోగదారులను సైబర్ మోసగాళ్లు టార్గెట్ చేస్తున్నారని పేర్కొంది. ఇటువంటి సందేశాలు, ఇ-మెయిల్స్‌కు స్పందించవద్దని సూచించింది. సైబర్ నేరగాళ్లు పంపే ఈ సందేశాల్లోని లింక్స్ ఓపెన్ చేస్తే ఖాతాలో డబ్బులు మాయం అవుతాయని తెలిపింది. ఇలాంటి సందేశాలు వస్తే వెంటనే రిపోర్ట్‌డాట్‌పిషింగ్‌ఎస్‌బిఐడాట్‌కామ్‌డాట్‌ఇన్‌లో రిపోర్ట్ చేయాలని పిఐబి ప్రజలకు సూచించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఖాతా నంబర్, పాస్‌వర్డ్‌లు, ఒటిపి సహా ఇతర సున్నిత, వ్యక్తిగత సమాచారిన్న మెసేజ్‌ల రూపంలో పంపొద్దని ఎస్‌బిఐ చెబుతోంది. సైబర్ నేరగాళ్లు తమ లింక్స్ ద్వారా ఖాతాదారుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి మోసం చేస్తారని తెలిపింది. ఏదైనా సైబర్ నేరం గురించి నేరుగా ఫిర్యాదు చేయాలంటే 1930 నంబర్‌కు ఫోన్ చేసి చెప్పవచ్చని తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# టీడీపీ అదనపు కార్యవర్గంలో సుజాతకు స్థానం - దళిత సామాజికవర్గంలో ఆనందం



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటి అదనపు నియామకంలో జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు ఈ నెల 24న నియమించిన కార్యవర్గంలో మాజీ మంత్రి పీతల సుజాతకు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి లభించింది. దీంతో పార్టీలో ఆమెకు లభించిన ఉన్నత స్థానానికి పలువురు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, దళిత నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రం మొత్తమ్మీద 31మందికి అదనంగా కార్యవర్గంలో స్థానం లభించింది. వారిలో ఇరువురు మహిళలు ఉండగా, ఈ కార్యవర్గంలో మొట్టమొదటి పేరు పీతల సుజాతకు దక్కడం విశేషం. రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి ఈమె ఒక్కరికే లభించిది. ఈమెకు టీడీపీ కార్యవర్గంలో ఉన్నత పదవి లభించడంతో చంద్రబాబు నాయుడు ఆమెకిచ్చిన ప్రాధాన్యత, గౌరవం నాయకుల్లో సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. ఉపాధ్యాయురాలిగా జీవనం కొనసాగిస్తున్న ఈమె టీడీపీలో చేరి చంద్రబాబు ఆశీస్సులతో ప్రప్రథమంగా 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆచంట (ఎస్సీ) నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీని 5641 ఓట్ల మెజార్టీతో ఓడించి, ఎమ్మెల్యే పదవిని స్వీకరించారు. 2009లో జరిగిన ఎన్నికల్లో ఆమెకు ఎక్కడా సీటు లభించకపోయినా పార్టీని అంటిపెట్టుకుని చంద్రబాబు నాయకత్వంలో పార్టీ శ్రేయస్సుకు కృషి చేశారు. 2014లో జరిగిన ఎన్నికల్లో చింతలపూడి (ఎస్సీ) నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా 15,164 ఓట్ల మెజార్టీ సాధించి వైసీపీని ఓడించి నియోజకవర్గం నుంచి ప్రప్రథమంగా మహిళగా ఎన్నికై చరిత్ర సృష్టించారు. అనంతరం చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో పదవిని పొందారు. 2017 ప్రాంతంలో మంత్రివర్గ విస్తరణలో ఆమె మంత్రివర్గం నుంచి తొలగించబడినా నూతన మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి హాజరై పార్టీ వర్గాలను ఆశ్చర్యపరిచారు. 2019లో ఆమెకు ఎక్కడా టిక్కెట్ లభించకపోయినా చంద్రబాబు నాయుడే మా నాయకుడని, తన పార్టీ టీడీపీయే అంటూ అంకితభావంతో ఉండటంతో అమలాపురం పార్లమెంట్ పార్టీ పరిశీలకురాలిగా వ్యవహరించి పార్టీ విజయం కోసం కృషి చేశారు. ఈమెను కొన్ని పార్టీల వారు తమ పార్టీలో చేరమని ఆహ్వానించినా తనకు దైవసమానులు వంటి వారు చంద్రబాబు అని, టీడీపీ వలన తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రి పదవి లభించిందని, అటువంటి పార్టీకి, నాయకునికి ద్రోహం చేయలేనని టీడీపీలోనే కొనసాగారు. దీంతో జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆమెకు రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించారు. దళిత సామాజికవర్గానికి చెందిన ఈమెకు రాష్ట్ర పార్టీలో ఉపాధ్యక్షురాలిగా నియమించి, దళితులకు చంద్రబాబు విశిష్ట స్థానాన్ని కల్పించారని పలువురు దళిత నాయకులు ఆనందిస్తున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా పీతల సుజాత 2024లో జరగనున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి అంకితభావంతో కృషి చేస్తారని టీడీపీ నాయకులు ఆశిస్తున్నారు.

# సుబ్బమ్మదేవి హైస్కూలు వజ్రోత్సవం




**ఏలూరు అర్బన్ – ప్రభాతవార్త :** ఏలూరులోని సుబ్బమ్మదేవి మున్సిపల్ హైస్కూలు వజ్రోత్సవ వేడుకలు పూర్వ విద్యార్థులతోనూ పలువురు ఉన్నతాధికారుల సమక్షంలో అత్యంత వేడుకగాజరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటి సి.ఎం. ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ కాళీకృష్ణ శ్రీనివాస్, ఏలూరు మేయర్ నూర్జహాన్ ఈ స్కూలు పూర్వ విద్యార్థి మాజీ రిజర్వుబ్యాంక్ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు, శ్రీమతి ఊర్మిళ, రెడ్డి గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ సుబ్బమ్మదేవి స్కూలు 75 సంవత్సరాల్లో ఎంతోమంది మేధావులను తయారుచేసి దేశానికందించిందన్నారు. ఈ పాఠశాల పునాదుల నుంచి ఇంతవరకు ఎన్నో చారిత్రక ఘటనలను కలిగివుందన్నారు. కమిటీవారు పలువురిని ఘనంగా సత్కరించారు.







# దండాలమ్మా.. పెద్దింటమ్మా..
# జాతరకు పోటెత్తిన భక్తులు

కైకలూరు, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త): అంగరంగ వైభవంగా జరుగుతున్న – కొల్లేటికోట పెద్దింటమ్మ అమ్మవారి జాతరకు భక్తులు పోటెత్తారు. 'దండాలమ్మా పెద్దింటమ్మా అంటూ భక్తులు మొక్కుకున్నారు. కైకలూరు మండలం కొల్లేటికోటలోని శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర మహోత్సవాలు ఆదివారంతో 6వ రోజుకు చేరుకున్నాయి. జాతర మహోత్స వాల కారణంగా పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు ఆలయంలోని క్యూలైన్లు లో భక్తులు బారులు తీరారు. ఉదయం గం. 5.00 ల నుండి గం. 6:00 ల వరకు శ్రీ జలదుర్గ సమేత శ్రీ పెద్దింటి అమ్మవారికి పంచమావరణ కలశార్చన, పుష్పాలంకరణ, త్రిసది నామార్చన, కుంకుమ పూజ, ధూప దీప సేవ, హారతులు మరియు బాల భోగము, అనంతరం ప్రసాదం వితరణ జరిగినది. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీ అమ్మవార్లను దర్శించి, పాల పొంగళ్ళు సమర్పించుకుని తమ తమ మ్రొక్కుబడులను చెల్లించుకున్నారు. శ్రీ అమ్మవార్లకు వస్త్రాలంకరణ పుష్పాలంకరణ మరియు ఉచిత ప్రసాదం వితరణ చేసిన దాతలు విజయవాడ వాస్తవ్యులు కోయి వెంకటేశ్వరరావు, శివ పార్వతిలను ఆలయ అర్చకులు విశేష పూజలు జరిపించి శేష వస్త్రములతో వారిని సత్కరించారు. సాయంత్రం 6 గంటలకు పంచహారతులు మరియు రాత్రి గం. 7.00 లకు గుడివాడ వాస్తవ్యులు నరహరిశెట్టి ప్రసాద్ అధ్వర్యంలో చార్లీ చాప్లిన్ కామెడీ క్లబ్ వారిచే హాస్య





కబందం కార్యక్రమం జరుగినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి. గోపాలరావు తెలిపారు.




# బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం

భీమవరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : బాల్య వివాహాలు అనార్థలని, చట్ట రీత్యా నేరమని జిల్లా సంక్షేమ శాఖ అధికారి జీవిఅర్ కేఎస్ గణపతి రావు అన్నారు. ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వసతి హాస్టల్లో శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో బాల్య వివాహాల అనార్థాలపై అవగహన ర్యాలీ, విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతిరావు మాట్లాడుతూ పూర్వ కాలంలో కందుకూరి, గురజాడ, రాజా రామ్మోహన్ రాయ్ తదితరులు బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ రచనలు ఉద్యమాల ద్వారా ప్రచారం చేశారని అన్నారు. ఆధునిక యుగంలో కూడా ఇంకా బాల్య వివాహాలు చేస్తూనే ఉన్నారని, వీటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక శాఖను ఏర్పాటు చేసి అరికడుతున్నాయని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రభుత్వాలతోపాటు స్వచ్ఛంద సంస్థలు భీమవరంలో నిర్వహించడం గొప్ప విశేషమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే చట్టపరంగా శిక్ష ఉంటుందని, ఇటువంటివి జరిగినప్పుడు 100,1098 లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ టీ కుసుమ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జి ప్రసాద్, గంటా సుందర కుమార్, అధ్యాపకుల అమూల్యరావు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన రేటు తగ్గిన కల్చర్

## త్రిశంకుస్వర్గంలో వనామిపంట
## పెరిగిన విద్యుత్ చార్జీలు జోరుగా మేతల ధరలు



నరసాపురం – ప్రభాతవార్త : రాష్ట్రంలో అన్ని ఆదాయాలకన్నా మత్స్యసంపద మీద వస్తున్న ఆదాయం విదేశీ ద్రవ్యం భారతీయ ఆర్థిక రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామీగా ఉంచాయి. ఉమ్మడిపశ్చిమ జిల్లాలో రొయ్యలసాగు లక్షన్నర ఎకరాల్లోవుంది. చేపల్లో పాలీ కల్చర్‌గా వనామిసాగు చాలా కాలంనుండి సాగుతోంది. అయితే 2022 ఆఖరి రెండు మాసాల్లోనూ వచ్చిన కుదుపు వనామి పంటను రైతుకు దాదాపు దూరంచేసింది. రాష్ట్రప్రభుత్వం తీరు వాతావరణం కలిసిరాకపోవడం రోజురోజుకూ పెరుగుతున్న వైరస్ వికృతరూపం వనామి సాగును అట్టడుగుకు ముంచడవే కాకుండా రైతును నష్టాల ఊబిలోముంచింది. ముఖ్యంగా డిశంబర్ జనవరి నెలల్లో అయ్యా... రొయ్యలు కొంటారా.. బాబూ.. రొయ్యలు కొంటారా అని రొయ్య రైతు ఎక్కని గుమ్మంలేదు. నో...బయ్యర్ బోర్డుతో వనామి రైతును కమీషన్ దారులు కొనుగోలు దారులు దాదాపుగా పూడ్చిపెట్టారు. వారి కంట రుధిర భాష్పాలను చూసారు. దీంతో పండుగ తరువాత ఏటా ఎంతో ఉత్సాహంగా సాగే వనామిసాగు ఈ సారి చతికలపడింది. దీంతోపాటు ప్రభుత్వం విద్యుత్ చార్జీలను అతిదారుణంగా రైతు చెల్లించలేని స్థితిలోకి దించింది. రూ.15 వేల నుండి 25 వేల మద్య విద్యుత్ చార్జీలు వచ్చే రైతుకు అది కాస్తా లక్ష వరకు దేకింది. ఫలితంగా రైతు రొయ్య దరిదాపులకు వెళ్లడం మానేసారు. కొల్లేరు, ఆకివీడు, ఉండి, భీమవరం, నరసాపురం, మొగల్తూరు తదితర ప్రాంతాల్లో రొయ్యల చెరువులు ఇప్పుడు లోతుగా నెరలుదీసి సాగుకు దూరంగావున్నాయి. చెరువుల్లోని ఫ్యాన్‌సెట్లు మూలకుచేరి గురకతీస్తున్నాయి. చేపలు వేద్దామంటే అది అందని తాయలం రొయ్యలు వేద్దామంటే అది తీరని రుణంగా ఆక్వాసాగు మారిపోయింది. తిలా పాపం తలాకొంచెం అన్నట్లు అటు ప్రభుత్వం ఇటు మేత పరిశ్రమలు రొయ్యల రైతును పూర్తిగా అధోగతికి ఈడ్చేసాయి. దాని ఫలితమే ఇవాళ నెరలుతీస్తున్న చెరువులు. చాలామంది సాగుకోసం ఆరబెట్టారని అనుకుంటున్నారు. కానీ లీజు చెరువులను సొంత చెరువులను సైతం పలువురు రైతులు ఇవాళ పూర్తిగా క్రాఫ్ హాలిడే ఇచ్చారు. ఈ నేపథ్యంలో మళ్లీ కొనుగోలు దారులు డ్రామా ప్రారంభించారు. రొయ్యల రేటును పెంచారు. వందకౌంట్‌ను మూడు నెలల క్రితం కిలో రూ.160లుకు కొన్న వ్యాపారులు ఇప్పుడు రూ.260కు పైగానే అడుగుతున్నారు. 30,40 కౌంట్‌లను 60 రోజుల క్రితం కొంటే ఒట్టు. ఇప్పుడు వాటి ధర రమారమి రూ.400 –500 మద్యకు చేరింది. ఇంతలో ఎంతమార్పు అన్నట్లుగా రైతులు ఆశ్చర్యపోతున్నారు. ఇదంతా నష్టాల గోదాములోకి దించడానికే ఆడుతున్న హైడ్రామాని విమర్శిస్తున్నారు.

# పేదల రారాజు పాతపాటి సర్రాజు

## ప్రజాసేవకు ఆయనే చిరునామా







ఉండి – ప్రభాతవార్త : రాజకీయాల్లో ఏ ఒక్కరు కూడా దీర్ఘకాలం ఉన్నత పదవుల్లోవుండలేరు. కానీ ప్రజాసేవకు అంకితమై పదవితో నిమిత్తం లేకుండా నిరంతరం ప్రజా సమస్యలను పరిష్కరించడం వారికి ఏదైనా చేయాలనే తపనవుండడం కొందరికేవుంటుంది. అలాంటి మాన్యులలో పాతపాటి సర్రాజు ఒకరు. ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితం కాంగ్రెస్ పార్టీతో మొదలై ఆ తరువాత వైఎస్సార్ పార్టీలో 2014 నుండి ఉండి నియోజకవర్గంలో విభిన్న పదవులతో ముందుకు సాగింది. ఎమ్మెల్యే కాకముందు కోపల్లి సహకార సంఘం అధ్యక్షునిగా ఆకివీడు వ్యవసాయమార్కెట్ చైర్మన్‌గా పనిచేసారు. 2004లో ఉండి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తరువాత 2009, 2014 ఎన్నికల్లో కూడా ఆయన ఈ నియోజకవర్గం నుండి పోటీచేసారు. గెలుపు ఓటమిలతో నిమిత్తం లేకుండా ఎప్పుడూ ప్రజలతో ఉండేవారు. ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి ముందుపీట వేసేవారు. ఆయన ఆకస్మికంగా మరణిస్తే హుటాహుటిన రాష్ట్ర ముఖ్యమంత్రి సర్రాజు పార్థివదేహాన్ని చూడడానికి ఉన్నపళంగా వచ్చారంటే ముఖ్యమంత్రితో సర్రాజుకున్న పరిచయాలను స్పష్టంచేస్తున్నాయి. 2021 జూలైలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్య భూమికను పోషించే స్థాయికి ఎదిగిన సర్రాజు కాలం చేయడం ఈ ప్రాంతానికి తీరని లోటని పలువురు ఆవేదన వ్యక్తంచేసారు.

**మచ్చలేని నేత సర్రాజు**

రాజకీయ దురందరునిగా మచ్చలేని ప్రజానాయకునిగా భోళాశంకరునిగా పేరుపడ్డ సర్రాజు హఠాన్మరణం వైఎస్సార్ పార్టీకి కుటుంబ సభ్యులకు ఈ ప్రాంత ప్రజలకు తీరనిలోటని పలువురు వక్తలు ఆవేదన వెలిబుచ్చారు. సర్రాజు సంతాప సభను కోట్లా ఫంక్షన్ హాల్లో పివిఎల్ గోపాలకృష్ణంరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో పలువురు వైసిపి వక్తలు మాట్లాడుతూ సర్రాజు వంటి ప్రజా నాయకులు అరుదుగావుంటారన్నారు. నిరంతరం ప్రజల్లోవుంటూ నిజాయితీగా పనులుచేయడం స్వచ్ఛమైన రాజకీయాలు నిర్వహించడం సర్రాజు చిరునామాగా నిలిచాయన్నారు. ఆర్. కనకదుర్గ మహంకాళి, ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, అంబటి రమేష్, పేరిచర్ల సూర్యనారాయణరాజు, గోపాలకృష్ణంరాజు, కాటిక శ్రీదేవి, అచ్చారావు తదితరులు మాట్లాడారు. తొలుత సర్రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు.

# భీమవరం పట్టణ వైఎస్ఆర్సీపీ నుంచి జనసేనలో చేరికలు

భీమవరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : భీమవరం వైస్సార్సీపీపార్టీ 29 వార్డ్ ఇంచార్జి రాయవరపు శ్రీనివాసరావు అనుచర వర్గం 50 మందితోఆదివారం జనసేన జిల్లా అధ్యక్షులు, బీమవరం నియోజవర్గం ఇంచార్జ్ కొటికలపూడి గోవిందరావు సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్బంగా .చినబాబు మాట్లాడుతూ భీమవరం పట్టణం లో అధికార పార్టీ వైఎస్ఆర్సీపీ రోజు రోజుకీ బలహీనపడుతు జనసేన పార్టీ బలపడుతుంది అని అయన పేర్కొన్నారు,రానున్న రోజుల్లో జనసేన పార్టీ లో మరిన్ని చేరికలు ఉంటాయని వైఎస్ఆర్సిపి పతనానికి ఇది నాంది అన్నారు . భీమవరం పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు భావజాలం, ప్రజా సమస్యల మీద చేస్తున్నపోరాటాలకి ఆకర్షితులై ప్రజలు జనసేన పార్టీ లో చేరడానికి ఇష్టపడుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రెటరీసుంకర రవి, రామాయణం శ్రీను , కాళీ శేఖర్, అతికెల ఆంజనేయ ప్రసాద్, హరి వర్ధన్,ఉండవల్లి శ్రీను,గ్యాస్ శ్రీను, వీరమల్లు శీను,పుప్పాల సుబ్బారావు , జనసైనికులు, వీర మహిళలు, జన సైనుకులు పాల్గొన్నారు.



## క్రూర కుక్కలు గ్రామ శునకాలు తో
## అడలెత్తిపోతున్న ప్రజలు..



పెనుగొండ ప్రభాతవార్త: మొన్న అంబర్‌పేటలో, నిన్న చైతన్యపురిలో, నేడు పెనుగొండ వీధులలో కుక్కల దాడులతో ప్రజలు వణికిపోతున్నారు. ఎప్పుడు ఏ వైపు నుంచి కుక్క దూసుకొస్తుందోనని భయంతో జంకుతున్నారు. కుక్కల స్వైర విహారం రోజురోజుకు పెరిగిపోతుంది, ప్రతి చోట కుక్కల బెడద అధికంగా ఉంది. వీధి వీధిన రాత్రింబగళ్ళు కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కొన్ని వీధుల్లో కుక్కలు ప్రజలను కరుస్తున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలకు ప్రమాదకరంగా ఉంది. చిన్నపిల్లలు, వృద్ధులు కుక్కల భయానికి ఇంటి నుండి బయటికి అడుగు పెట్టలేక పోతున్నారు. పిల్లలు స్కూలుకు వెళ్లేటప్పుడు తిరిగి వచ్చేటప్పుడు ఏ ప్రక్కనుంచి ఏ కుక్క వస్తుందోనేమోనని పిల్లల తల్లిదండ్రులు ప్రతిరోజు భయపడుతున్నారు , ఎక్కడ చూసిన కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి..బయట తిరగాలంటేనే భయపడాల్సిన పరిస్థితులు ఉన్నాయని మహిళలు , ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, వీధి కుక్కల బెడదతో అసలు ఒంటరిగా తిరగలేకపోతున్నామని కుక్కల బాధితులు లబోదిబోమంటున్నారు. పలు మార్లు అధికారులకి ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని బాధితులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఊరకుక్కల బెడద ప్రజలను హడలెత్తిస్తోంది. పంచాయితీపరిధిలోని మెయిన్‌రోడ్డు, గాంధీ బొమ్మ సెంటర్, శ్రీరామనగర్ ,శివాలయం, పోతురాజు గుడి, రామగూడెం వీధుల్లో కుక్కలు గుంపులుగా హల్‌చల్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. కుక్కల బెడదపై ఎన్నిసార్లు విన్నవించి, ఫిర్యాదు చేసినా పంచాయతీ వారు, ఇతర అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కుక్కల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## తోటను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు

ఉండి, ఫిబ్రవరి26. ప్రభాతవార్త : తెదేపా జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మిని భీమవరం లోని ఆమె నివాసంలో స్థానిక ఎమ్మెల్యే మంతెన రామరాజుతో కలిసి టిడిపి రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు .తోట సీతారామలక్ష్మి ,ఎమ్మెల్యే రామరాజు పొత్తూరు వెంకటేశ్వరరాజును అభినందించారు . ఈ సందర్భంగా సీతారామలక్ష్మి, రామరాజు మాట్లాడుతూతాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కష్టపడి పని చేసే వ్యక్తిని పొత్తూరి వెంకటేశ్వరరాజు అని అన్నారు . సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన వెంకటేశ్వరరాజుకు తెదేపాఅధిష్టానం తన సేవలను గుర్తించి రాష్ట్ర కార్యదర్శి పదవిని కట్టబెట్టడం హర్షనీయమన్నారు.తెదేపాలోకష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని దానికి పొత్తూరి నిదర్శనమని పేర్కొన్నారు.వెంకటేశ్వరరాజు పార్టీకి అంకితభావంతో పని చేసే వ్యక్తిని కొనియాడారు .మన ప్రాంత వాసికి రాష్ట్ర కార్యదర్శి పదవి దక్కటం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.పొత్తూరు కి పార్టీని బలోపేతం చేసే శక్తి సామర్థ్యాలు ఉన్నాయని కొనియాడారు .రాష్ట్ర కార్యదర్శి పొత్తూరు వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ తెదేపా జాతీయ అధ్యక్షులు, జాతీయ కార్యదర్శి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు ,ఎమ్మెల్యే మంతెన రామరాజు ,మాజీ ఎమ్మెల్యే శివరామరాజు ,జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆశీస్సులతో తనకు కార్యదర్శి పదవి దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు .వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు శక్తి వంచన లేకుండా పని చేస్తానని తెలిపారు . 2024ఎన్నికల తరువాత చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు .రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని విమర్శించారు .రాక్షస పాలనకు రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు .ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందని విమర్శించారు .నిత్యవసర వస్తువులు ధరలను అదుపు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా



విఫలమైందని ఎద్దేవా చేశారు .నరసాపురంపార్లమెంటరీ తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి రవిబాబు మాట్లాడుతూ సమర్థవంతమైన వ్యక్తికి రాష్ట్ర కార్యదర్శి పదవి దక్కిందని హర్షం వ్యక్తం చేశారు .రాష్ట్రంలో గుర్తింపు ఉన్న నాయకుడు పొత్తూరు వెంకటేశ్వరరాజుఅని గుర్తు చేశారు . రాజకీయ కల్మషం లేని బోలా శంకరుడు పొత్తూరు వెంకటేశ్వరరాజు తన రాజకీయ ఎత్తుగడలతో రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడం ఖాయం అని దిమా వ్యక్తం చేశారు .పొత్తూరు లాంటి నిత్య కుశువలుడికి అధిష్టానం సంచిత స్థానం కల్పించిందని హర్షం వ్యక్తం చేశారు .పొత్తూరు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.తనకు ఏ పదవి ఇచ్చినా ఆ పదవికి వన్ని తెచ్చే సత్తా గల నాయకుడు,రాజకీయ దురంధరుడు పొత్తూరు వెంకటేశ్వరరాజని కొనియాడారు .పొత్తూరు నాయకత్వంలో తమంత పనిచేయటం అదృష్టంగా భావిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మహాదేవపట్నం గ్రామ సర్పంచ్ వెంకటసుబ్బలక్ష్మి ,శ్రీనివాస్ ,ఎన్ ఆర్ పి అగ్రహారం గ్రామ పార్టీ అధ్యక్షులు దోసనపూడి రాంబాబు ,,ముదునూరి శ్రీనివాస్ వర్మ ,ప్రసాద్ రాజు ,ఎడ్ల శ్రీనివాస్ ,దెందుకూరి ఠాగూర్ కోటేశ్వరరాజు ,తదితరులు పాల్గొన్నారు .

## మచ్చలేని ప్రజల మెచ్చిన ప్రజానాయకుడు పాతపాటి సర్రాజు

ఉండి, ఫిబ్రవరి26. ప్రభాత వార్త : మచ్చలేని ప్రజలు మెచ్చిన ప్రజా నాయకుడు ఎవరైనా ఉన్నారంటే నియోజవర్గంలో మొట్టమొదటిగా గుర్తొచ్చేది పాతపాటి సర్రాజు.నియోజకవర్గంలో ఉన్న ఉండి ,కాళ్ల ,ఆకివీడు, పాలకోడేరు మండలాల ప్రజానీకానికి సర్రాజు ఒక బ్రాండ్ అంబాసిడర్ అనటంలో అతిశయోక్తి కాదు .కల్మషం లేని రాజకీయాలు నడిపిన వ్యక్తిగా ,రాజకీయ దురంధరుడు గా ,నియోజకవర్గంలో మంచి పేరు ఉన్న వ్యక్తి సర్రాజు అని ఊహ తెలిసిన బాలుడు నుండి పండు ముసలిని అడిగిన మొదటి చెప్పేది సరాజు పేరు .సర్రాజు నియోజకవర్గ అభివృద్ధి స్వప్నికుడు. 2004ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిన వ్యక్తి సర్రాజు .సర్రాజు ఎమ్మెల్యేగా చేసింది ఐదు ఏళ్ళు అయినా నియోజవర్గంలో తన అభివృద్ధి మార్కును వందేళ్లు సరిపడా చేశాడని ప్రసారం ఉంది .నియోజవర్గంలో సర్రాజు చేసిన అభివృద్ధి పనులు నియోజవర్గ ప్రజల గుండెల్లో నేటికీ స్థిరస్థాయిగా ఉన్నాయని చెప్పటంలో ఎటువంటి అతిశక్తి లేదు .ఉండులో విద్యుత్ సబ్‌స్టేషన్ ,కోలమూరు విద్యుత్ సబ్‌స్టేషన్ ,ఆకివీడు మండలంలో కోళ్లపరు సబ్‌స్టేషన్ ,కాళ్ల, పాలకోడేరు, మండలాల్లో పంట కాలవలకు వంతెనలు ఇలా ఎన్నో చిరస్థాయి అభివృద్ధి పనులు,పేదలకు ఇళ్ల స్థలాలు ,వంటి తను మార్కు పనులను చేసిన ఘనత ఒక సర్ రాజు కే దక్కుతుంది .అంతటి ప్రజాదరణ ,మచ్చలేని ప్రజల మెచ్చిన ప్రజా నాయకుడు సర్రాజు హఠన్మరణం నియోజవర్గ ప్రజల్లో జీర్ణించుకోలేని విషాదం నింపిందని అనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు .తమ అభిమానం నాయకుడు ఇక లేడనా దుర్వార్తను నేటికీ ప్రజలు నమ్మలేకపోతున్నారంటే సర్ రాజు ప్రజల హృదయాలలో అంతటి మంచి స్థానాన్ని సంపాదించుకున్నాడని చెప్పవచ్చు .సర్రాజు ఒక వ్యక్తి కాదు ఒక్క సమూహం అని అలాంటి కల్మషం లేని మహోన్నత వ్యక్తి రాజకీయ దురంధరుడు రాజకీయాల్లో ఇక చూడలేమని వాదనలు నియోజవర్గంలో బలంగా వినిపిస్తున్నాయి .సర్ రాజు ఏ లోకాలలో ఉన్న ఆయన ఆత్మ శాంతించాలని నియోజవర్గ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు .సర్రాజు లాంటి వ్యక్తి నీ రాజకీయాల్లో మరల చూడటం అరుదని వాపోతున్నారు .

## ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలంటూ వంటా-వార్పు కార్యక్రమం



టి.నర్సాపురం ఫిబ్రవరి-26, ప్రభాతవార్త: టి.నర్సాపురం పంచాయతీలోని కృష్ణాపురం, రుద్రకోటరాజుగూడెం, పుట్రేపు, ప్రకాశనగర్, కాపుగూడెం, రాజులగూడెం తదితర ఆరు గ్రామాలను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఇక్కడి ప్రజలు ఆదివారం కృష్ణాపురం 3రోడ్ల కూడలి దగ్గర వంట వార్పు కార్యక్రమం చేసి మానవహారం నిర్వహించడం జరిగినది. నాయకులు ఆర్జా సాగర్, భూక్యవేణు తాడేపల్లి చందు మాట్లాడుతూ పై 6గ్రామాలు టి. నరసాపురం పంచాయతీ లో కలసివుండడం వలన అభివృద్ధికి నోచుకోవడంలేదని,, కనీస మౌలిక వసతులైన రోడ్లు, విద్యుత్, విద్య, వైద్యం, సదుపాయాలు లేక ఈ 6 గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గర్భిణీలు, స్కూల్ విద్యార్థులు రోడ్డు సదుపాయం లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రతి చిన్న విషయానికి 7కిలో మీటర్ల దూరంలో వున్న పంచాయతీ కేంద్రమైన టి.నరసాపురంకి వెళ్ళవలసి వస్తుందని చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కావున పై 6గ్రామాలను ప్రత్యేక పంచాయతీ గా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం కుంజా రవి కిరణ్, గుండె మహారాజు, బాణాల నాగేంద్ర, పండు వీర భద్రుడు, భూక్యా రవి, భూక్యా శ్రీనివాస్, పోతునూరి వినోద్, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## మానవత నెలవారీ సమావేశం
## పలు సేవా కార్యక్రమాలుపై తీర్మానం



పెనుమంట్ర, ఫిబ్రవరి-26, ప్రభాతవార్త: మానవత సంస్థ పెనుమంట్ర శాఖ చిర్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మానవత మండలంలోని మార్టేరు కార్యాలయం నందు ఆదివారం జరిగింది. మానవత వాదులు సామాజిక సేవకులు పీహెచ్ సి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్, స్థానిక విజయ కేటరింగ్ అధిపతి అచ్యుతరామారెడ్డి, సాయిబాబా కళ్యాణమండపం పెనుమంట్ర అధినేత సాయిబాబా రెడ్డి లకు వారు సమాజానికి చేస్తున్న సేవలు గుర్తించి మానవత సభ్యులు సన్మానం చేశారు. ఆలమూరు డాక్టర్ సత్యనారాయణ రాజు సలహా సూచనలతో గుండె జబ్బులు నివారణకు అత్యవసర మందులు ఉచితంగా పంపిణీ చేయుటకు సన్మాన గ్రహీత అచ్యుతరామా రెడ్డి తెలిపారు. ఇద్దరు నిరుపేదలకు వైద్య ఖర్చులకు 6000 రూపాయల చొప్పున మానవత అతిథుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. మార్చి నెలలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయుటకు మానవత సభ్యులు నిర్ణయించారు. ఫంక్షన్ లలో మిగిలిన పదార్ధాలను సేకరించి పేదలకు పంచిపెట్టుటకు ఛిర్ల సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన తీర్మానం జరిగింది. సెక్రటరీ బాణాల శ్రీనివాసరావు, నెలలో జరిగిన కార్యక్రమాలు గూర్చి వివరించారు , ట్రెజరర్ శ్రీనివాసుల మురళీకృష్ణ, జమా ఖర్చులు తెలిపారు యోగ మాస్టర్ రామచంద్ర రెడ్డి, పడాల జగన్నాథ రెడ్డి, కడలి సుబ్రహ్మణ్యం, బి ఇందిరేశ్వర గుప్త ,జిల్లా ప్రతినిధి కొత్త సత్యనారాయణ మూర్తి, రేవంత్ సాయి, వైస్ ప్రెసిడెంట్ డి.జయ దుర్గారావు, మార్టేరు ఉప సర్పంచ్ కర్రి వేణుబాబు, రిటైర్డ్ ఎస్సై నర్సిరెడ్డి, రిటైర్డ్ ఏమ్మార్వో తామాడ సత్యనారాయణ మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దళితులందరూ
## ఐఖ్యతతో కలిసి మెలిసి ఉండాలి..



పెనుగొండ ,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం పెనుగొండ మండలం నడిపూడిగ్రామం కట్టావారిపాలెంలో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు సరెళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాలమహానాడుసమావేశంనకు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ ముఖ్య అధితి పాలుగోన్నారు, ఈ సమావేశంలో నల్లి రాజేష్ మాట్లాడుతూ, దళితులు అందరు ఐఖ్యతతో కలిసి మెలిసి ఉండాలి అని, దళితులు అందరు బహుజనులు కలుపుకొని రాజ్యాధికారం వైపు ప్రయాణించాలి అని అన్నారు, అదేవిధంగా ప్రభుత్వం వారు అందించే ఎస్సీ ఎస్టీ సబ్-ప్లాన్ నిధులు తో దళిత వాడలు అభివృద్ధి చెయ్యాలని , డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనములు అభివృద్ధి చేయ్యాలని లేని చోట క్రొత్తగా నిర్మించలని, దళిత వాడాలలో డ్రైనేజిలను అభివృద్ధి చెయ్యాలని, లేని చోట క్రొత్తగా నిర్మించాలని ఈ సమావేశంలో తెలియజేశారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల చేసి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత యువకులుకు, దళిత నిరోధ్యగులుకు సబ్జిడి లోన్ లు ఇప్పించి ఉపాధి కలిపించాలని ప్రభుత్వంని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుండె నగేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు సరెళ్ల శ్రీనివాస్, ఆచంట నియోజకవర్గం ఉపాధ్యక్షులు పులిదిండి వెంకటేశ్వర రావు, డివిజన్ అధ్యక్షులు గాది రవి, పెనుగొండ మండలం ఉపాధ్యక్ష్యులు రొక్కల విజయగాంధీ, డివిజన్ ఉపాధ్యక్షులు బద్దా అంతర్వేది, డివిజన్ కార్యదర్శి మట్టా చంద్ర శేఖర్, పోడూరు మండలం యూత్ ఉపాధ్యక్షులు సరెళ్ల రఘు, కుసిమె వెంకటేశ్వరరావు, గెడ్డం రాజకుమార్, పాక చంటి, గెడ్డం బాబురావు, గెడ్డం బాలకృష్ణ, యలమెల్లి బాల సుబ్రహ్మణ్యం, పోలిమూరి శ్రీను,మరియు తదితరులు పాలుగోన్నారు..

## మానవత సేవలకు దాతలు సహకరించాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మానవత స్వచ్ఛంద సేవాసంస్థ చేసే సేవా కార్యక్రమాలకు దాతలు సహకరించాలని జిల్లా మానవత రక్తనిధి చైర్మన్ అయినాల రమణమూర్తి (మానవత మూర్తి) కోరారు. ఆదివారం మండలంలోని గుర్వాయిగూడెంలో రీజనల్ చైర్మన్ దల్లి రామాంజనేయ రెడ్డి నూతన గృహం వద్ద ఉపాధ్యక్షురాలు త్రిపుర రమేష్ అధ్యక్షతన నెలవారీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఫ్రీజర్ బాక్స్, శాంతి రథం అవసరం గురించి మానవతమూర్తి వివరించారు. అనంతరం దల్లి రామాంజనేయరెడ్డి నివాసం వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పల్లి వెంకటరెడ్డి, ఎలికే వెంకటేశ్వరరావు, ఎలికే వరప్రసాద్, ఎలికే నాయుడు, సోమరాజు, గోపాలరావు, కానగాని సత్యనారాయణ, నాగిరెడ్డి, మాధవరావు, బడి పాపారావు,దల్లి కళావతి తదితరులు పాల్గొన్నారు.

## కానూరు ఛానల్ పూడికలను సొంత నిధులతో తీయించిన
### టిడిపి నేత కుందుల వీర వెంకట వెంకట సత్యనారాయణ

నిడదవోలు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: రైతుల యొక్క సాగునీటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కానూరు ఛానల్ ప్రధాన పంట కాలువ పూడిక తీత సొంత ఖర్చులతో చేయిస్తున్న నిడదవోలు నియోజకవర్గ టిడిపి నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ. నిడదవోలు మండలం విజ్జేశ్వరం నుండి పెండ్యాల పంపింగ్ స్కీం ద్వారా కానూరు నీటి ఛానల్ కు దాదాపు 6000 ఎకరాలకు గోదావరి నది నుండి సితం పేట వద్ద లాకుల ద్వారా పంట పొలాలకు నీరు సరఫరా అవుతుంది.ప్రధాన పంట కాలువ పుడుకుపోయిన సందర్భంగా పొలాలకు నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతుండడంతో రైతులు ఆవేదనకు గురి అవుతున్న సందర్భంలో రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు నీటిపారుదల శాఖ అధికారుతో సంప్రదించి తమ సొంత ఖర్చులతో పూడిక తీత పనులను ఆయన ప్రారంభించారు. రైతాంగ సమస్యలను పరిష్కరించేందుకు నడుం బిగించి రైతాంగానికి అండగా నిలిచిన టిడిపి నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ ను పలువురు రైతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాకలపూడి వెంకటరత్నం మారిశెట్టి సత్యనారాయణ మద్దుకూరి శ్రీనివాస్ గజ్జరపు శ్రీనివాస్ మద్దుకూరి రాధా గుడ్ల బుజ్జి కరటూరి లీలా కుమార్ గారపాటి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి సన్నిధిలో భక్తుల సందడి



నిడదవోలు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానం నందు నేడు శ్రీ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ లో అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు ఉభయ గోదావరి జిల్లాల నుండే కాకుండా దూర ప్రాంతాల నుండి సైతం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం ఆదాయం వివరములు. దర్శనం ద్వారా రూ,33,960/-. అన్నదానంవిరాళం రూ,7,058/- ప్రసాదం అమ్మకం ద్వారా రూ,34,870/ - ఇతరటికెట్స్ ద్వారా రూ,79,558/- మొత్తము. రూ, 1,55,446/-ఆదాయం లభించినట్లు కార్యనిర్వహణాధికారి బల్ల నీలకంఠం ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ధర్మకర్తలమండలి చైర్మన్ శ్రీ దేవులపల్లి రామసుబ్బరాయ శాస్త్రి ధర్మకర్తలమండలి సభ్యులు గాజుల రంగారావు, అయినీడి వెంకట కృష్ణ, మిద్దే శ్రీను, రేలంగి మారుతి శివ భాస్కర రావు, ఊర్ల వీర వెంకట లక్ష్మి, బోనేపల్లి ఉమా దేవి, వద్ది రెడ్డి మహాలక్ష్మి, నిచ్చెనకో ల భవాని , ఎస్.వి కె. ఎ.శర్మ ప్రధాన అర్చకులు పర్యవేక్షించారు.

## నేడు జంగారెడ్డిగూడెంలో డయల్ యువర్ డీఎం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో కార్యాలయంలో ఈ నెల 27న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని డిపో మేనేజర్ పీవీవీ.గంగాధరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం, పరిసర ప్రాంతాల ప్రజలు తమ ప్రయాణ సంబంధ సమస్యలను, సలహాలను 9959225489కు ఫోన్ ద్వారా తెలియపర్చాలని కోరారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాలు



జీలుగుమిల్లి, ఫిబ్రవరి-26, ప్రభాతవార్త: జీలుగుమిల్లి గ్రామంలో వేం చేసి ఉన్న శ్రీ జగదాంబ అమ్మవారి 66 వ వార్షిక మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను స్థానిక సహకార సంఘం అధ్యక్షులు బోధ శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ వి చంద్రశేఖర్, ఎంపీపీ కోర్స పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ చాట్రాతి భావాని శేఖర్, వైస్ చైర్మన్ చిట్టి బొమ్మ సతీష్, చందా ప్రసాద్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జీలుగుమిల్లి పరిసర ప్రాంతాల ప్రజలు ఆడపడుచుగా కొలుస్తూ కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా అమ్మవారు ఎంతో కీర్తి గడించారని అన్నారు. అమ్మవారి ఉత్సవాల సందర్భంగా ఐదు రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు చేసి వేద పండితులతో వేదమంత్రాలు నడుమ నిర్వహిస్తామని పరిసర ప్రాంత ప్రజలు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ముక్తి పొందాలని కోరారు. అలాగే ఉత్సవాలలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వైకాపా టౌన్ అధ్యక్ష కార్యదర్శులు కక్కిరాల చక్రధరరావు, కక్కిరాల రాము, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, సర్పంచ్ బోడిక భోగేశ్వర రావు, నేలటూరి లక్ష్మీకాంతం, రేపాక రాజేష్, చిట్టి బొమ్మ శ్రీను, చిట్టి బొమ్మ వెంకటేశ్వరరావు, కొప్పుల వెంకటేశ్వరరావు, సచివాలయ కన్వీనర్లు బొంతు రామకృష్ణ, గంగుల రమేష్, గుడెల్లి చందర్రావు, ఉప్పల రాంపండు, గుడెల్లి భాగ్యం, నారగాని బుజ్జి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యపానం ధూమపానం ప్రాణాలకు హాని




భీమవరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మద్యపానం ధూమపానం, మాదక ద్రవ్యాలతో ప్రాణాలకు హాని అని, చెడు వ్యసనాలతో జీవితాలను పాడు చేసుకోవద్దని భీమవరం రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ పి కళ్యాణ్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవంలో భాగంగా భీమవరం రైతు బజార్ లో మధ్యపానం ధూమపానం మాదక ద్రవ్యాల వాడకం కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణ్ మాట్లాడుతూ మద్యానికి బానిస కావడం దురదృష్టమని, మద్యం మత్తులో జీవితం చిత్తు అవుతుందని అన్నారు. న్యాయవాది ఉండపల్లి రమేష్ నాయుడు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉంటే సమాజంలో గుర్తింపు ఉంటుందని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మద్యం మత్తులో నా జీవితం పాడు చేసుకున్నానని, 10 ఏళ్లపాటు దుర్భర జీవితాన్ని అనుభవించనని, మానేసిన తర్వాత ఆనంద జీవితాన్ని గడుపుతున్ననని అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు కే నాగన్న, పి వీర స్వామి, రామానాయుడు, కృష్ణ మూర్తి, బార్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు

## నిడదవోలులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం



నిడదవోలు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : నిడదవోలు మండలం కలవచర్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అనే కార్యక్రమం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ప్రజలకు వివరించారు తెలుగుదేశం పార్టీకి అఖండ మెజారిటీతో గెలిపించాలని చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని రద్దుల ప్రభుత్వాన్ని ఆయన అన్నారు. అనంతరం గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెలగల సూర్యారావు నిడదవోలు మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి పంచదార దుర్గాప్రసాద్ భాస్కరించారు పలువురు నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. నిడదవోలు పట్టణంలోని ఎనిమిదో వార్డులో తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు కొమ్మిల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని గడపగడపకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రం పంపిణీ చేస్తూ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలపై మోపుతున్న భారాలను టాటా ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ సూరిబాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందుకూరి బాల బంగార్రాజుకు కృతజ్ఞతలు



పెనుమంట్ర, ఫిబ్రవరి-26, ప్రభాతవార్త: మండలంలోని భట్ల మగుటూరు ఎంపీపీహెచ్ పాఠశాల లో ఆదివారం ఇందుకూరి గాంధీ రాజు సత్యవతి దంపతుల కుమారుడు ఇందుకూరి బాల బంగార్రాజు స్వాతి దంపతులుచే సరస్వతి దేవి మండపం నిర్మించబడింది. సరస్వతి దేవి మండపం విగ్రహం కి సహాయ సహకారాలు అందించిన ఇందుకూరి బాల బంగా ర్రాజు కు మాబట్ల మగుటూరు గ్రామం తరపున ఆయనకు హృదయపూర్వక నమస్కారములు తెలియజేస్తునము అని జనసేన నాయకులు బయ్యే బాలాజీ తెలిపారు. వీరికి గ్రామ ప్రజలు అభినందించారు.

## అగ్ని ప్రమాద బాధితులను ఆదుకున్న దాతలు



గోపాలపురం ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త) : పొట్టకూటి కోసం కూలి పనుల నిమిత్తం వలస వెళ్లిన కూలీలు అగ్ని ప్రమాదం సంభవించి నిరాశ్రయులైయ్యారు. తాళ్లపూడి మండలం, గజ్జరం గ్రామానికి చెందిన కొంతమంది బంటాగా ఏర్పడి గోపాలపురం మండలంలోని వాదాలకుంట గ్రామానికి వర్జీనీయ రెలుపు పనుల నిమిత్తం ఇటీవల ఓ రైతు పొలంకు వలస వెళ్లారు. అయితే అక్కడ వారు నివాసం ఉంటున్న తాటాకు పాకలకు ప్రమాదవశాత్తు నిప్పంటుంకుని అగ్ని ప్రమాదం సంభవించి పూర్తిగా కాలి దగ్ధమైయ్యాయి. దింతో పాకల్లోని వస్తువులు, బట్టలు, సరుకులు పూర్తిగా కాలిపొయి కట్టు బట్టలతో నిరాశ్రయులైయ్యారు. ఆ కూలీల పరిస్థితిపై స్పందించిన వాదాలకుంట గ్రామ సర్పంచ్ జొన్నకూటి మనమ్మ మహిళలకు చీరలు, నిత్యవసర సరుకులు అందజేశారు. అదేవిధంగా గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, రైతు ఆచంట గాంధీ నిరాశ్రయులైన 20 మందికి బియ్యం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆచంట రామకృష్ణ అనే రైతు కూలీలు పడుకునేందుకు ఇనుప మంచాలు అందజేసారు. వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. దింతో దాతల సహకరానికి ఆ కూలీలందరూ కృతజ్ఞతలు తెలియజేసారు.

## మార్చి 18న నిడదవోలు
## కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్

నిడదవోలు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మార్చి 18న నిడదవోలు కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ ఏ కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర న్యాయాధికార సేవా సంస్థ ఆదేశాల మేరకు తగాదా కేసులు, వినియోగదారుల హక్కుల కేసులు, మేధోసంపత్తి హక్కుల కేసుల పరిష్కారం నిమిత్తం మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో మార్చి 18న నిడదవోలు కోర్టులో జరిగే లోక్ అదాలత్ లో కక్షిదారులు వినియోగదారులు తమ కేసులు రాజీ చేసుకోవచ్చునని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కక్షిదారులను పోలీసులను న్యాయవాదులను ఆయన కోరారు.

300 మంది చిన్నారులకు ఉచిత వైద్యం



## శ్రీ బండి ముత్యాలమ్మ ఆలయం వద్ద భక్తులు తాకిడి

మొగల్తూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలో ఉన్న బండి ముత్యాల అమ్మవారి ఆదివారం యాత్రికులతో కలకలలాడింది. యాత్రికులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కానుకలు మొక్కుబడులు చెల్లించుకున్నారు. యాత్రికులకు ఎటువంటి సౌకర్యాలు కలగకుండా ఆలయ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు ఏర్పాటు చేశారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

కామవరపుకోట, ఫిబ్రవరి -26, ప్రభాతవార్త : పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలంటూ కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డి విరిచారు అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పంచలేదు కానీ, కరెంటు కోతలు మాత్రం భారీగా పెరిగాయి అన్నారు. ఇకనైనా పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించి, రైతులకు నిరంతరాయంగా పగటిపూట తొమ్మిది గంటల విద్యుత్ సరఫరాను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సాలిపేట వాసులకు మంచినీటి సరఫరా



ఉంగుటూరు (నిడమర్రు), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : ఉంగుటూరు గ్రామ శివారు శాలిపేటకు చెందిన ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు దృష్టికి వచ్చింది. దీంతో స్పందించిన ఆయన లక్ష్మీనారాయణ ఫౌండేషన్ తరపున ట్యాంకర్ ద్వారా శాలిపేట వాసులకు మంచినీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా స్థానికులు ధర్మరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్న కాంటీన్‌లో పేదలకు అన్నదానం

అత్తిలి - ప్రభాత వార్త :తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి టిడిపి కార్యాలయం వద్ద 166 వ రోజు అన్న కాంటీన్ నిర్వహించారు. బలుసు వెంకటేశ్వరరావు సహకారంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు,కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ,మాజీ ఏ.ఎమ్.సి.చైర్మన్లు దాసం బాబ్జి,పోలిశెట్టి చంటి,అత్తిలి పట్టణ టిడిపి అధ్యక్షుడు పూతినీడి శ్రీనివాసరావు,కందుల చైతన్య,కొరిపల్లి హరి,కాసగాని హనుమంతరావు,కొరిపల్లి ప్రసాద్, బోడపాటి సూర్యచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్నా జయప్రదం చేయండి

తణుకు- ప్రభాత వార్త: ప్రతి జగనన్న ఇంటికి ప్రభుత్వం రూ 6 లక్షలు ఇవ్వాలని, ఆగిపోయిన టీ డ్కో ఇళ్ళు నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని, జగనన్న కాలనీలలో ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిపిఎం పట్టణ కమిటీ పిలుపు నిచ్చింది. ఈ మేరకు పట్టణ కార్యదర్శి పీవీ. ప్రతాప్ పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. వైయస్సార్ సీపీ ప్రభుత్వం ఇంటి పేరుతో ప్రజలను అప్పుల ఊబిలోకి దించుతుందని విమర్శించారు. సిపిఎం గతం నుండి కూడా పేదలకు ప్రభుత్వం ఇళ్ళు కట్టి ఇవ్వాలని ఆందోళన చేస్తున్నదని గుర్తుచేశారు.ఒక పక్కన ప్రజలు ఉపాధి అవకాశాలు తగ్గడం, ధరలు పెరగడం, ఆదాయాలు అంతంత మాత్రం ఆదాయాలు ఉన్న నేపథ్యంలో లక్షలు పెట్టి ఎలా కడతారు అని ప్రశ్నించారు.

## కానూరులో కంటి వైద్య శిబిరం



పెరవలి ప్రభాత వార్త : పెరవలి మండలం కానూరు గ్రామంలో గురువారం సాయిబాబా ఆలయం వద్ద పెరవలి మండలం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాలకొల్లు రాధా రమణి లైన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి వారి అధ్వర్యంలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ శిబిరాన్ని కానూరు గ్రామ సర్పంచ్ బావన మధుపూర్ణచందు ప్రారంభించారు సుమారు 120మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది అని 20 మందికి కంటి శస్త్ర చికిత్సలు అవసరము అని నిర్ధారించారు 45మందికి కానూరు మాజీ సర్పంచ్ అంబటి బ్రహ్మయ్య మరియు గ్రామస్తులు సహాయంతో కళ్లజోళ్లు ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కానూరు అభివృద్ధి కమటీ సభ్యులు అనపర్తి సత్తిపండు పెరవలి మండలం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ అరిగెల అరుణ కుమారి సిరిగినీడి శేషగిరిరావు ఉదయ భాస్కర్ బాల సుబ్రమణ్యం లైన్స్ క్లబ్ నెంబర్లు పాల్గొన్నారు

## క్రికెట్ లో రాణిస్తున్న కానూరు విద్యార్థులు




పెరవలి ప్రభత వార్త : పెరవలి మండలం కానూరు గ్రామనికి చెందిన విద్యార్థులు ఆదివారం హైదరాబాదులో ది హిందూ క్లబ్ ఇన్ అసోసియేషన్ విత్ విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ వారు నిర్వహించు ఇంటర్ స్టేట్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ టి టెన్ క్రికెట్ టోర్నమెంట్ 2023 ఆంధ్రప్రదేశ్ జూనియర్ కాలేజీ ల నుంచి జివిపి ఇంజనీరింగ్ కాలేజ్ విశాఖపట్నం వారు ఏపీలో విశాఖపట్నం విజయవాడ రీజనల్ అనేక టీములపై గెలుపొంది ఆంధ్రప్రదేశ్ నుండి జివిపి కాలేజ్ విశాఖపట్నం ఫైనల్ కు చేరుకుని తెలంగాణ రాష్ట్రంలో పలు రీజనులపై గెలుపొంది వచ్చిన టీం భావనస్ ఇంజనీరింగ్ కాలేజీ టీం పై జరిగిన ఫైనల్ మ్యాచ్లో జివిపి ఇంజనీరింగ్ కాలేజ్ విశాఖపట్నం ఏపీ వారు గెలుపొంది కప్పు గెలుపొందడం జరిగింది ఆంధ్రప్రదేశ్ నుండి జీవీపీ ఇంజనీరింగ్ కాలేజ్ విశాఖపట్నం టీం లో తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు గ్రామానికి చెందిన స్కూల్ అసిస్టెంట్ పి విజయ్ కుమార్ నాగవేణి దంపతుల కుమారులు పి తరుణ్ కుమార్ పి లెనిన్ కుమార్ పాల్గొని జట్టు విజయంలో కీలక పాత్ర పోషించినందుకు కప్పు గెలుపొందినందుకు టీంకు మరియు వారి ఇద్దరి పిల్లలకు తూర్పుగోదావరి జిల్లా యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పెదపోలు వెంకటరాముడు మరియు ఏపీటీఎఫ్ నాయకులు రవికుమార్ గారు అభినందనలు తెలియజేయడం జరిగినది వీరు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాశించడం జరిగినది

## హెల్మెట్ ధారణ పై పోలిసుల బైకు ర్యాలీ



తణుకు - ప్రభాత వార్త : ప్రతీ మోటార్ సైక్లిస్ట్ తప్పని సరిగా హెల్మెట్ ధరించి ప్రమాదాలనుండి బైట పడాలని తణుకు రురల్ సీఐ సీహెచ్ ఆంజనేయులు కోరారు .తణుకు టౌన్ , రురల్ , ట్రాఫిక్ పోలిసుల ఆధ్వర్యంలో తణుకు , పైడిపర్రు లలో బైక్ ర్యాలీని నిర్వహించారు .పోలీసులు హెల్మెట్లు ధరించి ర్యాలీ లో పాల్గొన్నారు .తణుకులో ఒక్క రోజులోనే 150 కేసులు నమోదు చేసి 50 మంది చేత హెల్మెట్లు కొనిపించినట్లు సీఐ ఆంజనేయులు తెలిపారు .రురల్ ఎస్ ఐ కె .గుర్రయ్య ట్రాఫిక్ ఎస్.ఐ. ఎన్ .హనుమంతరావు , ఇరగవరం ఎస్.ఐ .కె చంద్రశేఖర్ తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు .

# రిటైర్డ్ ప్రభుత్వ ప్రిన్సిపాల్ కు సన్మానం



కొయ్యలగూడెం, ఫిబ్రవరి-26, ప్రభాతవార్త: సామాజిక సేవా కార్యక్రమాలలో విశేష కృషి చేసినందుకు గాను ఏపీజే అబ్దుల్ కలాం సేవా రత్న పురస్కారం అందుకున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ (రిటైర్డ్) దిద్దే ఎబినేజర్ ఆదివారం పేర్కొన్నారు. తణుకు కి చెందిన స్వచ్ఛంద సంస్థ ఆంధ్ర సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ నిర్వహించిన కార్యక్రమంలో భార్య మరియతో కలసి పురస్కారాన్ని పొందినట్లు అన్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు డాక్టర్ రొక్కాల నాగ బుజ్జి ఎబినైజర్ సేవలను కొనియాడుతూ ప్రస్తుతించారు. 2020-21 సంవత్సరాల కోవిడ్ లాక్ డౌన్ సమయంలో ఎబినైజర్ దంపతులు ఫ్రంట్ లైన్ వారియర్స్ గా వెనుకబడిన ప్రాంతాలలో సేవలందించారన్నారు. అన్నార్తులకు, ఆకలితో అలమటిస్తున్న ప్రజలకు ఆసమయంలో సొంత ఖర్చులతో పౌష్టికాహారాన్ని అందజేయడంతో పాటు, కోవిడ్ కి సంబంధించి రక్షణాపరమైన సామాగ్రిని పేద ప్రజలకు ఉచితంగా అందించారన్నారు. ఇప్పటికీ ప్రభుత్వ విద్యా సంస్థలలో కనీసం ఫీజు కట్ట లేకుండా విద్యకు దూరమైన విద్యార్థులను చేరదీసి తిరిగి వారిని విద్యాసంస్థలలో చేర్పించడంతోపాటు వారికి ఫీజులు కడుతున్నారని ప్రశంసించారు. కొయ్యలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు లెక్చరర్ గా పాతిక సంవత్సరాలకు పైగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడంతోపాటు తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించారనీ విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలు పొందగలిగారని నాగ బుజ్జి పేర్కొన్నారు. ఇప్పటికీ పెన్షన్ సొమ్ములను నిరుపేద విద్యార్థులకు ఖర్చు చేస్తూ స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రాన్ని శాలువాలతో దంపతులను ఆర్గనైజేషన్ సభ్యులు సత్కరించారు.


## పిన్నమనేని ట్రస్ట్ ఆధ్వర్యంలో 300 మంది చిన్నారులకు ఉచిత వైద్యం






కైకలూరు, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త) : పిన్నమనేని కోటేశ్వరరావు ఎడ్యుకేషనల్ అండ్ మెడికల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కైకలూరు పట్టణంలోని సీతారామ ఫంక్షన్ హాల్ నందు చిన్న పిల్లల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు ప్రారంభించారు. కైకలూరు పరిసర ప్రాంతాల నుండి సుమారు 300 మంది చిన్నారులు పాల్గొనగా గుడివాడ ఉమా చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్ పిన్నమనేని రామకృష్ణ ప్రసాద్, విజయవాడ అంకుర హాస్పిటల్ డాక్టర్ టీ.వి విజయ్ కుమార్, విజయవాడ రెయిన్బో హాస్పిటల్ డాక్టర్స్ డోమల శ్రీకాంత్, రాజివ్, కళ్యాణ్, రాంప్రసాద్ లు ఉచిత వైద్యాన్ని అందించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిన్నమనేని మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా ఎంతో మంది పిల్లలకు ఉచిత పుస్తకాలు అందించామన్నారు. అంతేకాకుండా ఈ సంవత్సరం నుండి మెడికల్ క్యాంపు ద్వారా చిన్నారులకు మంచి వైద్యం అందించాలని ఉద్దేశంతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణ వీరయ్య (బాబ్జి), పిన్నమనేని వీరయ్య చౌదరి, మాజీ సెంట్రల్ విజిలెన్స్ డైరెక్టర్ కే. వి. చౌదరి, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావ్, మాజీ జడ్పీటీసీ విజయలక్ష్మి, పోలవరపు లక్ష్మి రాణి, ముళ్ళపూడి సత్తిబాబు, ఎండి జానీ, వీరాబత్తిన సుధా, తదితరులు పాల్గొన్నారు.

## కొండ నాలుక చందం గా మారిన రైల్వే స్టేషన్ అభివృద్ధి



అత్తిలి - ప్రభాత వార్త :కొండ నాలుకకు మందు వేస్తె ఉన్న నాలుక ఊడిందన్న చందంగా అత్తిలి రైల్వే స్టేషన్ లో సదుపాయాలు కనుమరుగయ్యాయి . అత్తిలి రైల్వే స్టేషన్ నిడదవోలు భీమవరం బ్రాంచ్ లైన్ లో ఉంది . రైల్వే శాఖ వారు రైల్వే లైన్లు డబ్లింగ్ చేస్తూ విద్యుద్దీకరణ పనులను చేపట్టి రైల్వే స్టేషన్లను ఆధునీకరించింది .అందులో భాగంగా అత్తిలి రైల్వే స్టేషన్ ను అత్యంత సుదరంగా ఆధునీకరించారు .రెండో ప్లాట్ ఫారం నిర్మించారు .రైల్వే లైన్ డబ్లింగ్ పనులు విద్యుద్దీకరణ పనులు పూర్తి చేసారు .గతంలో అత్తిలి స్టేషన్లో సర్కార్ , విశాఖ , శేషాద్రి , పూరి , సింహాద్రి ఎక్స్‌ప్రెస్ లు ఆగేవి .అత్తిలి పరిసర గ్రామాలు 30 గ్రామాలకు చెందిన ప్రయాణికులు హైదరాబాద్ , బెంగళూరు , తిరుపతి , విశాఖపట్నం తదితర ప్రాంతాలకు అత్తిలి నుండే ప్రయాణించేవారు .రైల్వే లైన్లు ఆధునీకరణ అనంతరం ప్యాసింజర్ రైళ్లు మాత్రమె అత్తిలి లో ఆపటం పట్ల ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు .ఎక్స్‌ప్రెస్ రైళ్లను పునరుద్ధరించి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు. ప్రస్తుతం దూరప్రాంతాలకు వెళ్లేవారు తణుకు లేదా భీమవరం వెళ్లి ప్రయాణించ వలసి వస్తోందని ప్రయాణికులు తెలిపారు. వృద్ధులు , అనారోగ్యం తో బాధపడేవారు ఇతర ప్రాంతాలకు వెళ్లి రైలు ఎక్కటం వ్యయ ప్రయాసలతో కూడుకుందని వాపోతున్నారు .ఎక్స్‌ప్రెస్ రైళ్లు పునరుద్దరించాలని కోరుతూ రైల్వే ఉన్నతాధికారులకు పార్లమెంట్ సభ్యులకు స్థానిక శాసన సభ్యుడు , రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నరసింహారావు ద్వారా వినతిపత్రాలు పంపారు .




## దానేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కారుమూరి





తణుకు - ప్రభాత వార్త : దానేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కారుమూరి . తణుకు - ప్రభాత వార్త :తణుకు మండలం దువ్వ గ్రామంలో గల దానేశ్వరి అమ్మవారి ఆలయాన్ని రాష్ట్ర పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు దర్శించారు . ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు . ఆలయకమిటీ వారు మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు . దువ్వ సర్పంచ్ అడ్డా బాబు , తణుకు ఎంపిపి రుద్రు ధనరాజు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు .

మండపాక గ్రామంలో కోదండరామాలయం మూడవ వార్షికోత్సవ కార్యక్రమంలో కూడా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు బోడపాటి వీర్రాజు దంపతులు , భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మానవతా సంస్థకు విరాళం

అత్తిలి - ప్రభాత వార్త :మానవత అత్తిలి మండల శాఖ సమావేశం అత్తిలి పెద్ద వంతెన వద్ద గల వినాయక మీటింగ్ హాల్ నందు అధ్యక్షులు తోట సుబ్బారావు అధ్యక్షత న జరిగింది. ముఖ్య అతిధిగా వ్యాపారవేత్త దాసం ప్రసాద్ విచ్చేసి మానవత అత్తిలి శాఖ కు 25 వేల రూపాయలు విరాళం అందచేశారు. సమావేశంలో వేసవికాలం దృష్ట్యా మానవత ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు గురించి, ,నూతన సభ్యత్వ నమోదు గురించి చర్చించారు. అనారోగ్యంతో బాధపడుతున్న అనుపోజు నర్సింహులు కు 5 వేల రూపాయల చెక్కు, రోడ్ ప్రమాదంలో త్రీవంగా గాయపడిన మాదాసు దానేశ్వరి కుమారుడి సర్జరీ నిమిత్తం 5 వేల రూపాయల చెక్కును దాసం ప్రసాద్ చేతుల మీదుగా అందచేశారు. సమావేశంలో అధ్యక్షులు తోట సుబ్బారావు,కార్యదర్శి,కొరిపల్లి హరి, గౌరవాధ్యక్షులు ఆనాల ఆదినారాయణ రావు,బోడపాటి సూర్యచంద్రరావు,కుక్కల రామారావు,జి.వెంకటరమణ, ఏ.రమణి టీచర్ పట్నాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాలి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



అత్తిలి - ప్రభాత వార్త : తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అత్తిలి మండలం పాలి గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరును దుయ్యబట్టారు .చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు .మండల పార్టీ అధ్యక్షులు అనాలా ఆదినారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు అడబాలా బాబి, గ్రామ పార్టీ సెక్రటరీ వీరవల్లి శ్రీను, బుద్దాల వెంకటేశ్వరరావు, కర్రీ కలికిమూర్తి, మెడపాటి బాసు, ఇళ్ల గణపతి, మాజీ ఏఎంసీ చైర్మన్లు దాసం బాబ్జి, ఆల్తి సత్యనారాయణ, పోలిశెట్టి చందు, కొరిపల్లి హరి, అత్తిలి మండల బి సి సెల్ అధ్యక్షులు కొరిపల్లి హరి,, దిరిసాల ప్రభాకరరావు ,బండి శ్రీనివాసరావు, బడేటి ప్రసాద్, లింగంపల్లి రత్నజి, సైపు వెంకటేశ్వరరావు, షేక మస్తాన్, రేవులగడ్డ వీరబద్రరావు పాల్గొన్నారు

## వరల్డ్ వైడ్ బుక్ అఫ్ రికార్డ్స్ లో పద్మజ నృత్య కళా క్షత్రానికి చోటు

.తణుకు - ప్రభాత వార్త :తణుకు లో పద్మజ నృత్య కళా క్షేత్రం ఆధ్వర్యంలో బాలుర ఉన్నత పాఠశాలలో 106 మంది బాలికలచే కూచిపూడి నృత్య కళాప్రదర్శన నిర్వహించారు .పలుకే బాగారమయ్యారా అనే అన్నమాచార్య కీర్తనను నృత్య ప్రదర్శన చేసి వరల్డ్ వైడ్ బుక్ అఫ్ రికార్డు లో స్తానం సంపాదించారు .ప్రదర్శనకు ముఖ్య అతిధిగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు .కళాకారులను మంత్రి నాగేశ్వరరావు అభినందించారు .వరల్డ్ వైడ్ బుక్ అఫ్ రికార్డ్స్ ప్రతినిధి సింధూజ రికార్డు అవార్డు ను కళాక్షేత్రం నిర్వాహకురాలు పద్మజ కు అందచేశారు .5 నుండి 15 సంవత్సరాల లోపు బాలికలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు .నిర్వాహకురాలు పద్మజను మంత్రి సత్కరించారు .

# బలహీనవర్గాల సమస్యలపై గొంతు వినిపించాలి




**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్ఠాన వర్గం గురుతర బాధ్యత అప్పగించిందని, రానున్నది ఎన్నికల సమయం కావడంతో తెలుగుదేశం పార్టీ విధానాలను, బలహీనవర్గాల సమస్యలపై నిరంతరం గొంతు వినిపించాలని ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితుడైన డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేష/ ఆదివారం జిల్లా పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, బీసీ సెల్ జంగారెడ్డిగూడెం మండల అధ్యక్షుడు బూసా సత్యనారాయణరెడ్డి, శేఖర్ తదితరులు ఉన్నారు.

## తాడువాయిలో బ్రాందీ షాపు మార్చాలి

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** మండలంలోని తాడువాయి ప్రధాన వీధిలో ఉన్న ప్రభుత్వ మద్యం షాపును అక్కడ నుంచి వేరే ప్రాంతానికి మార్చాలని ఆ గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు. ఈ బ్రాందీ షాపు ఉన్న రోడ్డులోనే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సొసైటీ, దేవాలయం ఉన్నాయి. ఈ రోడ్డు మీదుగా పుణ్యక్షేత్రమైన శ్రీవీరభద్రేశ్వరస్వామి వారి ఆలయానికి భక్తులు వెళ్తారు. మందుబాబులు పక్కనే ఉన్న కిరాణా దుకాణం వద్ద, రోడ్డుపై అడ్డంగా కూర్చొని మద్యం సేవిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదే విషయాన్ని ఇటీవల ఎ.పోలవరం గ్రామానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్, చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజాకు స్వయంగా గ్రామ ప్రజలు విన్నవించారు. ఇంత జరిగినా ఇటు పోలీసుల్లో గాని, ఎస్ఈబీ అధికారుల్లో చలనం రాకపోవడంతో సోమవారం జిల్లా కలెక్టర్ దృష్టికి తాడువాయి, ఎ.పోలవరం గ్రామస్తులు తీసుకెళ్ళనున్నట్లు సమాచారం. ఈ మద్యం షాపును అధికారులు ఎప్పటికి తరలిస్తారో....!

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ సందర్భంగా ఆదివారం జంగారెడ్డిగూడెం మండలంలో ఉన్న రౌడీషీటర్లు, సస్పెక్ట్ హోల్డర్లకు స్థానిక సర్కిల్ కార్యాలయానికి సీఐ బాలసురేష్‌బాబు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎటువంటి వివాదాలకు పాల్పడకుండా ఉండాలని, తాగి గొడవలు చేయవద్దని, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే మంచిది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాగర్‌బాబు, క్రైమ్ ఏఎస్సై నందూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో ప్రజలకు కష్టాలు



పోడూరు, (పాలకొల్లు ), ఫిబ్రవరి 26, ప్రభాత వార్త : వైకాపా పాలన లో ప్రజా స్వామ్య విలువలకు తీలోదాకాలు ఇచ్చారని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆదివారం పాలకొల్లు మండలం వడ్లవానిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో పర్యటించి, ప్రజా సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్ళినా ఏ వ్యక్తిని కదిలించిన ఈ ప్రభుత్వం దుర్మార్గ చర్య పై అసమర్ధ పాలనపై విరుచుకుపడుతున్నారని అన్నారు.ధాన్యం అమ్ముకునే దిక్కు లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా తమకు సరైన పంట పండించుకోవడానికి నీటి వసతి లేదని వాపోయారు. గ్రామంలో త్రాగే నీరు లేక ప్రజలు అల్లాడుతున్నారని తెలిపారు. ఈ విధమైన పరిపాలనకు స్వస్తి పలకాలని ప్రజలు ఎంతగాలో ఎదురుచూస్తున్నారని, వచ్చే ఎన్నికలలో ఓటు ద్వారా తామేమిటో నిరూపిస్తామని అన్నారు. పేరుకే బీసీలకు పదవులు ఇస్తున్నామని చెబుతున్నారు కానీ రాష్ట్రమంతా కూడా కేవలం రెడ్డి సామాజిక వర్గం చేతిలోనే ఉందని వాపోయారు రాబోయే రోజుల్లో బీసీల ఈ వైసీపీ పతనానికి పనిచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఇంచార్జి పి. శ్రీనివాసరాజు, సమనమయ్య కమటీ సభ్యులు సాయిరాజు, సెక్రటరీ జోగి బాల్లయ్య, రామకృష్ణ, బొల్లలు రాజబాబు, రగులగడ్డ విష్ణు, రగులగడ్డ ఎస్సయా, యమునసంద సత్యనారాయణ రాజు, కసుకుర్తి బుల్లిరాజు, బొక్కశ్రీనూ, మల్లుల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం



దేవరపల్లి పిబ్రవరి26(ప్రభాత వార్త) దేవరపల్లి లో స్థానిక షిరిడి సాయి మందిరం వద్ద ఆదివారం పరమ హంస యోగానంద నేత్రాలయం వేమగిరి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ శిబిరంలో 155 మంది.కి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, శిరిడి సాయి సేవా సమాజ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పంటను నష్టం కలిగించే ఎలుకల పంట నష్టం కలిగించకుండా ఎలుకల మందు పంపిణీ



మొగల్తూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : పంట నష్టం కలిగించే ఎలుకల నిర్మూలనకు అన్నదాతలందరూ సామూహికంగా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారిని ఎం సుజాత. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు లో శనివారం ఎలుకల నిర్మూలన కావలసిన మందును రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులందరూ ఏకకాలంలో ఎలుకలు నిర్మూలనకు చర్యలు చేపడితే పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఇరువురికి తీవ్ర గాయాలు



దేవరపల్లి పిబ్రవరి 26(ప్రభాత వార్త): యర్నగూడెం జాతీయ రహదారి16పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం యర్నగూడెం జాతీయ రహదారి16 తాడిపూడి కాలువ వంతెన వద్ద చిన్నాయిగూడెం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కుటుంబ తగాదాల నిమిత్తం దేవరపల్లి పోలీస్ స్టేషన్ కు మోటార్ సైకిల్ పై రాంగ్ రూట్లో వెళ్తూ ఎదురుగా వస్తున్న అశోక్ లైలాండ్ దోస్త్ వాహనాన్ని ఢీకొట్టిన సంఘటనలో బైక్ నడుపుతున్న నీలపాటి శ్రీహరి (40) అక్కడికక్కడే మృతి చెందారు. మోటార్ సైకిల్ పై వెనుక కూర్చున్న వీరలక్ష్మి (40) వీర హంస( 50)ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యి అపస్మారక స్థితిలో వున్న వారిని నేషనల్ హైవే అంబులెన్స్ లో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారుసంఘటనా స్థలానికి చేరుకున్న రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ గోపాలపురం శాసనసభ్యులు తలారి వెంకట్రావు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్ష సమీక్షించారుహైవే ప్రాంతంలో నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలపడంతో హైవే ఉన్నతాధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా భరత్ సూచించారు

## మస్తార్ పరిశీలిస్తున్న ఎంపీడీవో ఆనంద్ కుమార్



మొగల్తూర్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మొగల్తూరు : మండలంలోని వారతిప్పలో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పంట బోధి పనులను శనివారం ఎంపీడీవో ఆర్ సి ఆనంద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. పనులలో నాణ్యత పరిమాణాల పాటించాలని సూచించారు. మస్తార్ రిజిస్టర్ పరిశీలించారు.

# బ్యాంకు ఆఫ్ ఇండియాలో గోల్డ్ స్కామ్




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలోని బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిలో గోల్డ్ స్కామ్ వెలుగు చూడటంతో వినియోగదారులకు, రుణాలు తీసుకున్న లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. సాధారణ తనిఖీలో భాగంగా బంగారంపై రుణం తీసుకున్న 21 ప్యాకెట్లను అధికార్లులు తనిఖీ చేయగా, 21 ప్యాకెట్లలో బంగారం బదులు రోల్డ్ గోల్డ్ ఉంచారు. ఇలా ఈ బ్యాంకులో 200 ప్యాకెట్లకు పైగా బంగారంపై రుణం తీసుకున్న ఖాతాలు ఉన్నాయి. ఒక వ్యక్తి మూడేళ్ళుగా అదే బంగారం ప్యాకెట్పై రుణం తీసుకుంటూ ఉంటే బ్యాంకు ఆఫ్ ఇండియా హెడ్ ఆఫీస్, ముంబై నుంచి వచ్చిన గైడ్ లైన్స్ ప్రకారం సమీపంలోని బ్రాంచ్ మేనేజర్, అప్రైజర్ (గోల్డ్ స్మిత్)లు కలిసి తనిఖీలు చేయాలి. ఈ విధంగా మూడేళ్ళకు పైగా ఒకే వ్యక్తి ఖాతాలో గోల్డ్ లోన్ పునరుద్ధరణ జరుగుతూ ఉంటే ర్యాండమ్ తనిఖీలు చేస్తారు. ఈ ఆపరేషన్ వల్ల ఎక్కడైనా అనుమానాలు ఉంటే వెలుగు చూస్తాయి. విచిత్రం ఏమిటంటే ముంబై నుంచి తనిఖీ అధికారులైన బ్యాంకు మేనేజర్కు వచ్చిన మెయిల్లో ఉన్న 21 ప్యాకెట్లు రోల్డ్ గోల్డ్ కావడం విశేషం. జంగారెడ్డిగూడెం బ్రాంచ్ తనిఖీకి జీలుగుమిల్లి మండలం దర్భగూడెం బ్రాంచ్ మేనేజర్ వినోద్కుమార్ను పంపారు. రెండు, మూడు రోజులుగా ఈ బ్రాంచిలో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు రూ. 1.90కోట్ల స్కామ్ను అధికార్లులు గుర్తించారని సమాచారం. ముంబై నుంచి వచ్చిన 21 పేర్లలో ఉన్న బంగారం తాకట్టు సంచులు తనిఖీలో తిరగేస్తే నూరు శాతం ఈ సంచుల్లో రోల్డ్ గోల్డ్ ఉన్నట్లు గుర్తించారు. ఇలా ఈ బ్రాంచ్లో బంగారంపై రుణం తీసుకున్న బ్యాగులన్నీ పరిశీలిస్తే మరిన్ని నిజాలు వెలుగు చూసే అవకాశం ఉంది. అయితే, కుంభకోణానికి సంబంధించి అప్రైజర్, బ్రాంచి మేనేజర్ల పాత్ర లేకుండా ఉండదు. ఇటీవల ఆకివీడులో జరిగిన స్కామ్లో కూడా ఇదే విధంగా వెలుగు చూశాయి. ఈస్కామ్కు సంబంధించి రెండు, మూడు రోజుల్లో డబ్బు చెల్లిస్తారని అధికారులను మేనేజ్ చేస్తున్నట్లు మీడియాకు సమాచారం అందింది. ఎంత చెల్లించినా భారీ మొత్తంలో స్కామ్ ఉంటే రెండు, మూడు రోజుల్లో చెల్లించడం కష్టమే అంటున్నారు. దీనిపై బ్యాంకు ఆఫ్ ఇండియా (విశాఖపట్నం) జోనల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి జంగారెడ్డిగూడెం బ్రాంచ్లో మొత్తం బంగారు రుణ బ్యాగుల తనిఖీ పూర్తి చేసి, నివేదిక సమర్పించవలసి ఉంది. లేకుంటే బ్యాంకుపై ఖాతాదారులకు సదాభిప్రాయం ఉండదని అంటున్నారు. అందువల్ల ఖాతాదారులు సుదీర్ఘంగా బ్యాంకుల్లో బంగారం ఉంచి విడిపించకుండా పునరుద్ధరణ చేసుకొనేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోతే ఈ విధంగా స్కామ్లకు అవకాశాలు ఉంటాయని అంటున్నారు. జంగారెడ్డిగూడెంలో బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచ్ను 2018లో ఏర్పాటు చేశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఏర్పాటు చేసిన ఈ బ్రాంచ్లో 2020వ సంవత్సరం నుంచి ఈ స్కామ్ జరిగినట్లు అధికారులు గుర్తించారు. దాదాపు నాలుగేళ్ళుగా ఈ బ్యాంకులో గోల్డ్ లోన్ స్కామ్ జరుగుతుంది. నూరు శాతం బ్రాంచ్ మేనేజర్, అప్రైజర్ పాత్ర లేకుండా కుంభకోణాలు జరగడానికి అవకాశం లేదు. ముంబై హెడ్ ఆఫీస్ నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాల్లో బ్యాంకు ఆఫ్ ఇండియా చాలా బ్రాంచిలలో బంగారు రుణంపై తనిఖీలు జరిగాయి. అన్ని సజావుగా ఉన్నాయి. ఒక్క జంగారెడ్డిగూడెం బ్రాంచ్లోనే ఈ కుంభకోణం వెలుగు చూసింది. ఎన్ని కిలోల బంగారం ఎన్ని కోట్లు రుణం ఇచ్చారే అంశంపై దర్యాప్తు జరగవలసి ఉంది. ఈ బ్యాంకుకు అప్రైజర్ను తీసుకొచ్చిన మరో వ్యక్తి ఈ కుంభకోణంలో ప్రధాన సూత్రధారిగా ఉన్నట్లు అనుమానిస్తున్నారు. గత నాలుగేళ్ళుగా ఈ బ్యాంకులో బ్రాంచి మేనేజర్లుగా పనిచేసిన వారు కూడా ఈ కుంభకోణంలో పాత్ర ఉందా ? లేదా ? అనే అంశంపై దర్యాప్తు జరగవలసి ఉంది. స్థానిక బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి వద్దకు పూర్తి వివరాల కోసం ప్రభాతవార్త ప్రతినిధి వెళ్ళగా బ్యాంకు మూసివేసి ఉంది. బ్రాంచ్ మేనేజర్ కూడా అందుబాటులో లేరు. ఇదిలా ఉండగా సోమవారం బ్యాంకులో గోల్డ్ లోన్ తీసుకున్న వారు బ్యాంకు వద్దకు వచ్చి తమ బంగారం సక్రమంగా ఉందో లేదో పరిశీలించుకుంటారని తెలిసింది. .

## మార్చి 2 న విజయవాడలో సీపీఐ మహాధర్నా విజయవంతం చేయాలి.. సీపీఐ ప.గో.జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు..

భీమవరం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : జగనన్న గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందజేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో మార్చి 2 న విజయవాడలో జరుగనున్న మహాధర్నా విజయవంతం చేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. ఆదివారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం నందు మహాధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ జగనన్న గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 1.80 లక్ష రూపాయలు పెరిగిన గృహ నిర్మాణ సామాగ్రి ధరలతో ఎంతమాత్రం సరిపోక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా జగనన్న గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలని, టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందజేయాలని, ఇసుక, సిమెంటు, ఇనుము ఉచితంగా లబ్ధిదారులకు అందజేయాలని, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలకు ఇవ్వాలని కోరుతూ మార్చి 2 న విజయవాడలో సీపీఐ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాధర్నాలో జగనన్న, టిడ్కో గృహాల లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని భీమారావు కోరారు. సీపీఐ భీమవరం పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు, రూరల్ మండల కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు సికిలే పుష్పకుమారి, జిల్లా సమితి సభ్యులు వైవి ఆనంద్,మల్లుల శ్రీనివాస్, ఆకల రాము పాల్గొన్నారు.




## భద్రాద్రి కళ్యాణానికి 80 క్వింటాళ్ళ తలంబ్రాలు బియ్యం అందజేత



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : భద్రాద్రిలో శ్రీరామనవమికి జరగనున్న శ్రీసీతారాముల కళ్యాణంలో భక్తులకు ప్రసాదంగా అందించే తలంబ్రాలు బియ్యం కోసం జంగారెడ్డిగూడెం శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి నుంచి ఆదివారం 80 క్వింటాళ్ళ బియ్యం పంపుతున్నామని సమితి అధ్యక్షుడు ముళ్ళపూడి వీరవెంకటసత్యనారాయణ తెలిపారు. శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రామాలయం వద్ద భద్రాద్రి కళ్యాణానికి తలంబ్రాల బియ్యం పంపే కార్యక్రమం జరిగింది. తొలుత సమితి ప్రతినిధులు శ్రీసీతారాములకు పూజాధికాలు నిరశ్రీన్వహించిన అనంతరం 80 క్వింటాళ్ళు బియ్యం పంపే వాహనానికి పూజ జరిపి జై శ్రీరాం అంటూ నామస్మరణ చేస్తూ కొబ్బరికాయలు కొట్టి వాహనాన్ని భద్రాద్రి పంపారు. ఈ సందర్భంగా ముళ్ళపూడి సత్యనారాయణ మాట్లాడుతూ భద్రాద్రి కళ్యాణం ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు వివిధ మాధ్యమాల ద్వారా దర్శిస్తారని, తలంబ్రాలు బియ్యం ఎంతో పవిత్రంగా భక్తులు శిరస్సున ధరిస్తారని, ఇందుకోసం దేవస్థానం భక్తులకు పంపిణీ చేసేందుకు 150 క్వింటాళ్ళ బియ్యం సేకరణ లక్ష్యంగా ఈ ఏడాది నిర్ణయించగా, 80 క్వింటాళ్ళ బియ్యం రైతులు, భక్తుల నుంచి సేకరించి శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి ద్వారా పంపుతున్నామని, శ్రీరామనవమికి గోటితో వలచిన తలంబ్రాలతో 21వ భద్రాచల పాదయాత్ర మార్చి 26వ తేది ఉదయం 6 గంటలకు జంగారెడ్డిగూడెం రామాలయం నుంచి ప్రారంభమవుతుందని, ఇంకా ఎవరైనా తలంబ్రాల కోసం బియ్యం అందజేసే సంకల్పం ఉంటే తమ చరవాణి 9441918489లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాకారపు గోపాలకృష్ణ, ఆళ్ళ రమేష్, మద్దిపాటి రాంపండు, తెల్లమేకల రామకృష్ణ, పొదిలి సూర్యచిరంజీవి , జెట్టి భీమశేఖర్, ధనకుమార్, రాజకుమార్, తన్నీరు రామకృష్ణ, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## సికిలె కుటుంబానికి కొవ్వలి సాయం



నరసాపురం రూరల్ – ప్రభాతవార్త : మండలంలోని ఎల్.బి.చర్ల గ్రామానికి చెందిన సికిలె భాస్కరరావు, ప్రసాద్లకు చెందిన ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై కట్టుబట్టలతో వారు రోడ్డున పడ్డారు. ఆర్థికంగా ఇబ్బందులకు గురయ్యారు. ఈ సందర్భంగా వారిని కలుసుకుని కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్నాయుడు వారికి ధైర్యం చెప్పారు. మీ కష్టంలో భాగం పంచుకుంటానన్నారు. వారికి ఆర్థిక సహకారాన్ని నిత్యావసర వస్తువులను అందించారు. దేశం పార్టీకి చెందిన కటకంశెట్టి పెద్దిరాజు, శంకు భాస్కరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎ బి ఎస్ వి కె ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం

భీమవరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : పట్టణంలోని మెంటే వారి తోటలోని సుందరయ్య భవనం లో ఆదివారం పక్షవాతం, పిట్స్ బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు వైద్య శిబిరం నిర్వహించారు.. అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రంలో విజయవాడ కు చెందిన డాక్టర్ గోపాళం శివన్నారాయణ గారి మెడికల్ క్యాంపు లో మన హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ డి,సందీప్ వర్మ తదితరులు పాల్గొని వైద్య సేవలు అందించారు.తక్కువ ధరలకే అవసరమైన ఔషధాలను, ఇన్సులిన్ నెలలవారీగా అందించారు. రోగులకు బిపి, షుగర్ , అవసరమైన వారికి ఈసీజీ పరీక్షలు చేశారు.వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరం లో పలువురు రోగులకు వసుధ ఫౌండేషన్ ఉచితంగా మందులను అందజేసింది .ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాద్ రాజు ,కో ఆర్డినేటర్ యం.వి.రామరాజు,అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ వి.రాధాకృష్ణ ,ట్రస్టీ బి.వాసుదేవరావు ,జన విజ్ఞాన వేదిక కన్వీనర్ మల్లుల శ్రీనివాస్, చింతపల్లి శ్రీనివాస్ ,మావో అజయ్ కుమార్, ప్రమోద్,సాహితీ స్రవంతి కన్వీనర్ చైతన్య ప్రసాద్, త్రిమూర్తులు, మెడికల్ రిప్రజెంటివ్స్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, సూర్యచంద్ర రాజు, శిరీష్, యం, వైకుంఠరావు, జి,రఫాయిల్ తదితరులు పాల్గొన్నారు



## వరల్డ్ వైడ్ బుక్ అఫ్ రికార్డ్స్ లో పద్మజ నృత్య కళా క్షత్రానికి చోటు

.తణుకు – ప్రభాత వార్త :తణుకు లో పద్మజ నృత్య కళా క్షేత్రం ఆధ్వర్యంలో బాలుర ఉన్నత పాఠశాలలో 106 మంది బాలికలచే కూచిపూడి నృత్య కళాప్రదర్శన నిర్వహించారు .పలుకే బాగారమయ్యారా అనే అన్నమాచార్య కీర్తనను నృత్య ప్రదర్శన చేసి వరల్డ్ వైడ్ బుక్ అఫ్ రికార్డు లో స్తానం సంపాదించారు .ప్రదర్శనకు ముఖ్య అతిధిగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు .కళాకారులను మంత్రి నాగేశ్వరరావు అభినందించారు .వరల్డ్ వైడ్ బుక్ అఫ్ రికార్డ్స్ ప్రతినిధి సింధూజ రికార్డు అవార్డు ను కళాక్షేత్రం నిర్వాహకురాలు పద్మజ కు అందచేశారు .5 నుండి 15 సంవత్సరాల లోపు బాలికలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు .నిర్వాహకురాలు పద్మజను మంత్రి సత్కరించారు

## ధర్నా జయప్రదం చేయండి

తణుకు– ప్రభాత వార్త: ప్రతి జగనన్న ఇంటికి ప్రభుత్వం రూ 6 లక్షలు ఇవ్వాలని, ఆగిపోయిన టీ డ్కో ఇళ్ళు నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని, జగనన్న కాలనీలలో ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిపిఎం పట్టణ కమిటీ పిలుపు నిచ్చింది. ఈ మేరకు పట్టణ కార్యదర్శి పీవీ. ప్రతాప్ పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. వైయస్సార్ సీపీ ప్రభుత్వం ఇంటి పేరుతో ప్రజలను అప్పుల ఊబిలోకి దించుతుందని విమర్శించారు. సిపిఎం గతం నుండి కూడా పేదలకు ప్రభుత్వం ఇళ్ళు కట్టి ఇవ్వాలని ఆందోళన చేస్తున్నదని గుర్తుచేశారు.ఒక పక్కన ప్రజలు ఉపాధి అవకాశాలు తగ్గడం, ధరలు పెరగడం, ఆదాయాలు అంతంత మాత్రం ఆదాయాలు ఉన్న నేపథ్యంలో లక్షలు పెట్టి ఎలా కడతారు అని ప్రశ్నించారు.

## ఛాన్స్ ఇస్తే గెలుస్తా: పిన్నమనేని వెంకటేశ్వరరావు



కైకలూరు. ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త): కైకలూరు నుండి టీడీపీ అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్నట్లు రాష్ట్ర మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు తెలిపారు. కైకలూరు వచ్చిన సందర్భంగా పిన్నమనేని ఆదివారం మాట్లాడుతూ తమ పూర్వీకుల నుండి కైకలూరు నియోజకవర్గంలో అవినాభావమైన అనుబంధం ఉన్నదన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అసెంబ్లీ టికెట్ ఇస్తే, కైకలూరులో వర్గ విభేదాలకు తావు లేకుండా ప్రజలందరి ఆదరాభిమానాలతో ఎమ్మెల్యేగా గెలుస్తానని వివరించారు.గుడివాడ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి మాట్లాడుతూ కైకలూరు సీటు తనకు కేటాయించినా, మా బాబాయ్ వెంకటేశ్వరరావుకి కేటాయించినా కలిసి పని చేస్తామన్నారు.మా కుటుంబంలో కాకుండా వేరే ఒకరికి సీటు కేటాయించినా గెలుపు కోసం కృషి చేస్తామని బాబ్జి హామీ ఇచ్చారు.

## సాగునీరు పూర్తి స్థాయిలో అందించాలని కౌలురైతుల సంఘం డిమాండ్




వీరవాసరం, ఫిబ్రవరి 26 , ప్రభాతవార్త: జిల్లాలో వరి పొలాలకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా కమిటీ సమావేశం డిమాండ్ చేసింది. కౌలురైతుల సంఘం జిల్లా కమీటీ సమావేశం స్థానిక యూ.టి.ఎఫ్ భవనంలో జిల్లా అధ్యక్షులు కె.సుబ్బరాజు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ జిల్లాలో పోడూరు, యలమంచిలి, నరసాపురం, వీరవాసరం, ఉండి మండలాల్లో శివారు ప్రాంతాలకు సాగునీరు అందటంలేదన్నారు. పొట్టదశలో నీరు అందకపోతే పంట దిగుబడి తగ్గిపోతుందని ఆవేధన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగ అబివృద్ధికి వెన్నుదన్నుగా నిలచి, రైతాంగానికి ఆర్థికంగా సహకారం అందిస్తున్న గ్రామీణ సహకార సొసైటీలను ప్రైవేటీకరించాలని చేపట్టే విధానాలను ప్రజలంతా వ్యతిరేకించాలన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి ఎం.రామాంజనేయులు మాట్లాడుతూ పంట నమోదులో ప్రభుత్వం తొంభై శాతం పూర్తయిందని చెబుతోంది పంట నమోదు తీరు చూస్తే సొమ్మొకడిది సోకొకడిది అన్నట్లు పంట పండించేది కౌలురైతులు రాయితీలు పొంది ధాన్యం అమ్ముకొనేది భూ యజమానులని విమర్శించారు. తక్షణమే ధాన్యం నగదు తో పాటు రవాణా, హామాలి చార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కమిటీ సభ్యులు కేతా గోపాలన్, కవురు శ్రీనివాస్, పిల్లి కామేశ్వరరావు, కర్రి నాగిరెడ్డి, కేతా పూర్ణారావు, వీ.పట్టాబిరామిరెడ్డి, భారతాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు రౌడీలుగా మారకూడదు అది సమాజానికి తీరనిచేటు టి.డి.పి రాజ్యలక్ష్మి



నరసాపురం – ప్రభాతవార్త : కదిరి ఉదంతం ప్రజాస్వామ్య వ్యవస్థలో పెచ్చుపెరిగిన పోలీస్ స్వామ్యాన్ని తేటతెల్లంచేసిందని ఇది సమాజానికి తీరని సమస్యగా మారుతుందని పోలీసులు రౌడీలుగా మారడం సమాజానికి చేటని ఇటువంటి సంఘటనలను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని ప.గో.జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి కోరారు. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీస్ అధికారులు బాధ్యతలను విస్మరించి రెచ్చగొట్టే విధానం చూస్తుంటే ఆశ్చర్యంగావుందన్నారు. పోలీస్ ప్రతి పౌరుడిపట్ల మర్యాదగా వ్యవహరించాలని ప్రతి హౌస్లోనూ నినాదాలతోవున్న బోర్డు ఉంటుందని అయితే రోడ్డుమీద కొంతమంది పోలీసులను చూస్తుంటే ఇవాళ భయం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఎంతదారుణంగా మారిందో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనల వల్ల తేటతెల్లంచేస్తోందన్నారు. కొందమంది ముఖ్య నాయకులను టార్గెట్గా చేసి లాఠీలు ఝుళిపించడం జైళ్లకు పంపడం రాష్ట్ర చరిత్రను ఎద్దేవాచేసే పరిస్థితిలో పోలీసుల తీరువుందన్నారు. గన్నవరం కదిరి వరుస సంఘటనలు పోలీసుల రౌడీయుజాన్ని బహిర్గతం చేయలేదాని ప్రశ్నించారు. అసభ్య పదజాలంతో దురుసుగా ప్రవర్తించడం వైఎస్సార్ పార్టీ శాశ్వతమనే భ్రమలో కొంతమంది పోలీసులున్నారని ఇది ఆ శాఖకు మంచిదికాదని హితవుపలికారు. ఫ్రండ్లీ పోలీస్ అనే నినాదాన్ని వారు విస్మరిస్తున్నారన్నారు. ఎన్ని చట్టాలొచ్చినా ఎన్ని మార్గాలున్నా వారి తీరు మారకపోతే అదంతా వృధాగా మిలిగిపోతుందని రాజ్యలక్ష్మి అన్నారు.